


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో **ఒక పూర్తి పేజీ**

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ   : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 291 పేజీలు: 10+4 వెల: 6.50


**కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు** 5లో

**రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన గెహ్లోత్**

# ఏడు కీలక బిల్లులు ఆమోదం



## 'స్థానిక' పోటీకి సంతానం నిబంధన ఇకలేదు..

## ఆరోగ్యవర్సిటీ, పంచాయతీరాజ్ సవరణ, లాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లులు ఆమోదం

## మెడికల్ ప్రాక్టీషనర్ల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు,వీటిని అసెంబ్లీ నిశితంగా చర్చించి ఆమోదించారు.అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 2017-18, 2018-19, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ. ప్రవేశ పెట్టారు. డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్‌ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.తీసుకు వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ.. ఓటింగ్ నిర్వహించాలనుకున్నారు.అయితే సభ బిల్లును ఆమోదించింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరపున పంచాయితీరాజ్ డిమాండ్‌కింద 11,846.92 కోట్ల గ్రాంట్, గ్రామీణాభివృద్ధి గ్రాంట్ కింద 7949.87కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభలో ప్రవేశపెట్టా

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్.. నైపుణ్యాభివృద్ధి,శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద500.51 కోట్ల గ్రాంట్ పెట్టపెట్టారు. **ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.** వైద్యం ఆరోగ్యం కింద 18421.04 కోట్ల గ్రాంట్. **ఎస్సీసంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి..** సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్ **స్త్రీ.శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి** మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్.. ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్.. లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ **ఎన్ఎండీ ఫరూఖ్** మైనారిటీల సంక్షేమం కింద 2808.75 కోట్ల గ్రాంట్.. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ 1227 కోట్లు గ్రాంట్ సభ ముందు పెట్టారు, శాసనసభలో ముందుగా ప్రశ్నోత్తరాలు. అనుసరణగా జీరో అవర్ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున ఏపీ పంచాయతీరాజ్ సవరణ 2024 బిల్లు ప్రవేశ పెట్టారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఏపీ మునిసిపల్ లా సవరణబిల్లు 2024 ప్రవేశ పెట్టారు,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు 2024, ఏపీ ఆయుర్వేదిక్, హోమియోపతిక్ మెడికల్ >>2



సోమవారం రియోడిజెనీరోలో జరిగిన జి-20 సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ ప్రభృతులు

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

## జి-20 ప్రారంభ సదస్సులో ప్రధాని మోడీ

**రియోడిజెనీరో, నవంబరు 18:** పేదరికం, ఆకలిదప్పులనుంచి ప్రజలను విముక్తిచేసే కార్యాచరణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జి20 దేశాలకు ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. >>2

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!



**శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుతో అమలు**

**టిటిడి ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం పెంపు**

**అన్యమత ఉద్యోగులకు వీఆర్ఎస్, లేదా ప్రభుత్వశాఖలకు బదిలీ**

**టిటిడి బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు**

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు సర్వదర్శనంలో రెండు, మూడు గంటల్లోపే దర్శనభాగ్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశంలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి, నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు చూస్తామని వెల్లడించింది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. ఉద్యోగులను విఆర్‌ఎస్‌లో పంపడమా లేక ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించారు. శ్రీవారిని దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పు చేసి ప్రత్యామ్నాయంగా అదేవిధానంలో భక్తులకు దర్శనం కల్పించడం >>2

# కేబినెట్ భేటీ వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహానికి కుటుంబసభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం సాయంత్రంవరకు సీఎం అక్కడే ఉంటారు. ఈకారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేశారు.ఈ సమావేశం ఈ నెల 20వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది.

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

## ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్దిష్ట కాలవ్యవధితో ప్రణాళికలు రూపొందించి విద్యుత్తు రంగంతో పాటు రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామన్నారు.ఎక్స్ వేదిక సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ట్విట్‌లో ప్రజలకు పలు విషయాలు వెల్లడించారు.రాష్ట్రాభ్యున్నతి కోసం అసెంబ్లీలో ఏడు కీలక బిల్లులు పెట్టి ఆమోదం పొందామన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది. ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు >>2






సోమవారం టిటిడి బోర్డు తొలి సమావేశ దృశ్యం

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!

>>తోబాటు ఆదాయవనరులను ఇబ్బంది లేకుండా నేరుగా నిధులు టిటిడికి జమఅయ్యేలా చూడనున్నారు. రోజువారీగా 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల కోటా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసిలతోబాటు వివిధ రాష్ట్రాల పర్యాటకశాఖలకు ఇచ్చే 4వేలఎస్ఇడి దర్శన టిక్కెట్ల కోటాను పూర్తిగా రద్దుచేయాలని నిర్ణయించారు. టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశం సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా ఎనిమిదిగంటలపాటు జరిగింది. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం సాయంత్రం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తీసుకున్న నిర్ణయాలను మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ముఖ్యంగా 2019వ సంవత్సరం నుండి ప్రస్తుతం కొనసాగుతున్న శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేసి ప్రత్యామ్నాయంగా మరో విధానంలో ఇదే దర్శనాలు అమలుచేయాలని, నిధులను నేరుగా టిటిడిలో జమఅయ్యేలా చూడాలని నిర్ణయించారు. తిరుమలకొండకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా వడ్డిస్తున్న అన్నప్రసాదాల మెనూలో అదనంగా కొత్త ఆహారపదార్థాన్ని చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలో గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శారదాపీఠానికి చెందిన మఠం నిర్మాణంలో అవతవకలు, ఆక్రమణలు జరిగినట్లు టిటిడి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భవనం లీజును రద్దుచేయాలని తీర్మానించారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అంకితభావసేవలందించిన ఉద్యోగులకు ఇచ్చే బ్రహ్మోత్సవ బహుమానాన్ని 10శాతం పెంచాలని నిర్ణయించారు. తద్వారా శాశ్వత ఉద్యోగులకు 15,400 రూపాయలు, కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 7,535 రూపాయలు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించేందుకు ఆమోదించారు. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి సంబంధించిన కానుకల డిపాజిట్లను ప్రైవేట్ బ్యాంకుల్లో నుండి వెనక్కుతీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిర్ణయించారు. ఈ అంశంపై వచ్చే సమావేశంలో మరింత కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఇక తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలని ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి అలిపిరి వద్ద పర్యాటక కార్పొరేషన్ ద్వారా దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కుతీసుకుని టిటిడికి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు. తిరుమలోని డంపింగ్‌యార్డులో ఉన్న చెత్తను మూడు నెలల్లోపే తరలించాలని నిర్ణయం. తిరుపతిలోని శ్రీనివాససేతు వారధికి గరుడవారధిగా పేరు మార్చడానికి నిర్ణయం తీసుకున్నారు.తిరుపతి అలిపిరి మార్గంలో ముంతాజ్ హోటల్‌కు గత ప్రభుత్వం ఇచ్చినలీజును రద్దుచేస్తున్నట్లు ఛైర్మన్ నాయుడు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ధర్మకర్తలమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, నర్శిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ ,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ ఆవేదన

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** పాకిస్థాన్‌లో హిందూ మహిళల ఆత్మహత్యల ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఎక్స్ ఖాతాలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భావోద్వేగంతో పోస్ట్ చేశారు. పాకిస్థాన్‌లో హిందూ సోదరిమణులు ఇలాంటి దారుణాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి ఇలాంటి వార్తలు చూసిన ప్రతిసారీ నాకు చాలా బాధ కలుగుతుందన్నారు. 'హేమ, వెంటిల ఆత్మహత్యల ఘటన నన్ను కలచి వేసింది' అని పవన్ కళ్యాణ్ భావోద్వేగం వ్యక్తం చేశారు.

# ఏడు కీలక బిల్లులు ఆమోదం

>> ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు 2024, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లు 2024, వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెం నాయుడు ఏపీ కోఆపరేటివ్ సొసైటీస్ సవరణ బిల్లు 2024 బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అదే విధంగా అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 201718, 201819, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎమ్మెల్యేలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి తీసుకుని వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ చేపట్టనున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్ డిమాండ్ కింద 11,846.92 కోట్ల గ్రాంట్ గ్రామీణాభివృద్ధి డిమాండ్ కింద 7949.87 కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్ చర్చ జరిగింది.

మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్, నైపుణ్యా భివృద్ధి, శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద 500.51 కోట్ల గ్రాంట్, మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్యం ఆరోగ్యం కింద 18421.04కోట్ల గ్రాంట్, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్, ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్, లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ ఎన్.ఎండి.ఫరూఖ్ మైనారిటీల సంక్షేమం కింద రూ.2808.75 కోట్ల గ్గ్రాంట్, అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ రూ.1227 కోట్లు గ్రాంట్ పై చర్చ చేపట్టారు.మొత్తం నేటి ఉదయం పలు బిల్లుపై చర్చ జరిగింది.కీలంశాలపై సభలో చర్చ జరిగింది.సభలో జీరో అవర్‌లో బిజెపి ఎంఎల్‌ఏ విష్ణుకుమార్ రాజు " జగన్ అవినీతిపై ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు" చేయాలని డిమాండ్ చేసారు.ఆ సమయంలో సభాపతి స్దానంలో కనుమూరి రామకృష్ణంరాజు ఉన్నారు.లంచ్‌బ్రేక్ అనంతరం సభ:లో కొద్ది సేపు ఆయా అంశాలపై చర్చ జరిగింది. నేటకి శాసనసభను వాయిదా స్పీకరు అయ్మన్న పాత్రుడు వేసారు. ఏపీలో నేటిఅసెంబ్లీ సమావేశాలను స్పీకరు అయ్యన్న హుందగా నడిపించారు. ప్రశ్నోత్తరాలు,జీరో అవర్లలో ఆయన ఎంఎల్‌ఏలు,మంత్రులను సున్నితంగా మందలిస్తూ సభ కొనసాగించారు.

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

>> బ్రెజిల్ రాజధాని రియోడిజెనీరోలో జరిగిన జి20 అగ్రదేశాల సమావేశంలో పాల్గొన్న ప్రధానిమోడీ ప్రారంభోపన్యాసంచేసారు. ఈ ఏడాదిజి20 అధ్యక్ష దేశం ఒకే పుడమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు అన్న నినాదంతో సదస్సును నిర్వహిస్తోంది. వేదికపై ఇతర అగ్రరాజ్యాధినేతలతో కలిసి పాల్గొన్న మోడీ మాట్లాడుతూ భారత్‌లోపేదరిక నిర్మూలనకు చేపట్టిన కార్యాచరణను వివరించారు. గడచిన పదేళ్లలో భారత్‌లో 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. 80 కోట్లమందికి ఉచిత ఆహారధాన్యాలను పంపిణీచేస్తున్నామని భారత్ ఆహారభద్రతకు అత్యధికప్రాధానయతనిస్తోందని పేర్కొన్నారు. ప్రాథమిక అవసరాలనుంచి భవిష్యత్తువైపునకు దూసుకుపోయే విధంగా అమలుచేసిన కార్యాచరణకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అంతేకాకుండా మహిళా సాధికారత అభివృద్ధికి భారత్ ఇతోధిక కృషిచేస్తోందన్నారు. కేవలం భారత్‌కే పరిమితం కాకుండా ఆఫ్రికా ఖండంలోని మరికొన్ని దేశాలకు కూడా ఆహారభద్రతను పటిష్టంచేసే కార్యాచరణను వర్తింపచేసామన్నారు. బ్రెజిల్ ఈసందర్భంగా సదస్సునుంచే ప్రపంచ వ్యాప్తంగా పేదరికం, ఆకలిదప్పులకు వ్యతిరేకంగా గ్లోబల్ అలయెన్స్ ఏర్పాటుకు ముందుకురావడం ముదావహమని అన్నారు. ప్రస్తుతం దక్షిణాదిప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువులు సంక్షోభాలను ఎదుర్కొంటున్నదని ప్రస్తుతభౌగోళిక వివాదాలే ఇందుకు దోహదంచేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. దక్షిణాదిదేశాల మౌలికకీలక అవసరాలకు ముందు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అంతకుముందు జి20 సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోడీకి బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా నేతృత్వంలో ఘనస్వాగతం పలికారు. ప్రధానిమోడీని ఆలింగనంచేసుకుని భుజంపై చేయివేసి మరీ లులాడిసిల్వా అభినందనలు తెలిపారు. బ్రెజిల్, దక్షిణాఫ్రికాతోపాటుభారత్ జి20 ట్రోయికాలోభాగం. మంగళవారం జరిగే శిఖరాగ్రసమావేశానికి హాజరయ్యే నాయకుల్లో ప్రధానిమోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్;యుస్ అధ్యక్షుడు జోబైడెన్‌లు కూడా ఉన్నారు. శిఖరాగ్రసమావేశంలో ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై భారత్ వైఖరిని మోడీ ఈ వేదికపైనుంచి స్పష్టంచేస్తారన్నది అంచనా.

# గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనుల ప్రయోజనాల కోసం ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది.గిరిజన శివారు ప్రాంతాలకు రవాణా సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తుంది.భారీగా నిధులు కేటాయించి ప్రతిపైసా వ్యయం చేసేందుకు కార్యచరణ చేపటిన్టంది.తాజా బడ్జెట్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.73 02 కోట్లు కేటాయించిండి.వీటిని ఐదు నెలల్లో వ్యయం చేసి అభివృద్ధికి బీజం వేయాలని భావిస్తోంది.. ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి తీసుకున్న చర్యలు అరకొరగానే ఉన్నాయి. ఇక గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం సంగతి చెప్పనక్కర్లేదు. వారికి గిరిజనులకు కనీస సౌకర్యాల కల్పన దశాబ్దాల తరబడి సాకారం కావడం లేదు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు. బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయింపుల పేరుతో చూపించినప్పటికీ ఆ నిధులు వారి కోసం కాకుండా ఇతర పథకాలకు మళ్లించడంతో అభివృద్ధి ఫలాలు వీరికి అందని ద్రాక్షగానే మిగిలాయి. ఇప్పటికీ అనేక గిరిజన తండాలు రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలకు నోచుకోలేదు. రాష్ట్రంలో నేటికీ రోడ్డు సౌకర్యం లేని గిరిజన ఆవాసాలు 2,162 ఉన్నాయి. వీటిలో ప్రధానంగా ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు, పశ్చిమ గోదావరి, కర్నూలు జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. దీంతో రవాణా సౌకర్యాలు అందుబాటులో లేక ఆయా తండాల గిరిజనులు తమ అవసరాల కోసం నిత్యం మైళ్ల కొద్దీ దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తుంది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన సారస్ ఆజీవికా మేళా ఎగ్జిబిషన్‌ను సందర్శించిన కేంద్రమంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం

>> శాతం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం. 1995లో సీఎం అవ్వకముందు యేడాది పాటు ఆర్థిక శాఖా మంత్రిగా చేశాను. ఆనాడు కూడా ఇప్పుడున్న పరిస్థితులు లేవు. నాడు కూడా ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. సవాల్ గా తీసుకుని పాలన కొత్తపుంతలు తొక్కించాం. 1995 నాటి పాలన ఒక మోడల్. కష్టాల నుండి బయటకు తీసుకురావడమే కాకుండా రాష్ట్రానికి గట్టి పునాది వేసి ముందుకెళ్లాం. 2014లో విభజన జరిగిన తీరు మనమంతా చూశాం. రాష్ట్రానికి ఆదాయం లేదు, కనీసం పెన్షన్లు, జీతాలు వస్తాయా అని భయపడిన రోజులు ఉన్నాయి. 2014లో బీజేపీ, టీడీపీ కలిసి పోటీ చేశాయి. ప్రజల సహకారంతో, అనుభవంతో సమర్థవంతంగా పని చేశాం. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత ఉంటే అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. ఐదేళ్లలో ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. విభజనతో రాజధాని లేని పరిస్థితి ఏర్పడింది. 33 వేల ఎకరాలను 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 72 శాతం మేర పోలవరాన్ని పూర్తి చేశాం.టీడీపీ ప్రభుత్వం మళ్లీ వచ్చి ఉంటే 2021 నాటికే పూర్తయ్యేది. 13.5 శాతం గ్రోత్ రేట్ సాధించాం. పెట్టుబడులు, పథకాలు, పాలసీలతో దేశ దృష్టిని ఆకర్షించాం. కానీ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి విధ్వంసం చేశారు. ఆ విధ్వంస పరిస్థితులు అర్థం చేసుకోవడానికే నాలుగైదు నెలల సమయం పట్టింది. కనీసం ఒక్క శాఖపైనా శ్వేతపత్రాలు విడుదల చేయకపోవడమే కాకుండా కాగ్ కు కూడా లెక్కలు ఇవ్వలేదు. ఆడిటింగ్ చేయించకుండా ఇష్టానుసారంగా చేశారు. రాష్ట్రంలో విభజన వల్ల జరిగిన నష్టంకంటే గత ఐదేళ్లలోనే ఎక్కువ జరిగింది. విధ్వంసం, అరాచకాలు, అసమర్థ, చీకటి పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కివెళ్లేలా చేశారు. రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీశారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పని చేసి ప్రజల పక్షాన నిలబడ్డాం. విద్యుత్ రంగంలో రూ.1.29లక్షల కోట్ల నష్టంప్రభుత్వ టెర్రరిజంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయి. సోలార్, విండ్ తో చేసుకున్న రూ.1.29 వేల కోట్లు విద్యుత్ రంగంలో నష్టం వచ్చిందిఒప్పందాల ప్రకారం విద్యుత్ తీసుకోలేదు...కోర్టు తీర్పుతో రూ.9 వేల కోట్లు అప్పనంగా ఇవ్వాల్సి వచ్చింది. రూ.7.91 పైసలు పెట్టి బయట మార్కెట్ లో విద్యుత్ కొన్నారు. తప్పుడు నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేశారు. 40 లక్షల మంది భవన నిర్మాన కార్మికులు ఆధారపడిన ఇసుకను దోచుకున్నారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోచుకున్నారు. ఇక మద్యం పాలసీ అయితే ఇప్పటికీ అర్థం కావడం లేదు. మద్యం తయారు చేసే కంపెనీలను బెదిరించి బలవంతంగా లాక్కుని సొంత బ్రాండ్లు తయారు చేశారు. వాళ్లే తయారు చేయడం, షాపులకు పంపిణీ చేయడం, అమ్మకం కూడా వాళ్లే చేశారు. ఆన్ లైన్ నగదు విధానం లేకుండా చేశారు. తాడేపల్లి ప్యాలెస్ కు కలెక్షన్ సొమ్ము వచ్చేది. మొన్నటిదకా రాష్ట్రంలో సైకో బ్రాండ్స్ దొరికేవి...కానీ ఇప్పుడు ప్రపంచంలోని అన్ని బ్రాండ్లు లభిస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీశారు. శాంతి భద్రతలు ఇలా కూడా చేశారు. ప్రజాస్వామ్యం సిగ్గుపడేలా పోలీస్ వ్యవస్థను ఉపయోగించారు. ఆస్తులను ధ్వంసం చేశారు. తోటలు నరికేశారు..భూములు కబ్జా చేశారు. భూములను 22ఏకింద మార్చి వారి పేరుపై మార్చుకోగానే తొలగిస్తారు. కరోనా రాకుండా ఉండేందుకు డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే వేధించి పిచ్చివాడిని చేసి నడిరోడ్డుపై పడేసి చనిపోయేలా చేశారని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైద్యసేవల నిర్వీర్యంపై విచారణ: మంత్రి సత్యకుమార్ యాదవ్

## ప్రశ్నోత్తరాల సమయంలో సోమిరెడ్డికి బదులిచ్చిన మంత్రి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:**గత ప్రభుత్వం వైద్యసేవలను నిర్వీర్యం చేసిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు.ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తామని ఆయన శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తెలిపారు.108 మాటున అరబిందో భారీ అక్రమాలకు పాల్పడిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ఆరోపణలు బయటపెట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దాదాపు 18 లక్షల మందికి అంబులెన్సులు అత్యవసర సేవలు అందించలేకపోయాయని మండిపడ్డారు. 34లక్షల మందికి గాను 17.8 లక్షల మందికి గోల్డెన్ అవర్ రీచ్ కాలేకపోయాయని ఆడిట్ జనరల్ తప్పుపట్టిందన్నారు. 61 శాతం అంబులెన్స్‌లో సిబ్బంది కొరత ఉండటంతో పాటు ఫస్ట్ ఎయిడ్ కొరత ఉన్నట్లు కాగ్ నిర్ధారించిందని గుర్తుచేశారు.విజయసాయి రెడ్డి అల్లుడుకి చెందిన అరబిందోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం విజయసాయి రెడ్డి బంధువుగా ఉండి గత ప్రభుత్వ హయాంలో టెండరు పొందిన అరబిందో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఈ వ్యవహారంపై విచారణ చేయాల్సిందిగా అటు సీనియర్ శాసనసభ్యులు ధూళిపాళ నరేంద్ర, బుచ్చయ్య చౌదరి కూడా డిమాండ్ చేశారు. 336 పాత వాహనాలనే వినియోగించి ప్రభుత్వ సొమ్మును కాజేశారని సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రహదారి ప్రమాదాలు, ట్రామా పరిస్థితుల్లోనూ అంబులెన్సులు సరైన సమయానికి వచ్చిన పరిస్థితి లేదని అన్నారు. 2021లో 7.84 లక్షల కేసులు నమోదు అయితే కేవలం అంబులెన్సులు 2.4 లక్షల కేసులు మాత్రమే నిర్వహించినట్టు తేలిందన్నారు. కేవలం దోపిడికీ మాత్రమే అంబులెన్సులను అరబిందో వాడుకుందని సభ్యులు ఆరోపించారు. సభ్యులు చేసిన ఆరోపణలు నిజమేనని మంత్రి సమాధానమిచ్చారు. ఇప్పటి వరకు అరబిందోకు 600కోట్ల చెల్లింపులు జరిగాయని, మరో 800కోట్లు పైచిలుకు చెల్లింపులు చేయాల్సి ఉందని వెల్లడించారు.అయితే నిర్వహణా లోపంపై అరబిందోకి నోటీసులు జారీ చేసినట్టు మంత్రి తెలిపారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 555271
2nd Prize Rs.7000/- 32381
3rd Prize Rs.3500/-
05127 05987 07094 27083 39852
55912 63025 79796 96769 97075
4th Prize Rs.200/-
1277 1662 1809 2420 3284
3469 7234 8828 9185 9593
5th Prize Rs.100/-
1364 1747 4039 5573 6207
8003 9266 9294 9587 9747
6th Prize Rs.50/-
0087 1455 3072 4830 6387 7773
0104 1720 3100 4868 6400 8031
0233 1780 3149 5066 6636 8213
0345 1783 3182 5145 6726 8220
0612 1843 3438 5261 6782 8273
0708 1950 3551 5304 6907 8378
0720 1963 3553 5359 6973 8388
0727 2052 3673 5393 7105 8418
0742 2230 3719 5556 7351 8452
0840 2243 3871 5559 7383 8599
0894 2259 4253 5711 7413 8736
1098 2360 4378 5759 7431 8854
1143 2366 4399 5996 7439 8889
1172 2405 4431 6160 7449 8927
1183 2437 4436 6256 7456 9985
1389 2637 4503 6311 7596
1418 3041 4543 6316 7683

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 381664
2nd Prize Rs.7000/- 75463
3rd Prize Rs.3500/-
06330 11101 37577 43633 71614
81184 81959 82953 85935 89171
4th Prize Rs.200/-
1706 2711 3659 4105 5064
5209 6116 7719 8073 9096
5th Prize Rs.100/-
0574 4258 4972 5726 7930
8377 8649 8662 9342 9854
6th Prize Rs.50/-
0081 1701 3409 5703 6688 8733
0123 1713 3441 5704 6705 8780
0134 1815 3871 5751 6744 8852
0150 2041 3898 5803 6808 9003
0171 2081 3950 5815 7163 9347
0254 2129 4390 6090 7493 9394
0965 2325 4465 6098 7665 9454
0986 2335 4904 6172 7932 9518
1045 2365 4932 6268 7945 9586
1119 2682 4957 6280 7973 9610
1172 2730 4993 6348 8256 9629
1262 2800 5100 6353 8303 9771
1421 2911 5176 6358 8305 9789
1448 2992 5273 6360 8368 9842
1468 3122 5398 6461 8375 9973
1561 3310 5458 6550 8436
1588 3363 5547 6553 8610

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 347294
2nd Prize Rs.7000/- 09603
3rd Prize Rs.3500/-
00534 09363 10078 15570 17983
32625 58668 72066 96947 98871
4th Prize Rs.200/-
0984 1298 2695 3437 3847
4338 5464 6527 6730 8652
5th Prize Rs.100/-
0768 2735 3630 3686 4153
5615 6589 8232 8407 9848
6th Prize Rs.50/-
0058 1613 3382 5372 7321 8507
0255 1728 3395 5478 7333 8554
0322 1822 3435 5502 7378 8621
0385 2031 4030 5693 7760 8762
0407 2091 4055 5697 7812 9024
0448 2140 4218 5729 7832 9048
0505 2280 4378 5767 7912 9181
0578 2315 4525 5776 7917 9326
0603 2370 4566 6021 7968 9348
0624 2469 4805 6110 8187 9411
0814 2480 4868 6273 8210 9458
0882 2650 4995 6363 8222 9516
0920 3029 5039 6497 8320 9662
1107 3264 5093 6562 8365 9772
1350 3293 5250 6891 8392 9955
1532 3317 5295 7016 8475
1609 3355 5341 7128 8489

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 513227
2nd Prize Rs.7000/- 23938
3rd Prize Rs.3500/-
06272 09849 17042 22491 23142
38552 50729 55401 71902 72942
4th Prize Rs.200/-
1335 1705 2037 2518 5007
6740 6975 8114 8314 8555
5th Prize Rs.100/-
0737 1213 2263 3599 5543
6058 6239 6782 7013 9134
6th Prize Rs.50/-
0058 1532 2900 4814 6585 8041
0134 1669 2987 4950 6631 8352
0210 1687 3067 5036 6768 8538
0276 1696 3159 5061 6877 8638
0485 1743 3443 5292 6884 8815
0560 1780 3477 5479 6946 9147
0655 1845 3518 5660 6998 9241
0704 2030 3524 5665 7102 9242
0723 2036 3698 5717 7275 9250
0816 2065 3726 5736 7391 9358
1152 2139 3859 5766 7421 9361
1177 2295 4244 5870 7462 9457
1185 2394 4274 6180 7940 9674
1236 2648 4399 6467 7942 9708
1311 2651 4426 6468 7991 9818
1328 2810 4436 6477 8010
1481 2856 4797 6551 8032

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 794589
2nd Prize Rs.7000/- 71025
3rd Prize Rs.3500/-
11918 12803 13668 15379 43654
50875 59497 66865 69875 88995
4th Prize Rs.200/-
0134 1338 3406 5499 6573
6818 7065 8284 8299 8748
5th Prize Rs.100/-
4021 4519 4797 5630 6641
7146 7231 7917 8838 9048
6th Prize Rs.50/-
0136 2310 3656 4741 6826 8780
0149 2380 3662 4939 6899 8890
0151 2405 3695 4956 7265 8945
0214 2503 3756 5192 7446 9032
0215 2678 3817 5208 7612 9137
0449 2755 3863 5522 7666 9199
0843 2797 3971 5558 7855 9322
1137 2863 4054 5875 7929 9385
1142 2955 4073 6008 8161 9386
1170 3000 4150 6121 8186 9417
1302 3343 4245 6242 8199 9442
1678 3403 4252 6284 8315 9461
1686 3408 4359 6356 8485 9540
1809 3424 4365 6425 8517 9596
1899 3456 4377 6443 8548 9768
1916 3479 4469 6522 8623
2184 3617 4664 6781 8727

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 478688
2nd Prize Rs.7000/- 25967
3rd Prize Rs.3500/-
07692 32571 33107 36718 47157
47309 69535 81731 90577 96298
4th Prize Rs.200/-
1779 2403 2573 3376 3428
4546 5659 6018 6469 6991
5th Prize Rs.100/-
0575 0602 3287 4848 5730
5833 5873 7452 8229 9659
6th Prize Rs.50/-
0050 1852 3581 5914 6964 8636
0113 1853 3601 5921 7046 8640
0297 1939 3641 5929 7150 8709
0473 2034 3731 5986 7312 8786
0683 2164 3843 6012 7408 8800
0749 2358 4023 6070 7495 8875
0803 2517 4245 6272 7771 8902
0888 3025 4619 6454 8002 8926
1062 3071 4754 6555 8007 9302
1064 3103 4804 6578 8032 9431
1143 3108 4860 6720 8083 9468
1191 3139 4978 6756 8146 9576
1255 3194 5030 6765 8167 9719
1312 3218 5163 6839 8183 9945
1551 3355 5265 6846 8333 9961
1634 3526 5583 6871 8371
1814 3549 5830 6951 8615

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 734605
2nd Prize Rs.7000/- 73247
3rd Prize Rs.3500/-
00465 04553 11830 21966 29253
30482 64126 73750 87763 88827
4th Prize Rs.200/-
1299 3396 4099 4121 4306
6781 7496 7777 8461 9446
5th Prize Rs.100/-
0291 1640 2826 3234 4720
5055 6573 8097 8991 9007
6th Prize Rs.50/-
0008 1426 3163 5137 7119 8697
0047 1482 3332 5170 7176 8895
0307 1776 3336 5207 7494 8901
0388 1801 3727 5390 7526 8904
0477 2066 4048 5418 7678 9070
0497 2117 4192 5691 7724 9096
0538 2148 4474 5789 8030 9103
0551 2177 4486 5795 8044 9361
0628 2281 4509 5802 8085 9458
0790 2284 4525 5971 8171 9475
0816 2336 4655 6003 8172 9751
0849 2493 4807 6198 8276 9794
0919 2539 4820 6353 8281 9817
1037 2736 4929 6376 8303 9870
1044 3029 4932 6451 8349 9946
1120 3097 5078 6667 8365
1152 3134 5097 6841 8656

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 838274
2nd Prize Rs.7000/- 36149
3rd Prize Rs.3500/-
11609 28359 38351 38355 46032
65940 72961 78209 79123 94323
4th Prize Rs.200/-
0029 2676 3975 4985 5116
5357 5393 7689 7785 9345
5th Prize Rs.100/-
0355 1600 4140 4660 6209
6751 8018 8736 9087 9835
6th Prize Rs.50/-
0086 1605 3304 5059 7061 8638
0133 1666 3374 5192 7129 8730
0285 1707 3669 5527 7203 8832
0400 1831 3762 5681 7412 8847
0409 1955 3798 5952 7479 9191
0422 2052 3903 5954 7584 9242
0450 2141 4101 6030 7610 9313
0489 2157 4207 6046 7637 9520
0562 2379 4249 6196 7691 9593
0679 2533 4265 6212 7725 9625
0826 2706 4288 6448 7791 9661
0882 2752 4499 6556 7805 9666
0917 2799 4649 6637 7960 9711
0941 2851 4730 6947 8213 9893
1245 3020 4795 6948 8435 9992
1331 3021 4828 6962 8480
1486 3027 5024 7040 8610

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256862
2nd Prize Rs.7000/- 38613
3rd Prize Rs.3500/-
18952 23773 47552 47640 54293
69803 75665 77917 79054 93163
4th Prize Rs.200/-
0411 0555 0900 0924 1351
3518 4999 7577 8536 8920
5th Prize Rs.100/-
0653 1608 2887 3380 3976
4386 5836 8182 8840 9387
6th Prize Rs.50/-
0208 2388 4126 5670 6767 8453
0303 2606 4159 5724 6791 8523
0305 2639 4160 5783 6891 8721
0518 2881 4397 5806 7087 8806
0791 2954 4583 5898 7230 8882
1123 3003 4586 6007 7323 9064
1388 3339 4757 6023 7337 9167
1664 3456 4794 6188 7342 9215
1749 3581 4986 6209 7422 9257
1751 3591 5100 6288 7583 9263
1863 3607 5130 6494 7774 9264
1965 3638 5215 6526 7840 9284
2070 3691 5298 6611 7902 9578
2269 3821 5397 6659 8186 9888
2303 3879 5473 6708 8198 9909
2321 4035 5480 6724 8253
2356 4092 5551 6758 8254

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 869773
2nd Prize Rs.7000/- 29235
3rd Prize Rs.3500/-
12018 24541 31248 40593 46994
58951 68654 82250 92142 92571
4th Prize Rs.200/-
0807 1332 1436 2062 3495
5584 6073 7913 9375 9763
5th Prize Rs.100/-
0674 0926 1893 2742 4447
4740 4754 7163 7561 7599
6th Prize Rs.50/-
0093 1466 3408 5174 6726 8273
0343 1605 3586 5212 6916 8624
0349 1651 3629 5483 7097 8840
0366 1828 3770 5520 7149 8947
0385 2092 3788 5606 7182 8979
0595 2248 3830 5720 7246 9009
0632 2465 3910 5836 7350 9053
0635 2493 3970 6124 7381 9106
0661 2543 4031 6139 7417 9627
0832 2555 4261 6170 7457 9666
0887 2597 4382 6380 7683 9708
0996 2600 4466 6412 7756 9716
1002 2691 4597 6439 7782 9830
1193 2716 4752 6466 7916 9904
1245 2920 4858 6570 7933 9978
1263 3176 5101 6652 8031
1440 3223 5149 6711 8206

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 824846
2nd Prize Rs.7000/- 68373
3rd Prize Rs.3500/-
13427 35214 35561 46290 46582
57502 79330 81425 81891 92844
4th Prize Rs.200/-
2463 5799 6469 7939 7957
8533 8562 8563 9637 9751
5th Prize Rs.100/-
3531 5577 6280 6390 6719
7811 8310 8683 9001 9657
6th Prize Rs.50/-
0041 1648 3495 5331 6401 8800
0090 1822 3528 5396 6543 8802
0171 2063 3594 5414 6641 8857
0177 2110 3660 5498 6710 8927
0262 2141 3699 5724 6828 9338
0505 2243 3787 5757 7361 9361
0520 2387 3915 5836 7386 9379
0535 2472 3985 5956 7584 9475
0565 2568 4016 6103 7732 9505
0634 2596 4147 6141 7969 9645
0742 2697 4387 6193 8146 9665
0781 3125 4453 6222 8169 9802
0872 3202 4463 6251 8259 9826
1014 3214 4785 6278 8391 9912
1377 3318 4922 6307 8441 9947
1400 3372 5117 6372 8600
1439 3437 5131 6383 8647

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 178165
2nd Prize Rs.7000/- 56614
3rd Prize Rs.3500/-
12339 12771 23248 34301 45258
56900 67864 78895 89498 91849
4th Prize Rs.200/-
0076 0218 1761 1900 3107
4103 7538 7631 9418 9476
5th Prize Rs.100/-
1806 2916 3305 3985 4702
5398 5422 6764 8237 9213
6th Prize Rs.50/-
0074 1187 3546 5037 6617 8097
0143 1214 3548 5111 6621 8283
0146 1281 3671 5316 6730 8673
0297 1409 3804 5322 6782 8674
0336 1804 3878 5351 6798 8712
0371 1983 4066 5457 6825 8787
0461 2151 4197 5491 6892 8908
0600 2256 4283 5524 7013 9318
0613 2455 4546 5536 7042 9474
0706 2776 4645 5593 7221 9607
0746 2804 4656 5806 7240 9625
0753 2876 4682 5891 7294 9672
0866 3252 4723 5950 7645 9739
0885 3272 4790 6007 7879 9747
0969 3279 4826 6330 7969 9814
1085 3473 4886 6609 7979
1154 3540 4998 6613 8068

# ఇక నిశ్చింతగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయ నాయకులకు ఆ బాధ తప్పింది, నిశ్చితంగా స్దానిక సంస్దల ఎన్నికల్లో పోటీకి దిగవచ్చు,ఇంత మంది పిల్లలే ఉండాలనే నిబంధన లేదు. ఇకపై ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలున్నా పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంటుంది. దీనికి సంబంధించి గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాల సవరణ బిల్లు 2024కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును నాలుగు రోజుల క్రితమే మంత్రి నారాయణ సభలో ప్రవేశపెట్టారు..తాజాగా సోమవారం బిల్లు ఆమోదం కోసం మంత్రి నారాయణ ప్రతిపాదించిన తర్వాత ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదం పొందింది.

# రామ్‌గోపాల్ వర్మకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ, నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** అరెస్టు నుంచితనకు రక్షణ కల్పించాలన్న సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అభ్యర్థనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. అరెస్టుపై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని స్పష్టం చేసింది. పోలీసుల విచారణకు మరికొంత సమయమివ్వాలని ఆర్జీవీ విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించి ఉన్నత న్యాయస్థానం అభ్యర్థన పోలీసుల ముందు చేసుకోవాలని కోర్టు ముందు కాదని వ్యాఖ్యానించింది. గతంలో వ్యూహం సినిమా విడుదల సమయంలో చంద్రబాబు పవన్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఆర్జీవీ పోస్టులు పెట్టారు. దీనిపై తెదేపా మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలని వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది.

# పోసాని కృష్ణ మురళిపై ఎపి సీఐడీ కేసు

**విజయవాడ నవంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి :** సినీనటుడు పోసాని కృష్ణమురళి పై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. సెప్టెంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పై పోసాని అసత్య ప్రచారం అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వంశీకృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు సీఎం వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్నాయన్నారు. వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని సీఐడీని కోరారు. దీంతో అధికారులు పోసాని కృష్ణ మురళిపై కేసు నమోద చేశారు.

# విజయవాడ కృష్ణా తీరంలో ఆధ్యాత్మిక శోభ..

**విజయవాడ నవంబరు18 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక సోమవరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ఆలయాల్లో సందడి నెలకొంది. భక్తుల వేకువజాము నుంచే దర్శనాలకు తరలివచ్చారు శ్రీశైలం , విజయవాడ, రాజమహేంద్రవరం , వేములవాడ, భద్రాచలం ప్రాంతాల్లోని ఆలయాల్లో రద్దీ నెలకొంది. కృష్ణా, గోదావరి నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేశారు. అనంతరం నదుల్లో దీపాలు వదిలారు. ఆ తర్వాత పరమేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. విజయవాడ లోని కృష్ణా తీరానికి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో అక్కడ ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

## వారం - వర్జ్యం

తేది : 19-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చవితి సా. 5.29
ఆరుద్ర మ. 2.55
వర్జ్యం : రా. 2.52-4.28
దు.ఉ.8.37-9.22, 2)రా.10.10-10.55
శుభసమయం:ఉ.7.30-8.15, సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మానసిక ప్రశాంతత పొందుతారు. ఉద్యోగులు కొత్త హోదాలు పొందుతారు.

**వృషభం :** ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా పూర్తి చేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**మిథునం:** పనులలో పొరపాటు దొర్లినా కొంత వరకు సర్దుబాటుకాగలవు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** కొత్త పెట్టుబడులకు అనుకూలమైన సమయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సన్నిహితులతో కొత్తకార్యక్రమాలు చేపడతారు.

**కన్య :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు అందుకుంటారు.

**తుల :** విమర్శించిన వారే పొగడ్తలలో ముంచెత్తడం వారి ప్రత్యేకత. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలపై దృష్టి సాగిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**ధనుస్సు:** ఎప్పుడో దూరమైన బంధువులు మళ్ళీ చెరువకాగలరు. తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు.

**మకరం:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకాలు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు.

**మీనం :** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుపతినగరానికే తలమానికం 'గరుడవారధి'గానే నామకరణం !




**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం....స్మార్ట్‌సిటీ తిరుపతిలో యాత్రికుల సౌకర్యార్థం నిర్మించిన శ్రీనివాససేతు పేరు ఇకనుండి "గరుఢవారధి"(గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన నామకరణం)ని కొనసాగిస్తూ టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకుంది. ఈ తిరుపతిలోని వారధికి ఈ పేరునే రికార్డుల్లో కూడా నమోదు చేసేలా చూడనున్నారు. 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు తిరుపతినగరంలో ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా 684కోట్లు రూపాయలు అంచనాతో గరుఢవారధి నిర్మాణం చేయాలని నిర్ణయించింది. అందుకు తగ్గట్లు భూమిపూజకూడా చేసింది. అయితే 2018 మేనెలలో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడం, వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో నిధులు విడుదల కాకుండా జాప్యం జరిగింది. ఇంకా ఈ వారధి నిర్మాణంలో పురిటికష్టాలు ఎదురయ్యాయి. చివరకు తిరుపతి వాసుల డిమాండ్‌తో, భక్తుల అవసరాలకు వారధి నిర్మాణం 2023కు పూర్తిచేయగలిగారు. అయితే ఈ వారధికి గరుడకు బదులు అప్పటి వైసిపి ప్రభుత్వం హయాంలోని టిటిడి బోర్డు కూడా శ్రీనివాససేతుగా పేరు మార్పుచేసింది. గత ఏడాది కాలంగా ఈ వారధి పూర్తిస్థాయిలో యాత్రికులకు అందుబాటులోకి వచ్చింది. ప్రతిపాదనల్లో తొలుత ఉన్న గరుఢవారధి పేరునే ప్రస్తుతం రాష్ట్రంలోని ఎన్‌డిఎ తెలుగుదేశం ప్రభుత్వం ,టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సారధ్యంలో తాజాగా సోమవారం సమావేశంలో తిరిగి గరుడవారదిగా పేరును తెరపైకి తీసుకువచ్చారు. ఇకనుండి ఎలివేటెడ్‌స్మార్ట్‌కారిడార్‌పేరును గరుడ వారధిగానే పిలుస్తారు. ఇందుకు సంబంధించి వారధిపై బోర్డులు కూడా ఏర్పాటుచేశారు. ఈ వారధి పనుల్లో టిటిడి వాటాగా 458కోట్లు రూపాయలు చెల్లించింది. అటు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు, ఇటు చెన్నై, బెంగుళూరునుండి వచ్చే యాత్రికులు నగరంలో ట్రాఫిక్ సమస్యలేకుండా ఈ వారధిపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

## నమస్కారం పెడదామన్నా జగన్ అసెంబ్లీకి రావడం లేదు:

### ఎమ్మెల్యే కోటంరెడ్డి..

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** రోజూకు ఓ గంట సమయం మాట్లాడే అవకాశం కల్పిస్తామని జగన్ కులిఖిత పూర్వకంగా హామీ ఇస్తే అసెంబ్లీకి వస్తారేమోనని తెలుగుదేశం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు,ఆయనకు ఓ నమస్కారం పెట్టాలని చూస్తున్నానన్నారు. ఆయన సభకు రావడంలేదని వ్యాఖ్యానించారు .అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. వైకాపాలో జగన్ మినహా ఎవరూ మాట్లాడేందుకు వీల్లేదని మనస్తత్వం జగన్‌దని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఆయన అసెంబ్లీలో ఎప్పుడు గొడవ పడినా మైక్ కోసమే తప్ప ప్రజాసమస్యల కోసం కాదన్నారు. తమతోనూ గొడవ చేయించేవారన్నారు.

# తిరుమల సమాచారం

## అద్భుతంగా స్థానిక ఆలయాల క్యాలండర్లు

### - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా ఉన్న పలు స్థానిక ఆలయాల 2025 క్యాలండర్లు అద్భుతంగా ముద్రించింది. ఈ క్యాలండర్లును సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం అనంతరం విడుదల చేశారు. తిరుమలలోని భూవరాహ స్వామి ఆలయం, తిరుపతిసమీపంలోని పేరూరు వకుళమాత ఆలయం, అప్పళాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి, నాగలాపురం వేదనారా యణస్వామి, కార్వేటినగరం వేణుగోపాల స్వామి, ఒంటిమిట్ట కోదండరామస్వామి మూల మూర్తులతో పలు రకాల క్యాలండర్లు టిటిడి ముద్రించింది. ఈ క్యాలండర్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు ఎంతగానో ఆకట్టుకుంటాయన్నారు. ఈ క్యాలండర్లు బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి రాను న్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ,టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# సంఘ సంస్కర్త భక్త కనకదాసకు జయంతి సందర్భంగా నివాళులు



కవి కనకదాసకు నివాళులర్పిస్తున్న మంత్రులు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:**సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్ సామాజిక తత్వవేత్త, సంగీత విద్వాంసుడు, ఆధునిక కవి భక్త కనకదాస జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో కనకదాస జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనకదాస జీవిత విశేషాలను, రాయలసీమలో కుల వ్యవస్థ, అసమానతలపై తన కీర్తనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన విధానాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్మరించుకున్నారు. సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు భక్త కనకదాస చేసిన కృషి మరవలేనిదని, ఆయన అనుసరించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

మంత్రులు అచ్చెన్ననాయుడు.టీజీ భరత్,అనగాని సత్యప్రసాద్,గొట్టిపాటి రవి, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్,బిసీ జనార్దన్‌రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దిశ చట్టం పనిచేస్తే అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయ్? : హోంమంత్రి అనిత...



**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** గతంలో మహిళలపై అత్యాచారాలు జరిగితే జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని హోంమంత్రిఅనిత విమర్శించారు. ఐదో రోజు శాసనమండలి సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. వైకాపా హయాంలో పరామర్శకు వెళ్లిన మాపైనే కేసులు పెట్టారు. దిశ చట్టం గురించి గొప్పగా చెబుతున్నారు. అసలు ఆ చట్టం ఉందా? దిశ యాప్, చట్టం పని చేస్తే మహిళలపై అఘాయిత్యాలు ఎందుకు పెరిగాయి. ఉన్న నిర్భయ చట్టాన్ని వదిలేసి లేని దిశ చట్టాన్ని తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిని అరెస్టు చేస్తున్నాం. ముచ్చుమర్రి ఘటనలో బాలికను గుర్తించడానికి సమయం పట్టింది. పోలీసుల వైఫల్యం ఇప్పటిది కాదు. వైకాపాహయాం నాటిది. కూటమి ప్రభుత్వంలో పోలీసులు 24 నుంచి 48 గంటల్లో నేరస్థుల్ని పట్టుకుంటున్నారు. గత ఐదేళ్లలో పోలీసుల పరదాలు కట్టడానికి, చెట్లు నరకడానికి రోడ్ల మీద కాపలా కాయడానికి పని చేశారు. ఒక్క మహిళనైనా వారు రక్షించారా? దిశ చట్టానికి చట్టబద్ధత లేకుండా దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవారంలో దిశ పోలీసు స్టేషన్ ప్రారంభించారు. అదే రోజు దళిత మహిళపై సామూహిక అత్యాచారం చేసి పోలీసు స్టేషన్ ముందు వదిలేసి వెళ్లారు. దిశ యాప్‌తో నేరాలు తగ్గింది నిజమైతే రికార్డుల్లోఎందుకు నేరాలు పెరుగుతున్నాయి. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబ్ కట్టడానికి వైకాపా హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అది పూర్తయి ఉంటే నేరాలు జరిగిన వెంటనే శిక్షలు పడేందుకు అవకాశం ఉండేది. 2014-19 మధ్య ఏపీలో 83202 కేసులు నమోదయ్యాయి. 2019-24 మధ్య 100508 కేసులు నమోదయ్యాయి. గడిచిన ఐదేళ్లలో మహిళలపై అఘాయిత్యాలు 20.8 శాతం పెరిగాయి. గత ప్రభుత్వం దిశ చట్టాన్ని తెచ్చి అమలు చేయడంలో విఫలమైంది. జగన్ పాలనలో అనేక అఘాయిత్యాలు జరిగినా కనీస చర్యల్లేవు . మహిళా పోలీసు స్టేషన్ల బోర్డులను దిశ పీఎస్‌లుగా మార్చారు. గంజాయి నియంత్రణపై జగన్ ఒక్కసారి కూడా సమీక్షించలేదు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రత్యేక కోర్టులతో నింధితులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేస్తున్నాం. జగన్ తల్లి, చెల్లికి అన్యాయం జరిగినా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. మహిళల జోలికొచ్చినా సోషల్‌మీడియా అసభ్యకరంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకుంటాం. మహిళా పీఎస్‌లు, హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి నివారణ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.

## వేదోక్తంగా ముగిసిన చండీహోమం



**తిరుమల,నవంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అను బంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖశైవాలయం కపిల తీర్థంలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఛండీ హోమం సోమవారం సాయంత్రం ముగిసింది. కార్తీకమాస విశేష హోమాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. సోమవారం ఉదయం ఛండీహోమం పూర్ణాహుతితో ముగిసింది, ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నవంబర్ 29వతేదీ వరకు పలురకాల హోమాలు జరుగుతాయి. ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై ఉపాధ్యాయుల దాష్టీకం

### టీచర్లు పాటలు పాడుతుంటే వైర్‌తీసేసాడని కాళ్లతో తన్ని టిసి ఇచ్చి పంపిన వైనం, పై అధికారుల దృష్టికి దీసుకెళ్తానన్న డిప్యూటీ డిఇఒ

**కలిగిరి, (నెల్లూరు) నవంబర్18, ప్రభాతవార్త;** తాము స్టేజీపై పాటలు పాడుతుంటే ఓ విద్యార్ధి మైక్ వైర్ తీసివేసినాడనే కోపంతో ఆ విద్యార్ధిని ఓ ఉపాధ్యాయుడు కాళ్లాచేతులతో కొట్టి టిసి ఇచ్చిపంపిన వైనం మండల కేంద్రమైన కలిగిరి జడ్పీ హైస్కూల్లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉదంతం విధ్యాదుల తల్లిదండ్రులు పోలీసులకు పిర్యాదు చేయడంతో బయటకు వచ్చింది. బాదితులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కలిగిరి మండలం కలిగిరి జడ్పీ హైస్కూల్లో చేవూరి అభిషేక్ అనేవిద్యార్ధి 10వ తరగతి చదువుతున్నాడు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్బంగా విద్యార్దుల దినోత్సవం జరుపుకున్నారు. అందరిలాగే కలిగిరి జడ్పీ హైస్కూల్లోకూడా జరుపుకున్నారు. ఈసందర్బంగా పాఠశాలలో విద్యార్దులచేత నృత్యప్రదర్శన, పాటలపోటీలు నిర్వహించారు. అయితే కొందరు ఉపాధ్యాయులు విద్యార్దులను కిందకు దించేసి వారే పాటల ప్రదర్శన చేయసాగారు. దీనితో అభిషేక్ అనేవిద్యార్ది తమను పాడనీయలేదని సౌండ్ బాక్సులవైర్ తొలగించారు. దీనితో కోపోద్రికులైన ఓ ఉపాధ్యాయుడు ఆవిద్యార్దిని పట్టుకొని చితక బాదాడు. అంతటితో ఆగక కులంపేరుతో దూషించి కాలితో తన్నిచేతిని తిప్పడంతో విద్యార్ది చేయి వాసి పోయింది. అయినా కోపం చల్లారని ఆఉపాధ్యాయుడు ప్రదానోపాధ్యాయులవద్దకు వెళ్లి ఆవిద్యార్దికి టిసి ఇచ్చిపంపారు. ఆప్రదానోపాద్యాయులుకూడా తానేమీ తక్కువా అన్నట్లు ఈ విద్యార్ది పైచదువులకు అనర్హుడు అంటూ సర్టిపికేట్లో ట్యాగ్ తగిలించి విద్యార్ది చేతిలో పెట్టారు. మరొక ఉపాధ్యాయుడు ఆవిద్యార్దిని బలవంతంగా రిజిష్టర్లో సంతకం పెట్టించి బయటకు పంపారు. దీనితో ఆపాఠశాల ఉపాధ్యాయులు కోపం కొంత వరకు చల్లారింది అయినా విషయం బయటకు చెబితే తరువాత జరిగే పరిణామాలు వేరుగా ఉంటాయంటూ బెదిరించి ఇంటికి పంపారు.. ఇదంతా తెలియని విధ్యార్ది తల్లి దండ్రులు కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి రాగా బడికి పోయిన కొడుకు మంచంలో రోది స్తున్నాడు. విషయం అడి గినా భయపడు తున్నా డు. ఏమి జరిగిందని తోటి విధ్యార్దులను అడ గడంతో జరిగనదంతా విధ్యార్ది తల్లిదండ్రులకు తెలియ జేశారు. మరుసటి రోజు (శుక్రవారం) శలవు దినం కావడంతో శనివారం విధ్యార్ది తల్లిదండ్రులు బిడ్డను వెంటబెట్టుకొని స్కూలుకు వెళ్లి ప్రదానోపాద్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగినదేదో జరిగిపోయింది. తనబిడ్డను క్షమించి పాఠశాలలో చేర్చుకోవాలని ప్రదేయపడినా కనికరించకపోగా దండించిన ఉపాధ్యాయులవద్దకు వెళ్లి క్షమాపణ అడగండని పంపించి వేశారు. అయినా కొట్టిన ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఇలాంటి బడ్డలను ఎలాకంటారు అంటూ బయటకు పంపారని విద్యార్ది తల్లిదండ్రులు చేవూరి శాంతి,ఆనంద్ వాపోయారు. దీనితో చేసేదిలేక పోలీసులను ఆశ్రయించామన్నారు. అధికారులైనా కలుగజేసుకొని తమ బిడ్డ బంగారు భవిష్యత్ నాశనం చేయవద్దంటూ అదికారులను వేడుకున్నారు.



ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం అందజేస్తున్న కులసంఘాలనాయకులు

డిప్యూటీ డిఇఒ విచారణ;కలిగిరి జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్ది చేవూరి అభిషేక్‌పై ఉపాధ్యాయులు జరిపిన దాష్టికంపై విధ్యాశాఖ డిప్యూటీ డిఇఒ అటు విద్యార్దుల తల్లిదండ్రులతోనూ ఉపాధ్యాయులతోనూ విడివిడిగా విచారణ జరిపామన్నారు. ఈసందర్బంగా డిప్యూటీ డిఇఒ రఘురామయ్య విలేఖరులతో మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమన్నారు. జిల్లా విధ్యాశాఖాదికారి ఆదేశాలతో కలిగిరికి వచ్చి ఇరువర్గాలను విచారంచడం జరిగిందన్నారు. జరిగిన సంఘటన బాదితులనుండి లిఖిత పూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఇక్కడ జరిగిన విషయాలపై జిల్లా అధికారులకు నివేదికలు అందజేయడం జరుగుతుందని, టిసి ఇచ్చిన విద్యార్దికి న్యాయం జరిగేవిదంగా ఆవిద్యార్దిని మరలా పాఠశాలలో చేర్చి తరగతులకు హాజరయ్యే విదంగా చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు.

## ఎపిఎంఎస్‌ఐడిసి ఛైర్మన్‌గా చిల్లపల్లి శ్రీనివాసరావు



చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

**విజయవాడ, నవంబరు 18,ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీఎం ఎస్‌ఐడీసీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయముల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గా చిల్లపల్లి శ్రీని వాస రావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గా వ్యవహరిస్తున్నారు. చిల్లపల్లి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపిన రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా తన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని,పదవికి వన్నె తేవాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

## శ్రీవారి ఆశీస్సులతోనే లోకక్షేమం

### - ఉత్తరాదిమఠం పీఠాధిపతి సత్యాత్మతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగంలో దైవనామస్మరణ, భక్తి భావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సుల తోనే లోకక్షేమం ఉంటుందని ఉత్తరాదిమఠం పీఠాధిపతి 1008 సత్యాత్మతీర్థస్వామి తెలిపారు. సోమవారం ఉదయం శిష్యులతో కలిసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయసాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న సత్యాత్మతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్ల నెంబర్లలో మార్పు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు రైళ్ల నెంబర్లను 2025మార్చి నుంచి మార్పులు(సవరిస్తూ) రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది. మార్చి 1 నుంచి విశాఖపట్నం- కడప, విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 17488/87తిరుమల ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్‌గా 18521/22గా సవరించారు. అలాగే విశాఖ పట్నం-గుంటూరు-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 22701/02ఉదయ్ ఎక్స్‌ప్రెస్ కొత్త నెంబర్ 22875/76గాను మార్చారు. వీటితో పాటు భువనేశ్వర్- రామేశ్వరం-భువనేశ్వర్, భువనేశ్వర్-పాండిచ్చేరి-భువనేశ్వర్, భువనేశ్వర్- చెన్నై-భువనేశ్వర్ మధ్య తిరిగే రైళ్ల నెంబర్లను సైతం మార్చారు.

## టిటిడి బోర్డు తొలిసమావేశంలో చర్చే లేని నెయ్యి తయారీ ప్రాజెక్టు



**తిరుమల,నవంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ము ప్పూటలా రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారు చేసే రకరకాల పిండి వంటల కోసం వినియోగిం చేందుకు స్వతహాగా నెయ్యితయారీపై టిటిడి పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదు. ఇందుకు అవసరమైన నెయ్యితయారీ కోసం ప్రాజెక్టు గురించి చర్చించి నిధులు విడుదల, అవసరమైన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు పై సోమవారం జరిగిన నూతన టిటిడి బోర్డు తొలిసమావేశంలో ఊసే ఎత్తలేదు. తిరుమలలో ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాదిపాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. తిరుమల ఆలయంలో రోజువారీగా తయారుచేసే వెంకన్నకు నివేదించే అన్నప్రసాదాలు, పలు రకాల పిండివంటలు, ముఖ్యంగా లడ్డూప్రసాదాల,వడలు తయారీకి పూర్తిగా ఆవునెయ్యిని వినియోగిస్తున్నారు. ఇలా స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. నెయ్యి సరఫరాలో కల్తీజరిగిందని, పశువుల కొవ్వునూనె, ఇతరత్రా నూనెలు కలిపి కల్తీనెయ్యి పంపారనే ఆరోపణలు దుమారం రేగింది. దీనిపై ఓ వైపు దర్యాప్తు కొనసాగుతున్నా ఇప్పుడు టిటిడినే సొంతంగా ఆవు నెయ్యి తయారుచేసుకునే స్థాయికి గతంలోనే ప్రణాళికలు రూపొందించినా అందుకు తగ్గట్లు నిధులు, పరికరాలపై తాజాబోర్డు సమావేశంలో చర్చించకపోవడం విశేషం.

## పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం: మంత్రి నాదెండ్ల



**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** పూర్తి పారదర్శకంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు.జఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు కొనసాగాయి. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ పదేపదే ప్రశ్నలు వేశారు. ఆయనకు మంత్రి నాదెండ్ల, పయ్యావుల గట్టిగా బదులిచ్చారు. అధ్భుతమైన కార్యక్రమం తీసుకొచ్చినందుకు ప్రతిపక్ష తట్టుకోలేక పోతున్నారని నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దాదాపు 40 లక్షల మంది బుకింగ్స్ చేసుకున్నారని 30 లక్షల మందికి అందజేశామని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పూర్తి పాదర్శకంగా జరుగుతున్న కార్యక్రమమని చెప్పారు. మార్చి 31,2025 వరకు మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చున్నారు. దీనికోసం పూర్తి నిధులు కేటాయించామని ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్నారు.

## ఎసిబి ట్రాప్‌లో రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు

### - ఎసిబి డిఎస్పి ఎం.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో దాడి చేసిన బృందం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 18, ప్రభాతవార్త:** ఈలకొలను గ్రామానికి చెందిన బత్తిన సత్యవతి పేరున ఉన్న పొలం తప్పుగా ఉంది. దానిని సరిచేసేందుకు తన కుమారుడు బత్తిన రాముడు నుంచి రంగంపేట మండల సర్వేయర్ చిక్కాల ధర్మారావు 75వేలు లంచం డిమాండ్ చేశారు. ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న రాముడు ఏసిబి అధికారులను ఆశ్రయించారు. సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో 75వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఈ బృందంలో ఇన్‌స్పెక్టర్ ఎన్‌వి భాస్కర్‌రావు, డి.వాసు కృష్ణ, వై.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వార్త

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.

-తులసీదాస్

# రాక్షస క్రీడకు అంతం లేదా?


ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృత రూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఎందరో అమాయక విద్యార్థులు ఇప్పటికే బలైపోయినా వీటిలో కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక కొందరు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ర్యాగింగ్ భూతం విజృంభిస్తున్నట్లు వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌లో, నిన్న ఖమ్మం జిల్లాలో అంతకుపూర్వం కర్నూల్‌లో ఈ ర్యాగింగ్ ఉదంతాలు వెలుగు చూశాయి. ఖమ్మం జిల్లాలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అదే కాలేజీలో చదువుతున్న విద్యార్థిని సెలూన్‌కు తీసుకువెళ్లి గుండు గీయించిన ఉదంతం శనివారం ఉదయం వెలుగు చూసింది. అవమాన భారంతో కృంగిపోయిన మెడికల్ విద్యార్థి తల్లిదండ్రులకు చెప్పి ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో బాధ్యతల నుంచి ఆ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను తప్పించి విచారణకు నలుగురు ఉన్నత ఉద్యోగులతో కమిటీ వేశారు. అంతకుముందు మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ర్యాగింగ్ ఉదంతం చోటు చేసుకున్నది. కొంత కాలం సద్దుమణిగినట్టు కన్పించినా ఇటీవల గత ఐదారు నెలలుగా మళ్లీ ఎక్కువగా మెడికల్ కాలేజీల్లో ఈ ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. యాజమాన్యాలకు తెలిసినా సమర్థించకపోయినా చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ మళ్లీ ఈ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతున్నది. 2019-21 మధ్య యుజిసికి అందిన ఫిర్యాదులు తగ్గినట్టు కన్పించినా అవి కొవిడ్ విజృంభణ వల్లనే తగ్గుముఖం పట్టినట్లు చెప్పొచ్చు. 2022లో యుజిసికి వెయ్యి తొంభైనాలుగు ఫిర్యాదులు అందితే 2023కి ఆ సంఖ్య పన్నెండువందల నలభైకిపైగా చేరుకున్నది. ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి పారద్రోలేందుకు 1977లోనే చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ముఖ్యంగా నిందితుల్లో అధికశాతం రాజకీయ అండదండలు, లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో వారి జోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. దీంతో ఎవరు ఎన్ని హెచ్చరికలు చేసినా, భయం లేకుండా నిరాటంకంగా ఈ ర్యాగింగ్ కొనసాగుతున్నది. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇంజినీరింగ్ కళాశాలలు, మరికొన్ని మెడికల్ కళాశాలలో సీనియర్లు తమ తోటి జూనియర్ విద్యార్థుల పట్ల సాగించిన స్వలింగసంపర్కం చేష్టల గురించి వినడానికి జుగుప్సాకరంగా ఉంది. పైగా తమ వికృత చేష్టలను వీడియోల్లో రికార్డు చేసి జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ర్యాగింగ్ చేసే ప్రయత్నం సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తుంది. వివేచన, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న ఇలాంటి వారిని విద్యార్థులంటేనే విద్యార్థులకే అగౌరవం. ఈ విషయంలో పాలకులు, కాలేజీల యాజమాన్యాల నిర్లక్ష్యం కూడా తక్కువేమీ కాదు. ఏదో సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత అందరూ మరిచిపోయిన పిదప మళ్లీ యధాతథంగా వారిని కాలేజీల్లో చేర్చుకోవడం జరిగిపోతుండడంతో ఈ రాక్షసక్రీడకు అంతం లేకుండాపోతున్నది. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ లాంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దం ఆరంభంలో మొదలైంది. ఇది రానురాను కళాశాలలన్నింటికి పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ మెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో అడుగు పెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా అది శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృత కేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులెందరో ఈ వికృత క్రీడకు బలయ్యారు. అకారణంగా మెరికల్లాంటి తమ పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాల గర్భశోకం ఎలా తీరుతుందో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఇక ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా ఎన్నో చోటు చేసుకున్నాయి. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ఈ రాక్షస క్రీడ ఇంత వికృత రూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందుంచి శిక్ష వేయించలేకపోతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఎలా తీర్చగలం? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పక్షపాతరహితంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోగలిగితేనే ఈ ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించే వారికి తిరుగులేని హెచ్చరికలు అందించగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, నిబంధనలు, ప్రకటనలు అన్నీ నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూనే ఉంటారు.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింక్లో

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# తెరమరుగు అవుతున్న చారిత్రక నిర్మాణాలు

*ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవంలేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యా నికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యథార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే,భారతీయ పురాతత్వవిభాగం ప్రపం చ పౌరుల ముందు తలదించుకోవాల్సి న దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.*



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి యేటా నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు.వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారంగా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్‌ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ, రాష్ట్ర పురావస్తు శాఖలకు బాధ్యతలు అప్పగించబడ్డాయి. అవిభక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తుశాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరాన పరివ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకునిపోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజవంశం అనీ,అదీ మహారాష్ట్రలోని పైఠాన్ లేక నాసిక ప్రాంతం అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తు పూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైనబౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మతమై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడంలో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షి భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషాయిగాం బౌద్ధ స్తూపం,




ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తిజరిగినా, అశోకుని కాలం కన్నాముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్నికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తంభాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికిచెందినదిగా "ధూళికట్టస్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీయకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళాఉత్సవాల సందర్భంగా,2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూపప్రాధాన్యత స్పష్టమోతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్25వ తేదీన నేల కూల్చబడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకుచెందిన బౌద్ధస్తూపం,కనుమరుగై ఈప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించబడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్దికి చెందిన హుస్సేనియా వాగు చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన ధూళికట్ట స్తూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై ధూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం తరలించారు. కోటిలింగాల ధూళికట, మీర్జంపేట మానేరు తీరాన చారిత్రక శిల్పాలను, స్తూపాలను, కోటలను, పరిరక్షించేందుకు నాటి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 38 లక్షలకు పైగా నిధులు అర్థాంతరంగా మళ్లించబడినాయి. ప్రాచీన కట్టడాలు, బౌద్ధస్థూపాలు, ఆరామాలు, శిల్పీకరించిన అపురూప కళాకృతులు, ఈనాటి వారికి ప్రధానంగా చరిత్ర అంటే గౌరవం లేని సరైన అవగాహన లేని, పాలక అధికార వర్గాలకు తెలియకపోవచ్చు కాని, వాటి ప్రాశస్త్యానికి, వేల సంవత్సరాల వెలకట్టలేని, చారిత్రక నేపథ్యం ఉందన్న యతార్థాన్ని విస్మరించరాదు. ఒకవైపు ప్రాచీనమైన బౌద్ధవ్యాప్తికి సంబంధించిన, ఈ ప్రాంత చరిత్ర మరుగున పడుతుండగా మరోవైపు ప్రాచీనత్వానికి ఆనవాళ్లు అయిన, అపురూప చారిత్రక సాక్ష్యాలను కనుమరుగు చేస్తుంటే, వారి ఆత్మఘోష వినిపిస్తుంటే,భారతీయ పురాతత్వవిభాగం ప్రపంచ పౌరుల ముందు తలదించుకోవాల్సిన దుస్థితి. గొప్పలు చెప్పుకోవడంకాదు గొప్పలునిలబెట్టుకోవడమే గొప్పతనం.

# 'అపార్'తో ఉపాధ్యాయులపై పని ఒత్తిడి

వాసిలి సురేష్

భారత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు గల విద్యార్థులకు అపార్ నెంబర్లను కేటాయించడం కోసం ఆన్లైన్‌లో వివరాలు సేకరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే విద్యార్థులకుఆధార్ నెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినవిద్యార్థి గుర్తింపు నెంబరు, పెన్ నెంబరు వంటివి కేటాయించినప్పటికీ, దేశవ్యాప్తంగా విద్యార్థికి అపార్ పేరుతో మరో నెంబర్ కేటాయించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టడం జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అపార్ నెంబర్ల కేటాయింపు కోసం తుది గడువును 2025 మార్చి 31 వరకు ఇవ్వడం జరిగింది. కానీ రాష్ట్ర వ్యాప్తంగా హడావుడి చేస్తూ అపార్ నెంబర్లు అర్జెంటుగా కేటాయించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌పై అధికారులు తీవ్రమైన ఒత్తిడి తెచ్చి ఆందోళనకు గురిచేస్తున్నారు. విద్యార్థులకు అపార్ నెంబరు ఆన్లైన్లో కేటాయించాలంటే విద్యార్థి జనన ధ్రువీకరణ పత్రంలో గల వివరాలకు, ఆధార్‌లోఉన్న వివరాలకు, పాఠశాల అడ్మిషన్ రికార్డులో గల వివరాలకు సరిపోవాలి. ఈవిధంగా మూడింటి వివరాలు సరిగ్గా సరిపోతేనే అపార్ నెంబర్లు జనరేట్ అవుతున్నాయి. ఈ మూడింట్లో విద్యార్థుల వివరాలు సరిపోనప్పుడు ఆ విద్యార్థికి ఆన్లైన్లో అపార్ నెంబరు కేటాయింపబడటం సాధ్యం కావడం లేదు. అసలు సమస్య అంతా ఇక్కడే ఏర్పడుతున్నది. ఈ సమస్యలను ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సరిదిద్దవలసిన రాష్ట్ర విద్యాశాఖ ఆ పని చేయకుండా కిందిస్థాయి మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పై ఒత్తిడి తెస్తున్నది. దీంతో ఉపాధ్యాయులు బోధనా సమయాన్ని వీటికోసం వెచ్చించడంతో విద్యార్థుల బోధనకు ఆటంకం ఏర్పడుతున్నది. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను తమ పిల్లల జనన ధృవీకరణ పత్రాలు,ఆధార్‌లో ఉన్న తప్పులను సరి చేసుకు రమ్మని వారిపై ఒత్తిడి చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులుమొదలవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో తీరిక లేకుండా ఉన్నారు.




ఫలితంగా విద్యార్థులు తరగతి బోధనకు దూరమై గ్రామ సచివాలయాలు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులను కూడా పాఠశాలలు నుంచి సచివాలయాలకు వెళ్లి పుట్టిన రోజు ధృవపత్రాలు వచ్చే విధంగా చూసేబాధ్యతను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై పెట్టారు.ఒకవైపు పదవ తరగతి పరీక్షల నామినల్ రోల్స్ తయారీలో ప్రధానోపాధ్యాయులు బిజీగా ఉన్నారు. మరోవైపు అపార్‌తో అపారమైన లాభాలు ఉన్నాయని అధికారులు చెబుతుండటంతో రాత్రి పగలు తేడా లేకుండా అదే పనిగా పనిచేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ప్రధానోపాధ్యాయులతో నూ, మండల విద్యాశాఖ అధికారులతోను వెబెక్స్ మీటింగులు పెట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులుపై తీవ్ర ఒత్తిడి చేయడం జరుగుతున్నది. ఇదంతా విద్యాబోధనకు ఆటంకంగా మారింది. దీన్ని తగ్గించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేయడం జరుగు తున్నది. ఒకవైపు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బోధనేతర పనులను ఉపాధ్యాయులకు అప్ప చెప్పమని చెబుతున్నా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటువంటి బోధనేతర పనులు ఉపాధ్యాయులకు అప్పగించడం జరుగుతూనేఉంది.ప్రస్తుత నియమ నిబంధనల ప్రకారం ముందుగా జనన ధ్రువపత్రంలో గల తప్పులను సరి చేయడానికి ఆయా విద్యార్థులు గ్రామ సచివాలయంలో నాన్‌అవైలబిలిటీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. దానిని మండల స్థాయిలో తహసీల్దార్, డివిజన్ స్థాయిలో ఆర్డిఓ అనుమతి ఇవ్వాలి. తదుపరి సరిచేయబడిన జనన ధ్రువపత్రం గ్రామ సచివాలయంలో పొందడం జరుగుతుంది. దీని ఆధారంగా ఆధార్‌లోని తప్పులను సరి చేయడం జరుగుతుంది. ఇదంతా జరగడానికి 1520 రోజుల కాలం పడుతుంది. ఈ రెండింటి ఆధారంగా పాఠశాల రికార్డులను సరిచేసి అపార్ నెంబర్ పొందవచ్చు. అదే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ సాఫ్ట్వేర్‌లో సులభతరమైన మార్పులు చేసి ఉంటే విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఈ శ్రమ ఉండేది కాదు. ఇప్పటికైనా జిల్లా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కింది స్థాయి సమస్యలను పరిశీలించి, తరగతి బోధనకు ఆటంకంలేని విధంగా తగు చర్యలు తీసుకోవాలి.

# పారిశుద్ధ్య సంక్షోభంలో ప్రపంచ ప్రజానీకం

ఐ.ప్రసాదరావు

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 2013 నుంచి ప్రపంచ వ్యాప్తంగా " ప్రపంచ టాయిలెట్ దినోత్సవం" జరుపుతున్నా నేటికీ ప్రపంచంలో 3.5 బిలియన్ల ప్రజలకు పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం మానవ హక్కుల ఉల్లంఘనగా పేర్కొనవచ్చు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరికి 2030 నాటికి మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం,ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ధృడ సంకల్పంతో ముందుకు వెళుతున్నా, నేటికీ అనేక దేశాలు, ప్రాంతాలు సరైన టాయిలెట్, మంచినీరు సదుపాయాలు లేక ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా మహిళలు,పిల్లలు, బాలికలు తీవ్రమైన మానసిక, ఆరోగ్య, సామాజిక సమస్యలతో సతమతమవుతున్నారు. కలరా, టైఫాయిడ్, శిశుమరణాలు, పోషకాహారలోపం, దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్నారు. చదువులలో ( స్టడీ), పని ప్రాంతాల్లో గౌరవంగా లేకపోవడంతో సామాజిక, ఆరోగ్య ఇబ్బందులు పడుతున్నారు. అనేక పాఠశాలలు, పరిశ్రమల్లో సరైన టాయిలెట్ సదుపాయాలు, మంచినీటి సౌకర్యం లేకపోవడంగమనార్హం. మనదేశంతో పాటు, ఆఫ్రికా దేశాలలో అత్యధికంగా సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు, మంచినీటి సరఫరా లేకపోవడంతో పలు ఆరోగ్యసామాజిక ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దేశాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 419 మిలియన్ల జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు అని, సుమారు 2.2 బిలియన్ల ప్రజలకు మంచినీటి సౌకర్యం లేదు అని, 115 మిలియన్ల మంది సర్ఫేస్ వాటర్ తాగుతున్నారని చెబుతున్నాయి. సుమారు 2బిలియన్ల ప్రజలకు కనీస ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో లేవు అని వీరిలో 653 మిలియన్ల జనాభాకు కనీసం ఈ ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలు అనే పదం కూడా తెలియదు అంటే విస్తుపోయే పరిస్థితి నెలకొంది. సరైన మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య సదుపాయాలు లేకపోవడంతో ప్రతీ రోజూ 1000 వెయ్యి మంది పిల్లలు ఐదు సంవత్సరాల లోపు వారు మరణిస్తున్నారు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఎంత బాధాకరమైన విషయం. ప్రపంచ దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా సహకరించి కనీసం మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తే ప్రతీసంవత్సరం 1.4 మిలియన్ల జనాభాను సజీవులుగా చేయవచ్చు.ఇకనైనా సర్వ మానవాళి శ్రేయస్సు దృష్ట్యా ఆధిపత్య ధోరణి,ఆక్రమణలు, యుద్ధ కాంక్షలు వీడి, సమస్యలతో బాధపడేవారికి చేయూత నిచ్చేపనిలో పడాలని ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ఆశిద్దాం.ఈ 2024ప్రపంచ టాయిలెట్ దినోత్సవాన్ని 'ఏ ప్లేస్ ఫర్ పీస్' అనే థీమ్‌తో జరుపుతున్న సమయంలో రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా గాజా యుద్ధం ముగించాలని ఆశిద్దాం. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు వలన, ఘర్షణలు వలన, ప్రకృతి వైపరీత్యాల వల్ల, భూకంపాలు సునామీలు వలన, వాతావరణ మార్పులు వలన కూడా సరైన మంచినీరు మరుగుదొడ్ల సౌకర్యాలు లేకపోవడం జరుగుతుంది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి తదితర అంతర్జాతీయ సంస్థలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ దేశాల్లో నైజర్, సౌత్ సుడాన్, ఆఫ్రికా దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో అత్యంత వెనుకబడిన దేశాలుగా నమోదు అయ్యాయి. ఇక ప్రపంచంలోనే క్లీన్ టాయిలెట్ కలిగిన దేశంగా జపాన్ అవతరించింది. డెన్మార్క్, బ్రిటన్, ఫిన్లాండ్, స్వీడన్ వంటి దేశాలు టాయిలెట్ సౌకర్యాల్లో మొదటి స్థానాల్లో కొనసాగుతున్నాయి.ఇక భారతదేశంలో 2019-21 నివేదిక ప్రకారం 69.3 శాతం మందికి మరుగుదొడ్ల సౌకర్యాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నేటికీ 19.4శాతం మంది మనదేశంలో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. దాదాపు సగం మంది గ్రామ జనాభా బహిరంగ మలవిసర్జన చేస్తున్నట్లు సమాచారం. నేటికీ పట్టణ, నగర ప్రాంతాల ప్రజల్లో 6 శాతం మంది బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. 2014 అక్టోబర్ 2వ తేదీన దేశ వ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ మిషన్' ప్రారంభించినా నేటికీ అందరికీ టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. 80మిలియన్ల టాయిలెట్ సౌకర్యాలు నిర్మించారు. 419జిల్లాలను " ఫ్రీ ఫ్రం ఓపెన్ డిఫెకేషన్'గా ప్రకటించారు.71శాతం వరకు మరుగుదొడ్ల సౌకర్యాలు లభించినట్లు సమాచారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తగిన నిధులు మంజూరు చేయాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థ, ఆరోగ్య, విద్యా, మున్సిపల్, నగర తదితర శాఖలకు మంచినీరు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి సదుపాయాలకు తగిన నిధులు విడుదల చేయాలి.అదే సమయంలో పని ప్రదేశాల్లో కూడా ఈ వసతులు ఏర్పాటు చేయాలి. కార్మికశాఖ తగిన పర్యవేక్షణ చేయాలి. సామాజిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు, పరిశ్రమలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. ఎకో ఫ్రెండ్లీ, విఐపి వంటి టాయిలెట్ నిర్మాణాలతో మరెంతో ముందుకు సాగాలి. ముఖ్యంగా ప్రజలు, పౌర సమాజం అవగాహన కలిగిఉండాలి. మనదేశంలో కేరళ, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, మిజోరాం, లక్షద్వీప్ వంటి రాష్ట్రాల్లో 100 వంద శాతం మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించి దేశంలోనే ముందు వరుసలో ఉండుట అభినందనీయం. ఇక స్వచ్ఛ ఆంధ్ర, తెలంగాణ అని మన తెలుగు రాష్ట్రాలు కార్యక్రమాలు చేపట్టారు. నాడు నేడు వంటి పథకాలు అమలు ద్వారా ముఖ్యంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో టాయిలెట్ సౌకర్యాలు, మంచినీటి సౌకర్యాలు, అందుబాటులోకి వచ్చాయి. ఇంకా ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. ఏది ఏమైనా ఈ ప్రపంచ టాయిలెట్ దినోత్సవం సందర్భంగా ప్రపంచ ప్రజలందరికీ ప్రాథమిక హక్కుగా మరుగుదొడ్లు, మంచినీరు, శానిటేషన్ ఆరోగ్య సదుపాయాలు కల్పించడానికి అన్ని సంస్థలూ, మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుకుందాం. మనదేశం త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఆవిర్భావించాలన్నా అందరికీ టాయిలెట్, మంచినీరు, శానిటేషన్, ఆరోగ్య, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవడంతోపాటు వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారానే సాధ్యం అవుతుంది అని గ్రహించాలి.



# ప్రజావాక్కు



## పార్కుల నిర్వహణలో మార్పు రావాలి ?

పెరుగుతున్న జనాభా కారణంగా, పట్టణాలు నానాటికీ విస్తరిస్తున్నాయి.వీటికితోడు ఎప్పటికప్పుడు రూపుమార్చుకుంటున్న పారిశ్రామిక సంస్కృతి ప్రతి ఒక్కరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.కాస్తంత ఉక్కపోత తిప్పుకొనేందుకు వీలుగా పలువృత్తులు ఉద్యోగాలు,వ్యాపారాల్లో తలమునకలయ్యేవారు కుటుంబసభ్యులతో కలసి పార్కులకు వెళ్లడంసహజం.వారుకోరుకుంటున్న ఎంతో కొంత ఆహ్లాదం, విశ్రాంతి అక్కడ ఎంతమాత్రం దక్కకపోవడమే అసలు సమస్య. శుభ్రత లోపించి కొన్ని, నిర్వహణ కొరవడి ఇంకొన్ని ఆక్రమణల వంటి ఇతర కార్యకలాపాలకు నెలవుగా మారి మరికొన్ని పార్కులు పౌరుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఈస్థితిగతులను కనీసం ఇప్పటికైనా సమీక్షించి, పార్కులనిర్మాణ లక్ష్యాలు ఫలించేలా చెయాల్సి న బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖలమీద ఉంది.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

## మామునూర్ విమానాశ్రయానికి మహర్దశ

హైదరాబాద్ తర్వాత పెద్ద నగరం అయిన వరంగల్‌కి సమీపంలో మామునూరు విమానాశ్రయం తిరిగి పునరుద్ధరణ కావడం ప్రభుత్వం రెండు వందల కోట్ల రూపాయలు కేటాయించడంఅభినందనీయం.పూర్వకాలంలో ఈ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాలకు యుద్ధ, సైనిక విమానాలు నడిచాయి. వరంగల్ జిల్లా ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి విమానాశ్రయాన్ని తిరిగి ప్రారంభం చేయాలని ఆయా ప్రభుత్వాల మీద ఒత్తిడి చేస్తున్నారు. ఎట్టకేలకు నిధులు విడుదల చేయడం హర్షదాయకం. భూ సేకరణ పూర్తి చేసి త్వరగా విమానాలు ఎగిరేలా పనులు ప్రారంభం చేయాలి.

-కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో కామన్‌స్కూల్ విధానాన్ని అమలు చేయాలని ప్రముఖ ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని సూచించింది. దీనిఅమలువల్ల విద్యలో చాలా మార్పులతోపాటు వారిలో సాంఘిక అంతరాలు ఉండవు. ప్రైవేటు విద్యా సంస్థల ప్రచారం తగ్గుతుంది. విద్యార్థులు, బోధకుల మధ్యఅన్యోన్యత,శ్రద్ధ,క్రమశిక్షణ పెరుగుతూ ఉన్నత విద్యకి సహకరిస్తుంది. విద్యాశాఖ వీటి అంశాలను పరిశీలించి వాటి అమలుకు ప్రణాళిక సిద్ధం చేస్తే మంచిది.

-బొల్లోజు మేఘనాథం విశాఖపట్నం

## దేశవాళి క్రికెట్ ఆడాలి

ఈ మధ్యకాలంలో ద్వైపాక్షిక సిరీస్‌లో టీంఇండియా కొన్నిదేశాల మీద గెలిచినా, పటిష్ట జట్లపైన ఓడిపోతుంది. ఐపీఎల్‌లో రాణించిన ఆధారంగా భారత్ జాతీయ జట్టులోకి ఎంపిక అవుతున్నారు ఆటగాళ్లు. ఆ తరువాత అంతర్జాతీయ మ్యాచులలో పరుగులు చెయ్యలేక వికెట్లు తీయలేక ఉసూరు మనిపిస్తున్నారు. ఇదివరకు లక్ష్మణ్, సచిన్, ద్రావిడ్ మొదలైనవారు తమకు వీలైనప్పుడల్లాదేశవాళిటోర్నిలైన రంజీ,ఇరానీ,దులీప్, సయ్యిద్ ముస్తాక్, మొదలైన టోర్నీలో ఆడుతూ తమ ఆటను మెరుగుపర్చుకొనేవారు. అందుకే వారు లెజెండ్స్‌గా గుర్తింపు పొంది గొప్పక్రికెటర్లుగా పేరు తెచ్చుకున్నారు. కాబట్టి ఈతరం వారు కూడా దేశవాళి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడుతూ, తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని అన్ని పిచ్‌ల పైనా ఆడగలగాలి. టీం ఇండియా విజయాలలో తమవంతు పాత్ర పోషించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## భారత్ బాటలో ఇతర దేశాలు

కెనడా తగాదా వల్ల ఒక ప్రతిష్టంభన ఫామ్ అయిన విషయం తెలిసిందే 1984నాటి ఖలిస్థానీభావజలాలు ఇంకా వెంటాడడం చూడొచ్చు. బహుశా ఈ ఖలిస్థాని భావజాలం పెచ్చరిల్లడానికి కారణంఏదైన భారత్‌పట్ల కెనడా అనుసరిస్తున్న విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. జెస్టిన్ ట్రూడో అనుసరిస్తున్న భావజాలలు రాజకీయ పరమైనవి అని గుర్తించాలి అధికారం కోసమేఅమృత్‌సర్ దేవాలయాన్ని కుటుంబంతో సహా దర్శించుకోవడం గమనించాలి. భారత్ ఇవ్వాళ ఎవరు అవును అన్నా కాదు అన్న పసిఫిక్ తీరంలో ఒక నిర్మాణాత్మక శక్తిగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ భావన ఎవరు కొట్టి వేయలేనిది. భారత్‌తో రుసరుసలాడిన మయన్మార్ మాలదీవులు మళ్ళీ మన బాటలోకి వచ్చిన విషయం విదితమే.

-భారత అవినాష్, జనగామ

## ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రహదారులపై నిత్యం ప్రమాదాలు జరిగి పలువురు చనిపోతున్నారు. అధికమంది గాయాలపాలవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు గోల్డెన్ అవర్ అయిన మొదటి గంటలో వైద్యమందిస్తే ప్రాణాపాయం నుండి తప్పించవచ్చునని, ఇందుకోసం ట్రామాకేర్ కేంద్రాలు దోహదపడతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. వీటి ప్రాముఖ్యాన్ని ప్రభుత్వంగుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఈకేంద్రాలను ఏర్పాటు చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు



**ఇంఫాల్, నవంబరు 18:** మణిపూర్‌లోని జిరిబాం జిల్లాలో నెలకొన్న తీవ్రస్థాయి ఉద్రిక్తతలను చల్లార్చేందుకు కేంద్రం 50 కంపెనీల కేంద్ర సాయుధదళాలను పంపించింది. ప్రస్తుతం ఈశాన్యరాష్ట్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా మారడంతో ఇప్పటికే ఆరుపోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని మళ్లీ అమలుచేసింది. హింసాత్మక ప్రాంతాల్లో మంత్రిత్వశాఖ పంపించిన టీమ్ పరనయటిస్తుందని, పరిస్థితిని క్రోడీకరించి సమగ్ర నివేదిక ఇస్తుందని హోంశాఖ వెల్లడించింది. ముందురోజే కేంద్రహోంమంత్రి అమిత్‌షా తన ఎన్నికలప్రచారపర్యటనను రద్దుచేసుకుని రాజధానిలో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. అదేవిధంగా మరో ఈశాన్యరాష్ట్రంలోని ప్రముఖ పార్టీ మేఘాలయ ముఖ్యమంత్రి నేతృత్వంలో నడుస్తున్న ఎన్పీపీ మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకుం టున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. హిం దూతెగకు చెందిన మైయిటీ జాతికి, క్రైస్తవులుగా ఉన్న కుకీ జాతిమధ్య నడుస్తున్న ఈవైరం గత ఏడాదినుంచే కొనసాగుతోంది. జాతుల ఆధారంగా వారినిసైతం ఎస్టీలుగా పరిగణించేందుకు నిర్ణయించడంతోనే ఈ వివాదం లేచింది. తాజాగా వెల్లువెత్తిన హింస బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులే లక్ష్యంగా సాగింది. నలుగురు ఎమ్మెల్యేలు, ఆరోగ్యమంత్రి సపంరంజన్ ఇంటిపైనా మిలిటెంట్లు దాడులకు దిగారు. గతవారంలోనే ఆరుగురిని కిడ్నాప్‌చేసిన మిలిటెంట్లు చివరికి వారిని హతమార్చడంతో హింస మనరింతగా పెరిగింది. ఆరుగురులో ముగ్గురు మహిళలు, మరోముగ్గురుచిన్నారులు కూడా ఉన్నారు. వీరిని కుకీ మిలిటెంట్లే కిడ్నాప్‌చేసారని, జిర్‌బామ్ జిల్లానుంచి వీరిని తీసుకెళ్లినవారిని ఐదురోజుల తర్వాత పొరుగనే ఉన్న అస్సాంలో హత్యచేసి పడేసినట్లు మణిపూర్‌ప్రభుత్వం ప్రకటించింది. దీనితోమణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వం, నిరసనకారులమధ్య భీకర పోరు సాగుతోంది. ఆదివారం ఒక 21 ఏళ్ల ఒక నిరసనకారుడు కాల్పుల్లో చనిపోయాడు. అయితే ఎవరు ఆతడిపై కాల్పులుజరిపారన్నది తెలియరాలేదు. పోలీస్ కమాండోలు అల్లరిమూకలను చెదరగొట్టేందుకు గాలిలోకి కాల్పులు జరిపారు. ఇదే అదనుగా కొందరు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారని, ఆ కాల్పుల్లోనే 21 ఏళ్ల అతౌంబా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో నిరసనకారుల గ్రూప్ సిఆర్‌పిఎఫ్‌తో తలపడింది. పదిమంది కుకీ మలిటెంట్లు ఈ కాల్పుల్లో చనిపోయారు. ఈమిలిటెంట్లు శవాలు భద్రపరిచిన ఆసుపత్రి చుట్టూ కుకీ తెగ ప్రజలు చుట్టుముట్టి నిరసన తెలిపారు. రవాణాను స్తంభింపచేసారు. చనిపోయిన పదిమంది కూడా గ్రామ వలంటీర్లని వారిని చంపేసారని చెపుతున్నారు. ఇక రాజకీయాలపరంగాచూస్తే మేఘాలయ నేషనల్ పీపుల్స్ పార్టీ బిజెపికి మద్దతు ఉపసంహరించింది. ఈ సంక్షోభం నివారించడంలో పూర్తిగా విఫలం అయిందని అందువల్లనే తాము మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్పీపికి 60 మంది సభ్యులున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపికి 32 మంది ఎన్నిక కావడంతో మద్దతు పెరిగింది.




# ఫాల్కన్-9 రాకెట్ ద్వారా జిశాట్-20ప్రయోగం

## స్పేస్ ఎక్స్‌తో ఇస్రో తొలి వాణిజ్య ఒప్పందం

### ఇక మారుమూల పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 18 ప్రభాత వార్త:** దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద ఉపగ్రహాన్ని రూపొందించింది. 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్-20 ఉపగ్రహం మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి అంతా సిద్ధం చేశారు. స్పేస్ ఎక్స్‌తో ఇస్రోకి వాణిజ్య ప్రయోగమిది. మన బాహుబలి రాకెట్ మార్క్3 నాలుగువేల కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోని భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగి ఉంది. అయితే ఇస్రో తాజాగా రూపొందించిన కమ్యూనికేషన్ శాటిలైట్ జిశాట్-20.. 4,700 కిలోల బరువు ఉండటంతో ఇతర దేశం ప్రైవేటు రాకెట్ ద్వారా ప్రయోగించాల్సి వచ్చింది. ఎలాన్ మస్క్ ప్రైవేటు రాకెట్లు ఇటీవల ప్రపంచంలో ఎన్నో సరికొత్త అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రంగా నిలిచాయి. ఇప్పుడు ఆ సంస్థ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మన ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను ఇతర రాకెట్ ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగించినప్పటికీ స్పేస్ ఎక్స్‌తో ఇది తొలి ప్రయోగంకావడం విశేషం. అంతా సక్రమంగా జరిగితే మంగళవారం ఉదయానికల్లా మన ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యకు చేరి తీపి కబురు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

ఈ ఉపగ్రహంలోని శక్తివంతమైన ఉపకరణాలువిమానాలలో ఇంటర్నెట్ సేవలకు కూడా ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన ఆప్ మాజీ మంత్రి




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆప్ ఎమ్మెల్యే, ఢిల్లీ సర్కారులో రవాణా మంత్రిగా పనిచేసిన కైలాష్ గెహ్లోత్ పార్టీకి రాజీనామాచేసిన మరుసటిరోజే బిజెపిలో చేరిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని సీనియర్ అయిన నాయకుడు దారిమార్చుకుని కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్‌ఖట్టర్, హర్ష్ మల్హోత్రాల సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. సోమవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమం రెండుపార్టీల్లోను ప్రకంపనలు రేపింది. పార్టీలోచేరిన తర్వాత కైలాష్ మాట్లాడుతూ తనకు ఈ మార్పు అంత సులువైనది కాదని, అన్నాహజారే ఉద్యమం సమయం నుంచి కూడా తాను ఆమ్ ఆద్మీపార్టీతో ఉన్నానని, ఢిల్లీ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగాను మంత్రిగా కూడా విరామం లేకుండా పనిచేసానని గెహ్లోత్ అన్నారు. కొందరు చెపుతున్నట్లు ఇదేమీ రాత్రికిరాత్రి తీసుకున్న నిర్ణయం కాదని, ఒత్తిడితో తీసు కోలేదని, అలాంటి నిర్ణయాలకు తాను దూరం అని అన్నారు. అలాగే దర్యాప్తు సంస్థలనుంచి కూడా తనకు ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. 2015నుంచి తాను ఆప్‌లో సభ్యుడినని, ఎమ్మెల్యే ఆ తర్వాత మంత్రిని అయ్యానన్నారు.

ఒత్తిడికి లొంగి తానేమీ ఎప్పుడూ ఏపనికూడా చేయలేదన్నారు. పార్టీ విలువల్లో ఆప్ రాజీ పడిపోయిందని కేజ్రీవాల్‌కు ప్రధాని కావాలన్న అభిలాష పెరిగిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేయడంలేదన్నారు. సిబిఐ, ఇడి వంటి దర్యాప్తు ఏజెన్సీలకు భయ పడి తాను పార్టీ మారినట్లుచేసిన ఆరోపణల్లో కూడా ఎంత మాత్రం వాస్తవంలేదన్నారు. అనేక అంశాలకు సంబంధించి ఆప్ తన ప్రతిష్టనున కోల్పోతున్నదన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం ఈ రాజీనామాపై ఇప్పటివరకూ మౌనం గానే ఉన్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపట్ల ఆయన స్పందించలేదు. సీనియర్ నాయకుడు దుర్గేష్ పాఠక్‌కు మైక్ ఇచ్చేసారు.

పాఠక్ మాట్లాడుతూ కొన్ని నెలలపాటు గెహ్లోత్‌పై దాడిచేసి ప్రశ్నలు వర్షం కురిపించారని, ఈ ఒత్తిడికి తట్టుకోలేకనే పార్టీ మారాడని స్పష్టంచేసారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడునెలల గడువు మాత్రమే ఉన్న తరుణంలో గెహ్లోత్ రాజీనామా ఇపుడు ఆప్ రాజకీయాల్లో చర్చకు తావిచ్చింది. అదేవిధంగా బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే మీనా కూడా రాజీ నామాచేసి ఆప్‌లో చేరడం కొంత ఊరటనిచ్చే అంశం.

# సీనియర్ల ర్యాగింగ్‌కు వైద్యవిద్యార్థి మృతి

## గుజరాత్‌లో దారుణఘటన

**న్యూఢిల్లీ, నవంబరు 18:** గుజరాత్‌కేంద్రంగా కొన సాగుతున్నవైద్యకళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థి రాగింగ్‌కు గురయి స్పృహతప్పి చికిత్స పొందుతూ చనిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అనిల్‌మెథానియా అనే విద్యార్థి ధర్పూర్‌పటాన్‌లోని వైద్యకళాశాలలో చేరాడు. జిఎంఇఆర్ఎస్ మెడికల్‌కళాశాలలో చేరినట్లు ఆతడి తల్లితండ్రులు తెలిపారు. మూడో సంవత్సరం విద్యార్థులు, హాస్టల్‌లో మూడు గంటల పాటు నిల్చుండబెట్టి వేధింపులకు గురిచేసినట్లు తేలింది. పరిచయం, లేదా ఇంట్రోపేరిట ఇటీవలికాలంలో రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో సీనియర్లు ర్యాగింగ్ తీవ్ర అయిందని ఫ్రెషర్లను పదేపదే వేధిస్తున్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు గంటలపాటు అలాగే నిలుచోవడంతో 18ఏళ్ల అనిల్ స్పృహ తప్పి పడిపోయాడు. ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు వాంగ్మూలమిస్తూ తనను మూడు గంటలపాటు నిల్చోబెట్టారని చెప్పాడు. వెనువెంటనే ఆసుపత్రిలోనే చనిపోయినట్లు తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం పంపించామని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అనిల్ సోదరుడు ధర్మేంద్ర మాట్లాడుతూ కుటుంబం గుజరాత్‌లోని సురేంద్రనగర్‌జిల్లాలో ఉంటున్నదని, పటాన్‌కు 150 కిలోమీటర్లదూరం అని కాలేజినుంచి ఫోన్‌కాల్ వచ్చినవెంటనే తాము అక్కడకు వెళ్లామని, మూడో సంవత్సరం సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లనే ఇలా జరిగిందని వాపోయాడు. విద్యార్థి స్పృహతప్పినట్లు తెలియగానే తాము ఆతడిని ఆసుపత్రిలో చేర్చామని పరిస్థితి విషమించి చనిపోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చామని కఠిన చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. సీనియర్ పోలీస్ అధికారి కెకె పాండ్య మాట్లాడుతూ విద్యార్థి తండ్రి ఒక ఫిర్యాదుచేసారని ప్రమావశాత్తూ మృతికింద కేసు నమోదు చేసామన్నారు. పోస్టుమార్టం నివేదికరాగానే విచారణ వేగవంతంచేసి నివేదిక ఇస్తామన్నారు. పూర్తి వివరాలు అందగానే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. అలాగే కళాశాలనుంచి కూడా సమగ్ర సమాచారం రాబడుతున్నట్లు తెలిపారు. కాగా ర్యాగింగ్‌కు సంబంధించి 15 మంది విద్యార్థుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఓపక్క యుజిసి, ఉన్నతవిద్యాశాఖలు కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిషేధించినప్పటికీ అన్ని రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో కొనసాగుతూనే ఉండటం గమనార్హం.



# పెళ్లికొడుకు కోసం 3 గంటలు నిలిచిన ఎక్స్‌ప్రెస్ ట్రైన్




**గువాహతి, నవంబరు 18:** పెళ్లికొడుకు కోసం బస్సులు ఆపిన సంఘటనలు కోకొల్లలుగా చూసాం.కానీ ఒక రైలును గంటలకొద్దీ నిలిపి ఉంచడం బహుశా దేశ చరిత్రలోనే ఇదే మొదటిసారి అని చెప్పాలి. పశ్చిమబెంగాల్‌లో ఈ అరుదైన సంఘటన జరిగింది. ముంబయికి చెందిన చంద్రశేఖర్ వాఘ్ అనే యువకుడి వివాహం అస్సాంలోని గువాహతి అమ్మాయితో నిశ్చయించారు. చంద్రశేఖర్ ఈనెల 14న 34 మంది కుటుంబసభ్యులతో కలిసిముంబలో బయలుదేరి 15న హౌరా చేరుకుని అక్కడినుంచి గువాహతి వెళ్లేందుకు రైలు టికెట్లు బుక్ చేసుకున్నారు. అక్కడివరకూ బాగానే ఉన్నా ఆ తర్వాతనే అసలు సమస్య మొదలైంది. వారు ఎక్కిన గీతాంజలి ఎక్స్‌ప్రెస్ మూడున్నర గంటలు ఆలశ్యం అయింది. ఇంత లేటుగా వెళితే హౌరాలో వారు ఎక్కాల్సిన సరైఘాట్ ఎక్స్‌ప్రెస్ అందుకోలేమని అదే జరిగితే సమయానికి గువాహతి చేరుకోలేమని భావించినచంద్రశేఖర్ వెంటనే అత్యవసర సాయం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేశాఖను ట్యాగ్‌చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు. చంద్రశేఖర్‌కు కలిగిన అసౌకర్యానికి స్పందించిన రైల్వేశాఖ గీతాంజలి ఎక్స్‌ప్రెస్ వచ్చేవరకూ హైరాలో సరైఘాట్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి ఉంచాలని రైల్వేఅధికారులను ఆదేశించింది. చంద్రశేఖర్ బృందం హౌరా చేరుకున్నాక సరైఘాట్‌ఎక్స్‌ప్రెస్ కదిలింది. తన పెళ్లికి సమయానికిచేరుకునేలా సహకరించినందుకు రైల్వేశాఖకు, అధికారులకు చంద్రశేఖర్ థ్యాంక్స్ చెప్పాడు. అయితే 30 మందికోసం వందలమిదిని వేచిచూసేలా చేసిన రైల్వేపై ప్రయాణీకులు నెటిజన్లు మండిపడుతున్నారు. ఒకరైలు ఆలస్యమైందని ఇంకో రైలును ఎక్కువ గంటలు ఆలస్యంగా నడపడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గీతాంజలి ఎక్స్‌ప్రెస్ విషయంలో సమయపాలన పాటించడంలో విఫలం అయి ఈ రకంగా క్రెడిట్ తీసుకుంటున్నారంటూ నెటిజన్లు మండిపడ్డారు.

# రాజభవనంలో దొంగలు పడ్డారు!



## ప్రిన్స్‌చార్లెస్ దంపతుల విండ్సర్ ప్యాలెస్ నుంచి ట్రక్కు, బైక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

**లండన్, నవంబరు 18:** బ్రిటన్‌రాజు కింగ్ ఛార్లెస్ నివాసంలో దొంగలు పడ్డారు. ఒక ట్రక్కు, మరో క్వాడ్‌బైకు (నాలుగు చక్రాల బైకు)ను ఎత్తుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్యాలెస్‌లో చోరీజరగడం కలకలం రేపింది. భద్రతా వైఫల్యంపై అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అక్టోబరులో జరిగిన ఈ చోరీకి సంబంధించినవివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం ప్రిన్స్ ఛార్లెస్ దంపతులు వారంలో రెండురోజులు విండ్సర్ ప్యాలెస్‌లో గడుపుతుంటారు. ఈ భవనానికిజస్ట్ ఐదు నిమిషాల నడకదూరంలోయువరాజు ప్రిన్స్ విలియమ్స్ దంపతుల నివాసం అడిలైడ్ కాటేజి ఉంది. ఈ క్రమంలోనే అక్టోబరు 13న విండ్సర్ క్యాజిల్‌లో దొంగతనం జరిగింది. అర్ధరాత్రి ప్రాంతంలో ఇద్దరు దొంగలు ఫెన్సింగ్‌దూకి విండ్సర్ క్యాజిల్ ఎస్టేట్‌లోకి ప్రవేశించారు. నేరుగా సెక్యూరిటీజోన్‌లోని ఓ ఫామ్ వద్దకు వెళ్లి అక్కడున్న ట్రక్కును, బైక్‌ను ఎత్తుకెళ్లారు. ట్రక్కుతోగేటును ఢీకొట్టి పారిపోయారు. ఆ సమయంలో రాజదంపతులు క్యాజిల్‌లో లేరని తెలుస్తోంది. అయినా కూడా తరచూ రాజ దంపతులు వచ్చిపోయే భవనం కావడంతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. రాత్రిపగలు తేడా లేకుండా సిబ్బంది పహారా కాస్తుంటారు. ఎస్టేట్‌లో సెక్యూరిటీ అలారం కూడా ఉంటుంది. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే అలారం మోగుతుంది. ఇంతభద్రత ఉన్నప్పటికీ దొంగతనం జరగడంపై అధికారుల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. దొంగలు ట్రక్కును తీసుకెళుతుంటే అలారం ఎందుకు మోగలేదు. దొంగలు ఫెన్సింగ్ దూకినా సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై భద్రతా సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు సమాచారం.



# 110 మందిలో 99 మందిని తొలగించిన సిఇఒ

**వాషింగ్టన్, నవంబరు 18:** అమెరికాలోని ఒక కంపెనీ బాస్ తన ఉద్యోగుల్లో 99మందిని తొలగించాడు. తాను ఏర్పాటుచేసిన సమావేశానికి రాకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సిఇఒ ఏకంగా 99 మందికి తొలగింపు లేఖలు పంపించాడు. కంపెనీలో పనిచేస్తున్నదే 110 మంది కాగా అందులో 99 మందిని తొలగించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన గతనెల 13న చోటుచేసుకోగా అదే కంపెనీలో పనిచేస్తున్న ఓ తాత్కాలిక ఉద్యోగి సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోప్రముఖ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ రెడ్డిట్ పోస్టుప్రకారం ఓ మ్యూజిక్ కంపెనీ సిఇఒ బాల్డ్విన్ అక్టోబరు 13న తన ఉద్యోగులతో మీటింగ్‌పెట్టాడు. దీనిపై కంపెనీలోని మొత్తం 110 మంది ఉద్యోగులకు సమాచారం ఇచ్చాడు. అయితే మీటింగ్‌కు కేవలం 11 మంది మాత్రమే రావడంతో ఆగ్రహానికిగురైన బాల్డ్విన్ మీటింగ్‌కు రానివాళ్లందరినీ ఉద్యోగంలోనుంచి తీసేసాడు. ఉద్యోగులకు ఒక సందేశం ఇస్తూ ఈరోజు ఉదయం మీటింగ్‌కు రానివారిని ఉద్యోగంలోనుంచి తీసేస్తున్నానంటూ అధికారికంగా ప్రకటించాడు. మీటింగ్‌కు రాని 99 మంది ఉద్యోగులు వెంటనే తమ దగ్గర ఉన్న కంపెనీ వస్తువులను అప్పగించి అన్ని అకౌంట్లనుంచి లాగౌట్ కావాలనిచ ఎప్పాడు ఆ తర్వాత క్షణం కూడా ఆఫీసులో ఉండకూడదని వారంతా బయటకు వెళ్లిపోవాలని ఆదేశించాడు. సిఇఒ బాల్డ్విన్ పెట్టిన ఈ సందేశం ఓ తాత్కాలిక ఉద్యోగి స్క్రీన్‌షాట్ తీసి రెడ్డిట్‌లో పోస్టుసాడు. ఈ పోస్ట్‌కాస్తా వైరల్ కావడంతో సదరు కంపెనీ బాస్‌తీరు అమెరికాలో తీవ్ర విమర్శల పాలయింది.

# బిజెపి ఎంపి విందులో గందరగోళం..

## మటన్ వార్ అంటూ విమర్శించిన సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్



**లక్నో, నవంబరు 18:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఇటీవల బిజెపి ఎంపి ఇచ్చిన విందులో గందరగోళపరిస్థితులు చోటుచేసుకున్నాయి. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడమే అందుకు కారణమైంది. ఇది కాస్త రాజకీయంగా విమర్శలకు దారితీసింది. వివిధ రకాల యుద్ధాలను చూశానని, కానీ ఈ మటన్ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. మీర్జాపుర్ లోని తన ఆఫీస్‌లో బిజెపి ఎంపి వినోద్‌కుమార్ బింద్ ఇటీవల విందు ఇచ్చారు. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరైతే ఏకంగా వడ్డించేవారిపై చేయి కూడా చేసుకున్నారు. తర్వాత కొందరు బిజెపి నేతలు జోక్యంతో ఆ గొడవ సద్దుమణిగింది. దీనిపై ఎంపి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కానీ వినోద్ కుమార్ కార్యాలయానికి చెందిన వ్యక్తి ఒకరు మాట్లాడుతూ ఇదంతా మద్యం తాగిన కొందరు వ్యక్తులు చేసిన హంగామా అని అన్నారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో అఖిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. మీ నియోజకవర్గంలో ఎన్నో ఘటనలు వెలుగుచూశాయి. కానీ మటన్ వార్ కూడా జరిగిందని నాకు తెలియనేలేదు. నేను ఎన్నో యుద్ధాలను చూశానుకానీ ఈ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుంది అని సెటైర్లు వేశారు. వినోద్‌కుమార్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, సార్వత్రిక ఎన్నికల్లో ఎంపిగా విజయం సాధించడంతో మీర్జాపూర్‌లోని మజావాన్ అసెంబ్లీస్థానం ఖాళీ అయింది. దాంతో నవంబర్ 20న అక్కడ ఉప ఎన్నిక జరగనుంది. ఆ స్థానంలో విజయం కోసం సమాజ్‌వాది పార్టీ, బిజెపి మధ్య పోటీ నెలకొంది.

# అదానీ కోసమే మోడీ ఏక్‌హైతో సేఫ్‌హై..

## రాహుల్ గాంధీ విమర్శలు




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం కేవలం ఆయన వ్యాపారమిత్రుల కోసమేనని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలతో ధ్వజమెత్తారు. మహారాష్ట్రప్రయోజనాలకంటే ఆయన మిత్రుడు బిజినెస్ టైకూన్‌గౌతమ్ ఆదాని ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని అన్నారు. ఈనెల 20వ తేదీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మీడియాతో మాట్లాడిన రాహుల్ తన వాదనకు బలం చేకూర్చే రెండు పోస్టర్లను ప్రదర్శించారు. మొదటి ఫోటోలో ప్రధానిమోడీ ఆదాని ఉన్నారు. దానిపై ఏక్‌హైతో సేఫ్ హై అనే క్యాప్షన్ ఉంది. ఒకరితో ఒకరు కలిసి ఉన్నంతవరకూ వారిద్దరూ సేఫ్‌గా ఉంటారని రాహుల్ ఈఫోటోపై వ్యాఖ్యలు చేసారు. రెండో ఫోటోలో ఆదాని గ్రూప్ వివాదాస్పద ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించింది. సురక్షితంగా ఉండటం అంటే ముంబై సంపదకు సంబంధించిన విషయమని బిజెపి సారథ్యంలోని ప్రభుత్వం మద్దతుతో ఆ సంపదను ఆదాని టార్గెట్ చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయ యంత్రాంగం యావత్తు ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు అసంబద్ధమైన రీతిలో ఒక వ్యక్తికే ప్రయోజనంచేకూర్చిపెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని టెండర్ల విధానంతో తాము ఏకీభవించడంలేదని దేశంలోని అన్ని నౌకాశ్రయాలు విమానాశ్రయలు దేశసంపద ఒకే వ్యక్తికి కట్టబడెతున్నారని రాహుల్ విమర్శించారు. ఎంవిఎ కూటమి అధికారంలోకి రాగానే ధారావి ప్రాజెక్టు టెండర్‌ను రద్దుచేస్తామని థాకరే చేసిన హామీకి కట్టుబడి ఉంటామన్నారు.

# మా తప్పులను కొందరు ఉపయోగించుకున్నారు

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో




**ఒట్టావో, నవంబరు 18:** కెనడా వలసల నియంత్రణ విధానంలో సహేతుకతను ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. ఈ మేరకు 7 నిమిషాల విడియోను విడుదల చేశారు. కొందరు దుర్మార్గులు వ్యవస్థలోని లోపాలను వాడుకొని ప్రజలను దోచుకుంటున్నారని ట్రూడక్ష ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమాయ కులైన వలసదారులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డిప్లొమాలు పూర్తి చేయిస్తామని, పౌరసత్వం తేలిగ్గా లభిస్తుందని ఆశలు చూపి మోసం చేస్తున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కరిం చడానికే సరికొత్త పాలసీని తీసుకొచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న మూడేళ్లలో తాత్కాలిక, శాశ్వత నివాసాల కోసం వచ్చే వారి సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. కొవిడ్ తర్వాత ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు వలస విధానంలో చేసిన మార్పులను ఫేక్ కాలేజీలు, భారీ కార్పొరేషన్లు తమ లాభాల కోసం దానిని దుర్వినియోగం చేశా యన్నారు. 'ఇక తాత్కాలిక ఉద్యోగులు కూడా మా శ్రామికశక్తిలో భాగమయ్యారు. దీంతో మేము ఇమ్మిగ్రేషన్‌ను ప్లాన్ చేసేవేళ వారిని చేర్చకపోవడం తప్పుతుంది. డిమాండ్ ఆధారం గానే మా వలస విధానం ఉంటుంది. ప్రస్తుత మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకుని దీనిని సమతౌల్యంగా ఉండేట్లు చూసుకోవాలి. చాలా సంస్థలు, పరిశ్రమలు వలస కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. కానీ, ఇక్కడి హౌసింగ్, ఆరోగ్య సౌకర్యాలు, సోషల్ సర్వీస్ అంతే వేగంగా విస్తరించడం లేదు. వలస విధానంలో తాజా మార్పులతో ఇక్కడి కమ్యూనిటీలు లక్షలకొద్దీ ఇళ్లు నిర్మించి సిద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది' అని ట్రూడో వివరించారు.

# అత్యధికంగా అణ్వస్త్రాలను సిద్ధం చేయండి

## ఉత్తర కొరియా నియంత కిమ్ ఆదేశాలు



**ప్యాంగ్యాన్, నవంబరు 18:** అపరిమిత సంఖ్యలో అణ్వాయుధాలను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ తన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమెరికాను అడ్డుకునేందుకు ఈ వ్యూహాన్ని అనుసరించాలని సూచించినట్లు తెలుస్తోంది. అమెరికాలో ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి కిమ్ మరింత దూకుడు పెంచారు. ఇటీవల తన అధికారులతో ఉత్తరకొరియా అధినేత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతో కలిసి అమెరికా అణ్వస్త్ర వ్యూహాలకు పదును పెట్టాడాన్ని ఖండించారు. జపాన్‌తో కలిసి ఆసినా నాటో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలను ఆయన తప్పుపట్టారు.

మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు వాషింగ్టన్ సహకరించాన్ని ఆయన విమర్శించారు. మాస్కోపై ఉక్రెయిన్‌ను పశ్చిమదేశాలు పావుగా వాడుకొంటున్నాయన్నారు. అమెరికా సైన్యం తన పలుకుబడిని పెంచుకోవడానికి ఈ యుద్ధాన్ని ఆయుధంగా మలుచుకొందని ఆరోపించారు. ఇటీవల కాలంలో కిమ్-పుతిన్ బంధం బలపడింది. సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి తెరతీసేలా ఈ యుద్ధంలో ఇరుదేశాల సేనలు ఉక్రెయిన్‌పై పోరాడుతున్నాయి. కాకపోతే రష్యాకు సహకారంపై ప్రత్యక్షంగా ఇప్పటివరకు కిమ్‌జోంగ్ ఉన్ బహిరంగంగా అంగీకరించలేదు. మరోవైపు దక్షిణ కొరియా, అమెరికాపై దాడి చేయడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను కిమ్ సేనలు వేగంగా పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులను వేగంగా తయారుచేస్తోంది. కిమ్ సాయానికి ప్రతిగా రష్యాకు చెందిన నిపుణులు ఉత్తర కొరియా అణ్వాయుధాల అభివృద్ధి, క్షిపణుల తయారీలో సాయం చేస్తున్నారని ఇటీవల అమెరికా ఎన్ఎస్ఎ జాక్‌సులీవాన్ వ్యాఖ్యానించారు. అంతేకాదు ఉత్తర కొరియా త్వరలోనే న్యూక్లియర్ పరీక్ష నిర్వహించవచ్చని దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థలు రెండు వారాల క్రితం నివేదికలు ఇచ్చాయి. దీనికి తగ్గట్లే తాజాగా కిమ్ ప్రకటన వెలువడంతో కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు మరింత రాజేసినట్టయింది.

# మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యం

## తిరుపతి ఐఐటిలో జాతీయ మానవ హక్కుల కమిషన్



ఐఐటి సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ భట్నాగర్

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యమని సోమవారం తిరుపతి ఐఐటిలోజరిగిన నీతిబోధ్‌క్లబ్, ఎన్ఎస్ఎస్‌టీల జ్ఞానోదయ కార్యక్రమంలో జాతీయ మానవహక్కుల కమిషనర్ తాత్కాలిక చైర్‌పర్సన్ ఎస్.విజయభారతి సాయిని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడులో వెలసిన ఐఐటిలో పలు సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులను చైతన్యపరచే కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సారథ్యంలో నీతిబోధ్‌క్లబ్,నేషనల్ సీర్వీస్‌స్కీమ్ సహకారంతో విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బందికి క్లిష్టమైన చర్చ పై విశిష్ట ఉపన్యాసాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు డైరెక్టర్ సత్యనారాయణ అధ్యక్షత వహించి సమావేశం ప్రాధాన్యతను వివరించారు. ఈసమావేశానికి హాజరైన ఇద్దరు అతిధులను డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ పరిచయం చేసారు. మానవ హక్కులు మహిళల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది.జాతీయమానవ హక్కుల కమిషనర్ చైర్మెన్ విజయభారతి సాయి మాట్లాడుతూ మహిళల హక్కులకు సంబంధించి ప్రభుత్వాలు స్పష్టంగా దిశదేశ నిర్దేశం చేస్తున్నారు. మహిళ ల హక్కులు,ఆహార భద్రత,పౌష్టికాహార హక్కు అనే అంశంపై అంతర్ దృష్టితో కూడిన చర్చను సాగించారు. ఆహార భద్రత విస్తృత ఏజెండా మధ్య అంతర్గత సంబంధాన్ని తెలిపింది. మహిళలు వారి శ్రేయస్సు సాధికారితకు ప్రాథమిక వనరులకు సమాన ప్రాప్తిని కలిగి ఉండేలా సమిష్టి కృషి అవసరాన్ని స్పష్టం చేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్విస్టిగేషన్ అజయ్ భట్నాగర్ మాట్లాడుతూ మానవ హక్కులు,మహిళల భద్రత గురించి చర్చించటానికి వేదికపై వచ్చారు. ఆయన మహిళల భద్రత వివిధ కోణాలను చట్టపరమైన ఫ్రేమ్ వర్కుల నుంచి సామాజిక వైఖరుల వరకు మహిళల గౌరవం,హక్కుల సమర్థించటంలో చట్టాన్ని అమలు చేసే పాత్రను పరిశోధించారు.సమాజంలో మహిళల భద్రతను పెంపొందించటానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖాముఖి నిర్వహించారు. సమావేశంలో డైరెక్టర్ ప్రొఫోసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి ప్రారంభం నుంచి సామాజిక బాధ్యతగా విద్యార్థులకు అవగాహన కల్పించుటకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులతో సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సామాజిక స్పృహ బాధ్యతతో కూడిన వాతావరణాన్ని పెంపొందించటంలో నిబద్ధతతో నిర్వహిస్తున్నామనటానికి ఇలాంటి కార్యక్రమాలేనిదర్శనం అన్నారు.నేటి సామాజిక రంగంలో బహుముఖ సవాళ్ళను పరిష్కరించటంలో ఐఐటి తమ వంతు భాధ్యతను అంకిత భావంతో నిర్వహిస్తున్నామని వివరించారు.ప్రముఖుల ప్రసంగాలే కాకుండా చర్చలు, పరిష్కారాలకు అవకాశం వస్తుందన్నారు.నేడు సమాజంలో మహిళల హక్కులకు సంబంధించి అవగాహన కొరవడిందన్నారు. ఎన్నో అంశాలను నేటి సమావేశంలో చర్చకు రావటం విద్యార్థులకు దీనిపై అవగాహన కల్గటం గమనించదగ్గ విషయం అన్నారు.అతిథులుగా వచ్చిన వారు ఐఐటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు.విద్యార్థులకు కేవలం విద్యే కాకుండా సమాజిక పరంగా విద్యార్థులకు అవగాహన కల్పించటం ప్రధాన లక్ష్యంగా డైరెక్టర్ వివరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రమాణస్వీకారం

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి యువత సామాజిక స్పృహ కలిగి ఉండటంతోపాటు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ గా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వేలాది మంది అభిమానుల మధ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మా తండ్రి కొమ్మారెడ్డి దుర్గా ప్రసాద్ క్రమశిక్షణతో నన్ను పెంచారన్నారు. చిన్నప్పటి నుంచే పుస్తక పఠనం, పత్రికలు చదవటం పై గురించే కాకుండా దేశ, విదేశాల్లో జరిగే వర్తమాన విషయాలు మాకు చెప్పేవారన్నారు. స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు పై అభిమానంతో కుటుంబంలో అందరం పనిచేసామన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి పోలింగ్ ఏజెంట్ వరకు వివిధ స్థాయిల్లో నేను పనిచేసానన్నారు. నేటి యువతలో ఫైర్ అనేది లేకుండా పోతుందని, సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించడంతోపాటు ఎదురొడ్డి పోరాడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2012 లో ప్రారంభించిన పాదయాత్ర తో నా రాజకీయ జీవితం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన నెల నుంచే రాష్ట్రాన్ని లూటీ చేయడం ప్రారంభించిందని, ప్రజలను ఇబ్బందికి గురిచేయడంతో నా గళం వినిపించానన్నారు. నేను ఎప్పుడూ నిరాధారంగా, అసత్య ఆరోపణలతో మాట్లాడలేదని, వాస్తవాలను చూపిస్తూ ఘాటుగానే మాట్లాడానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాస్తవాలను మాట్లాడాలని ఎప్పుడూ చెపుతారన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలోనే ముందుకు వెళ్లుతున్నామన్నారు. రాజకీయాల్లో ఎవరైనా రాణించగల్గుతారని, చదువుకున్న వారు కొద్దిమంది అయినా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 సంవత్సరాల నుంచి నన్ను నేను నిరూపించుకునేందుకు కృషి చేస్తున్నానన్నారు. స్వయం కృషితో అందరి సహకారంతో ఈ స్థాయికి వచ్చానన్నారు. చెత్త నుంచి సంపద తయారీతోపాటు విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజులపాటు ఏదైనా గ్రామంలో చెత్త తీయడం మానేస్తే ఆ గ్రామంలో ఉండలేమన్నారు. అలాంటి చెత్తపై పన్ను వేసారన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వచ్చేలా కృషి చేస్తానన్నారు. రాజకీయ క్రీడా మైదానంలో మొన్నటి వరకు చెత్తను క్లీన్ చేశానని, నేడు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేసే బాధ్యత ముఖ్యమంత్రి నాకు అప్పగించారని, దానికి నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వచ్చే అక్టోబర్ 2, గాంధీ జయంతి నాటికి దేశంలోనే రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రలో నెంబర్ 1 గా చేస్తానన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ గా పట్టాభి పని చేయడం ఆనందంగా ఉందన్నారు.

## ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం కొనసాగిస్తాం: మంత్రి ఎన్ఎండీ ఫరూక్

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇమామ్‌ల, మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో ఈ మేరకు ఆయన వెల్లడించారు. పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం తెదేపా ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తుచేశారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తే ఇచ్చే ఆర్థిక సాయాన్ని కొనసాగిస్తామన్నారు. గతంలో యాత్రకు వెళ్లి వచ్చినవారికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికే రూ.లక్ష అందజేస్తామని ఫరూక్ తెలిపారు.

# వ్యవసాయం కోసం వినియోగించే మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు

## మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగ సంస్థలపై సుమారు రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పీపీఏ ల రద్దు అంశం చాలా వివాదాస్పదం అయినట్లు మంత్రి పేర్కొన్నారు. కేవలం పీపీఏ ల రద్దు కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయినట్లు పేర్కొన్నారు. నాడు జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం స్వయంగా లేఖ రాసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ప్రతీ ఏడాది వినియోగదారుల సంఖ్య 5 నుంచి 6 శాతం పెరుగుతున్నా కానీ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క మెగా వాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేసిన పాపన పోలేదని విమర్శించారు. విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పాలసీ తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీ తీసుకొచ్చిన పాలసీ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు క్రమంగా వస్తున్నాయని అన్నారు.గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టం లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (రెండో సవరణ), 2024 బిల్లు తీసుకువస్తున్నాట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ సవరణ వల్ల వినియోగదారులపై కొత్తగా అదనపు భారం గానీ, విద్యుత్ సుంకం కానీ విధించడం లేదని స్పష్టం చేశారు.

# నాట్యంలో 10 ప్రపంచ రికార్డులు సాధించిన బెజవాడ సిస్టర్స్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఇద్దరు చిన్నారులు నృత్యంలో అతి చిన్నతనంలో అత్యంత ప్రతిభను కన్పరుస్తున్నాయి.రాష్ట్రీయ,జాతీయ స్థాయిలో వీరు నృత్య ప్రదర్శనలు చేస్తూ ముఖ్యంగా కూచిపూడి నృత్యాభినంతో ప్రేక్షకులను తన్మయానికి లోను చేస్తున్నారు.నాట్యం సర్వజీవన వేదం. సమాజాన్ని,ప్రకృతిని తనలో అంతర్జీనంశాలుగా నర్తనం నిభికృతం చేస్తోంది.చిరు ప్రాయంలోనే నాట్యం.అందున కూచిపూడి,ఆంధ్ర నాట్యాలు సృజనకు పదను పెడతాయి.ఆ నాట్యాన్ని నమ్ముకున్న,ప్రేమిస్తున్నా ఇద్దరు చిన్నారులు హావభావాలతో అందర్ని తవ నృత్యంతో మంత్రముగ్ధుల్ని చేస్తున్నారు హేమ వైష్ణవి, మహిమ. వీరు విజయవాడకు చెందిన రాంప్రసాద్‌కనకదుర్గ దంపతుల కుమార్తెలు.హేమ వైష్ణవి ఎనిమిదోవ తరగతి, మహిమ ఆరోవ తరగతి చదువుతున్నారు. కరోనా సమయంలో ఖాళీగా ఉండటం ఎందుకని కూచిపూడి నృత్యం నేర్చుకోవాలని భావించారు ఈ అక్కాచెల్లెళ్లు. ఈ విషయాన్ని తల్లికి చెప్పారు. పిల్లల ఇష్ట ప్రకారం ఆన్ లైన్ లో నృత్యంలో శిక్షణ ఇప్పించారు. అలా దాదాపు నాలుగు సంవత్సారాలుగా గురువురాలు అనూషానాయుడు దగ్గర తర్ఫీదు పొందుతున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వందకు పైగా ప్రదర్శనలు చేశారు. హావభావాలు, మనసు దోచే నృత్య భంగిమలతో ఆహుతులను అలరించి ప్రముఖుల చేత ప్రశంసలు అందుకున్నారు.

## 30 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు డెలివరి

### మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో దీపం 2 పథకం కింద ఇప్పటికే 30 లక్షల గ్యాస్‌సిలండర్లు పంపిణీ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శాసనమండలి సమావేశాల్లో బొత్స సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సూపర్‌సిక్స్ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అక్టోబర్ 31న ప్రారంభించిన దీపం2 పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నేటికి 40లక్షల మంది గ్యాస్ బుకింగ్ చేసుకున్నారని, వారిలో 30 లక్షల మందికి పంపిణీ చేశామన్నారు. లబ్దిదారుల జీవితాల్లో దీపం2 ద్వారా కూటమి ప్రభుత్వం వెలుగులు నింపాలని చూస్తున్నారన్నారు. కానీ, కొందరు అపోహలు ద్వారా ప్రజల జీవితాల్లో అంధకారంలో మగ్గేలా చేసే విషప్రచారాలను నమ్మవద్దన్నారు. రాష్ట్రంలోని 55 లక్షల మంది కార్డుదారులకు అర్హత వుండేలా రూపొందించిన ఈ పథకం కోసం ప్రభుత్వం రు.2,684 కోట్లు కేటాయించగా ఇప్పటికే రు.894 కోట్లు పెట్రోలియం సంస్థలకందించామన్నారు. ఈ అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31 వరకు ఈ సిలిండర్‌కు ముందుగా డబ్బు చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరి ఇస్తున్నారన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం హోంగార్డులను ఎస్‌పికి సరెండర్

## సంస్కరణలు అమలు పరచని సిబ్బందిపై సస్పెన్షన్ కొరడా!

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శక పాలనకు అధికారులు, పాలకులు కొన్ని సంస్కరణలు చేపడుతున్నారు. గతంలో పని చేసిన ఆర్‌జెసి కొన్ని సంస్కరణలు అమలు చేసారు.ఆ విధానాలను అమలు చేయని వారిపై ప్రస్తుత ఇఓ టి.బాపిరెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.ప్రస్తుత ఇఓ బాపిరెడ్డి ఆలయంలో దళారులను ఆటకట్టించుటకు సిబ్బందికి దళారుల మధ్య సమాచారాన్ని కట్ చేయటానికి ఆలయంలో సెల్ ఫోన్లను నిషేధించారు. సిబ్బంది, అర్చకులు,సెక్యూరిటి హోంగార్డులు ఆలయ అధికారుల నిర్ణయాన్ని తిరస్కరించారు. నిబంధనలను అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్లను నిషేధించినా ఖాతరు చేయక సెల్ ఫోన్లు వాడుతున్న సెక్యూరిటి సిబ్బంది కె.సుబ్బయ్య, వి.సుబ్రమణ్యం, రాధా, టి.జికృష్ణమూర్తిలను ఇంటికి పంపారు. అలాగే అటెండర్ మునిరాజను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలను అధికారులు అమలు చేస్తుంటే కొందరు సిబ్బంది లేక్కలేని తనంతో వ్యవహారించటంతో ఇఓ ఆగ్రహానికి గురయ్యారు. దాంతో సోమవారం రద్దీ సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు డుమ్మా కొట్టారు. కార్తీక మాసం మూడో సోమవారం ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది.అయితే బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన హోంగార్డులు అధికారులకు సమాచారం ఇవ్వక అనధికారికంగా విధులకు డుమ్మా కొట్టారు.దాంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహారించిన హోం గార్డులు మహేంద్ర, పెరుమాళ్, కుమార్‌లను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శకత పాలన కోసం కొన్ని సంస్కరణలు అమలు చేస్తున్నామని ఇఓ బాపిరెడ్డి అన్నారు. అయితే సంస్కరణలకు సహాకరించని ఉద్యోగులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఇప్పటికే సెక్యూరిటి, హోంగార్డులపై చర్యలు తీసుకున్నామని ఉద్యోగులు ఎవరైనా దళారులతో మిలాఖత్ అయితే వేటు తప్పదని ఇఓ స్పష్టం చేసారు. ఆలయాలు నీతి నిజాయితికి నిలయాలుగా ఉండాలని అందుకు పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు ఇంకొన్ని ప్రత్యేక రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** శబరిమల అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి ఇంకొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్-కొట్టాయం-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి కొట్టయం వెళ్లే నంబరు 07135 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్(నేటి) ఈ నెల 19,26వ తేదీల్లో మంగళవారాల్లో మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి బుధవారం సాయంత్రం 4.10గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి హైదరాబాద్ వెళ్లే నంబరు 07136 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో సాయంత్రం 6.10గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళుమార్గమధ్యబేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం,యాద్గిర్,క్రిష్ణా,రాయచూరు,మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు,గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూర్,పాల్ఘాట్,అలువ,ఎర్నాకులంలలో నిలుస్తాయి. మచిలీపట్నం నుంచి కొల్లం వెళ్లే నంబరు 07145 ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3.15గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి మంగళవారం రాత్రి 9.20గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి మచిలీపట్నం వెళ్లే నంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 7గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో పేదన, గుడివాడ, విజయవాడ, న్యూ గుంటూరు,తెనాలి,బాపట్ల,చీరాల,ఒంగోలు,సింగరాయకొండ,కావలి,నెల్లూరు,గూడూరు,రేణిగుంట,కాట్పాడి,జోలార్ పేట్,సేలం, ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల,చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. కాచిగూడ-కొట్టయాం ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నంబరు 07131 ప్రత్యేక రైలు ఈ నెల 24వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 12.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6.30గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07132ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీన సోమవారం రాత్రి 8.50గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 1గంటకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమధ్యలో మాల్కాజ్‌గిరి,చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి,పిడుగురాళ్ల,సత్తెనపల్లి,గుంటూరు,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు,రేణిగుంట, కాట్పాడి,జోలార్ పేట్,సేలం,ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్ స్టేషన్లలో నిలుస్తాయి.


# మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంతో ఎన్డీఏ కూటమికి జోష్


**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి ఎన్డీఏ కూటమి తరఫున ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ క్రేజ్ బీజేపీ కూటమికి ఊపు నిచ్చింది ఆయన రెండ్రోజుల ఎన్నికల పర్యటన బీజేపీ కూటమికి భారీగా ప్రయోజనం చేకూర్చనున్నది.పవన్ కల్యాణ్ మహారాష్ట్ర ఎన్డీఏ అనుకూల ప్రచారంపై జనసేన ఏపీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది..పవన్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంలో జనసేన ఈ సమాచారం వెల్లడించింది. బీజేపీని కలుపుకొని కూటమిగా ఏర్పడిన టీడీపీ, జనసేన.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టాప్ లేపిన సంగతి ఇప్పటికే అందరికీ తెలిసిందే. అద్భుతమైన మెజారిటీతో సర్కార్ ఏర్పాటు చేసింది. పొత్తులో ఉన్న పార్టీలుగా.. ఒకరికి ఒకరం సహకారం అందించుకోవాలి అన్నట్లుగా.. బీజేపీ పెద్దల అభ్యర్థనను గౌరవించిన పవన్ కల్యాణ్ మహారాష్ట్రలోని తెలుగు ప్రాంతాల్లో రెండ్రోజులపాటు ప్రచారం చేశారు.మరట్వాడా, విదర్భ, పశ్చిమ రీజియన్లలో జనసునామి..:మహారాష్ట్రలో రెండురోజుల పాటు.. 5 సభలు, 2 రోడ్‌షోలలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మరట్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర రీజియన్లలోఎన్డీఏ మహాయుతి



అభ్యర్థుల తరఫున ఆయన ప్రచారం చేశారు. 16న నాందేడ్ జిల్లా డెగ్లూర్ నియోజకవర్గం బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్.. తర్వాత అదే జిల్లాలోని భోకర్ నియోజకవర్గంలో.. ఆ తర్వాత లాతూర్‌లో జరిగే మరో బహిరంగ సభకు హాజరయ్యారు. అదే రోజు రాత్రి షోలాపూర్ సిటీలో రోడ్‌షోలో పాల్గొన్నారు. 17న విదర్భ ప్రాంతం, చంద్రపూర్ జిల్లాలోని బల్లార్‌పూర్‌లో బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పుణె కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో రోడ్ షోలో.. అక్కడి నుంచి కస్బాపేట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు.మిన్నంటిన తెలుగు ప్రజల ఆదరణ: మహారాష్ట్రలో తెలుగు ప్రజలతో పాటు మరాఠీలు పవన్ కల్యాణ్ పర్యటనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహాయుతి కూటమి ఫ్లెక్సీల్లో ఆంధ్రా డిప్యూటీ సీఎం, జనసేనాని ఫోటోలకు ప్రాధాన్యతనిచ్చి వాడుకున్నారు. సభల్లో పవన్ ప్రసంగాన్ని ఆసాంతం శ్రద్ధగా ఆలకించారు. గతంలోనూ కర్ణాటకలో బీజేపీ కోసం పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. వారు పర్యటించిన ప్రాంతాల్లో తెలుగు వాళ్లు ఎక్కువగా ఉన్నారు. పైగా పవన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో పవన్ సభలతో అక్కడ ఓట్లు మరింతగా పెరిగే అవకాశాలు తప్పకుండా ఉంటాయి. గతంలో తెలంగాణలోనూ ఎన్డీఏకు అనుకూలంగా పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఆకట్టుకున్న ఖిపవన్‌ఖి ప్రసంగాలు:"నేను నా పిల్లలు ఇద్దరితో మరాఠీలో మాట్లాడుతాను. భాష మీద గౌరవంతో నేర్చుకున్నాను. విదేశీ భాషలు నేర్చుకునే మనం, మన సరిహద్దు రాష్ట్రాల భాషలు నేర్చుకోవాలి కదా. కనీసం 5 ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలి. మన భాష, సంస్కృతిని నేర్చుకోవాలి" అని పవన్ కల్యాణ్ చెప్పారు."నేను ఆంధ్రలో మార్పు తీసుకొచ్చి చూపించాను, వైసీపీని ఓడించలేరు అంటే ఓడించి చూపించాను. మీరు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధం కావాలి.

# దుర్గమ్మసేవలో తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ





వెండికిరీటం అందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని సోమవారం తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దర్శించుకున్నారు. అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సోమవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మీగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా ప్రత్యేక బిల్వార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు.5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు అలంకరించడానికి 1300 గ్రాముల బరువైన వెండి కిరీటాన్ని సోమవారం దక్షారామంకు చెందిన కొమ్ముల స్వామి నాయుడు, కుటుంబసభ్యులతో కలిసి కానుకగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మెమెంటోలను అందించారు.

# కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, మల్లవల్లిలో 1,360 ఎకరాల్లో మోడల్ ఇండస్ట్రియల్ పార్క్



### - రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. శాసనసభలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి టి.జి భరత్ సమాధానం ఇచ్చారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, మల్లవల్లిలో 1,360 ఎకరాల్లో మోడల్ ఇండస్ట్రియల్ పార్క్.100 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్క్ మరియు స్టేట్ ఫుడ్ పార్కును ఏర్పాటు చేయడం కోసం ఏపిఐఐసి భూమిని సేకరించడమైందని చెప్పారు. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో భూ వివాదాలు లేని ప్రాంతాల్లో బి.టి రోడ్లు, సిసి డ్రెయిన్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు ఏపిఐఐసి కల్పించిందన్నారు. ఇక పారిశ్రామిక పార్కు యూనిట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. బాహ్య నీటి సరఫరాకు సంబంధించి 20 కిలోమీటర్ల దూరం పనులు త్వరలో పూర్తిచేస్తామని మంత్రి టి.జి భరత్ అన్నారు.గత ప్రభుత్వంలో ఏపి నుండి వెళ్లిపోయిన అశోక్ లేలాండ్ మళ్ళీ రాష్ట్రానికి రావడంతో పాటు ఉన్న కంపెనీని మరింత విస్తరించే దిశలో ఉందన్నారు. దీంతో పాటు ఇతర కంపెనీలు కూడా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో 9 పెద్ద కంపెనీలు రావడం జరిగిందన్నారు. పోలీస్ ఔట్ పోస్టు, ఫైర్ స్టేషన్ కు చర్యలు తీసుకొని పూర్తి చేస్తా మన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా ఉన్న పారిశ్రామిక పార్కుల వద్ద ఆర్చ్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అందుబాటులో ఉన్న ల్యాండ్‌ను కూడా తీసుకునేందుకు చర్చిస్తామన్నారు. ఇక పారిశ్రామిక పార్కుల్లో భూవివాదాలు పరిష్కరించేందుకు లీగల్ ఫర్మ్ ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ - శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**సచివాలయం,నవంబర్ 18,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై శాసనమండలిలో చైర్మన్ మోషన్‌రాజు అధ్యక్షతన జరిగిన చర్చలో మండల ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై విధంగా తెలిపారు.సూపర్‌సిక్స్ పేరుతో ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని అధికారం వచ్చిన తర్వాత కేటాయింపులో హామీలకు సంబంధించిన నిధుల్లేవన్నారు.ఇచి ్చన హామీలు నెరవేర్చకపోతే ప్రజల మధ్యకు వీధుల్లోకి వెళి ్ళ జరిగిన కేటాయింపులపై ప్రజల్లో తెలియజేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు,ఉచిత సిలిండర్లు ఏడాదికి మూడిస్తామని హామీ ఇచ్చి కేటాయింపుల్లో,ఒక సిలిండర్‌కు నిధులు వెచ్చించాలని తెలిపారు.50ఏళ్ళు దాటిన ఎసీ ్స,ఎస్టీ, బీసీలకు ఫించను ఇస్తామని హామీ ఇచ్చారని దీనికి సంబంధించి కేటాయింపులు సగం కూడా లేవు.అలాగే 20లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని లేదంటే రూ.3వేలు గౌరవభృతిగా ఇస్తామని హామీ ఇచ్చిన సంఘటనలు గతంలో విద్యుత్ చార్జీలు పెంచారని మా ప్రభుత్వం వస్తే తగ్గిస్తామని హామీ ఇచ్చి తగ్గించకపోగా పెంచే విధంగా బిల్లుకు శ్రీకారం చుట్టారని అందుకు ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి సభ నుంచి వెళ్ళిపోయారు. గత ప్రభుత్వం రాష్ట్రఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసినా వాస్తవాలను మండల సాక్షిగా వివరిస్తామని తెలిసి వైకాపా మనుషులు బాయ్‌కాట్ చేశారని రాష్ట్ర ఆర్థికమంత్రి పదవిలో కేశవ్ మండల్లో తెలిపారు.అధికారం చేపట్టిన నాటి నుంచి వారు చేసిన అప్పులను సరిచేసే ప్రయత్నంలో భాగంగానే ఐదు నెలలు పట్టిందన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందన్నారు.రాష్ట్రానికి ఆర్థిక పెట్టుబడులు రానున్నాయని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాబడిని పెంచి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.

# షాద్‌నగర్‌లో ముమ్మరంగా ఐటి సోదాలు

### స్వస్తిక్ గ్రూప్ సంస్థలపై దాడులు

### ఎలికట్ట వద్ద ఎలైట్, స్వస్తిక్ మిర్చి, ఫోర్‌ఆగ్రో సంస్థల్లో తనిఖీలు

### షాద్‌నగర్‌లో ఓ ఫైనాన్స్, రియల్టర్ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు

**షాద్‌నగర్, నవంబరు 18, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతంలో ఇన్‌కమ్‌ట్యాక్స్ (ఐటీ) సంస్థ దాడులు నిర్వహించింది. ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో స్వస్తిక్ గ్రూపుకు సంబంధించిన రియల్ ఎస్టేట్, మిర్చీ పరిశ్రమ, అదేవిధంగా ఫోర్ ఆగ్రో తదితర సంస్థలపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండే పరిశ్రమల వద్ద, సంస్థ కార్యాలయాల వద్ద మాటు వేశారు. ఆయా సంస్థల్లో పనిచేసే సిబ్బందిని కూడా లోపలికి అనుమతించలేదు. స్వస్తిక్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఎలికట్ట వద్ద కొన్ని భూముల విషయంలో రూ.300 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ తనిఖీలు జరిగాయి. సంఘటనా స్థలానికి మీడియా ప్రతినిధులు చేరుకొని వివరాలు సేకరించడానికి ప్రయత్నించగా ఐటీ అధికారులు స్పందించలేదు. సంస్థ కార్యాలయాల్లోకి ఎవరినీ అనుమతించలేదు. అదేవిధంగా షాద్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీకి చెందిన ప్రముఖ రియల్ వ్యాపారికి సంబంధించిన ఇంట్లో కూడా ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో సదరు రియల్ వ్యాపారి ఇంట్లో అందుబాటులో లేరు. ఆయన హైదరాబాద్‌లో ఉంటున్నట్లు తెలిసింది. అదేవిధంగా పట్టణానికి చెందిన మరో ఫైనాన్స్ వ్యాపారి అదే కాలనీలో ఉంటు న్నారు. అయితే సదరు భూములకు సం బంధించిన ఆర్థిక లావాదేవీల అంశంలోనే ఈ సోదాలు జరి గాయి. ఉదయం ప్రారంభమైన ఈ సోదాలు సాయంత్రం వరకు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని విలువైన పత్రాలు, మరో యువకుడిని ఐటీ అధికారులు అదుపు లోకి తీసుకొని తరలించినట్లు సమాచారం. షాద్ నగర్‌లో ప్రముఖుల ఇళ్లపై ఐటీ దాడులు జరుగుతున్నాయన్న సమాచారం అలజడి రేపింది. అయితే స్వస్తిక్ గ్రూపు సంస్థలకు రియల్టర్, ఫైనాన్స్ వ్యాపారులకు సంబం ధాలపై ఇంకా స్పష్టత రాలేదు.



సోదాల అనంతరం కంపెనీ నుండి బయటికి వెళ్లిపోతున్న ఐటి అధికారులు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కొనసాగుతున్న విచారణ

### ఫోన్ ట్యాపింగ్ చేయించారని హరీశ్‌రావుపై కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఆరోపణ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఏడున్నర నెలల సు ధీర్ఘ విరామం తరువాత గత వారం బిఆర్ ఎస్‌కు చెందిదన మాజీ ఎంఎల్‌ఎలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌లు జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి ఎదుట విచార ణకు హాజరవడం తెలిసిందే. తాజాగా సోమవారం నాడు సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఎసిపి వెంకటగిరి ఎదుట హాజరయ్యారు. ఇది వరకు రెండు సార్లు పోలీసుల విచారణకు హాజరైన చక్రధర్ గౌడ్ మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు తన ఫోన్‌ను గతంలో ట్యాపింగ్ చేయించాడని ఆరోపించడం తెలిసిందే. ఇదే విషయమై ఆయన డిజిపితో పాటు ఈ కేసును విచారిస్తున్న జూబ్లీహిల్స్ ఎసికి వెంకటగిరికి కూడా ఫిర్యాదు చేశారు. ఇదే అంశంపై ఆయన సోమవారం నాడు మ రోసారి ఎసిపి వెంకటగిరి ఎదుట విచారణకు హాజరై దీనికి సంబంధించి తన వద్ద వున్న ఆధారాలను సమర్పించారు. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అపిల్ కంపెనీ ద్వారా అలర్ట్ మెసేజ్ వచ్చిందని తెలిపారు. తాను సిద్దిపేట్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడినని, ఈ క్రమంలోనే అప్పట్లో బిఆర్‌ఎస్ మంత్రిగా వున్న హరీష్ రావు తన ఫోన్‌ను ట్యాపింగ్ చేయించాడని ఆయన తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. దీనిపై తాను ఇప్పటి వరకు రెండుసార్లు పోలీ సుల విచారణకు హాజరయ్యానని. తాజా విచారణలో తన వద్ద వున్న ఆధారాలను పోలీసులకు సమర్పించానని ఆయన తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులకు శిక్షలు పడాల్సిందేనని ఆయన తెలిపారు. అప్పట్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనను పిలిపించి హరీష్ రావుకు సరెండర్ అయి బిఆర్‌ఎస్‌లో చేరకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వుంటుందని హెచ్చరించారని ఆయన తెలపారు. అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరించారని ఆయన అన్నారు. తన ఫోన్‌తో పాటు భార్య ఫోన్, కా రు డ్రైవర్ ఫోన్ కూడా ట్యాపింగ్ చేశారని చక్రధర్ గౌడ్ తెలిపారు. తాము చెప్పినట్లు వినకుంటే కుటుంబాన్ని అంతం చేస్తామని పోలీసులు తనను బెదిరించారని ఆయ న తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై తాను గతంలోనే డిజిపికి ఫిర్యాదు చేసి హైకోర్టులో కేసు దాఖలు చేసి పోరాటం చేస్తున్నానని, తనకు కచ్చితంగా ఈ కేసులో న్యాయం జరగాల్సిందేనని ఆయన కోరారు. పోలీసులు తనను గంటన్నర పాటు విచారించారని, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని ఆయన తెలిపారు. తనకు న్యాయం జరగకుంటే సుప్రీం కోర్టు వరకు వెళతానని ఆయన వెల్లడించారు.


## మందిరం ఆవరణలో గడ్డి తవ్వుతుండగా పేలుడు.. పూజారికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), నవంబరు 18, ప్రభాతవార్త :** మందిరం ఆవరణలో గడ్డి తవ్వుతుండగా పేలుడు సంభవించటంతో ఓ పూజారి తీవ్రగాయాల పాలైన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గాయపడిన పూజారి శంషా బాద్‌లోని సన్‌సైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లక్ష్మీ గూడలో పేలుడు సంఘటన కలకలం రేపింది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుగుణరామ్ (60) ఆరేళ్ల నుంచి లక్ష్మీగూడలోని శ్రీశ్రయాదేవి మందిరంలో పూజారిగా పని చేస్తున్నారు. పూజారి సోమవారం ఉదయం పదింటికి మందిరానికి ఆనుకుని ఉన్న రహదారి స్థలంలో పారతో గడ్డి తవ్వుతున్నాడు. అదే సమయంలో అక్కడ ఉన్న గుర్తుతెలియని పరికరం భారీ శబ్దంతో పేలటంతో పూజారి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న డిసిపి సిహెచ్ శ్రీనివాస్,రాజేంద్రనగర్ ఏసిపి టి.శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లు ప్రమాదం జరిగిన ఘటనస్థలాన్ని సందర్శించారు. గాయాల పాలైన పూజారి సుగుణ రామ్‌ను చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని సన్‌సైన్ ఆసుపత్రికి తరలించారు. కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# లగచర్లకు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్

### మమ్మల్ని కాపాడండి అంటూ మొరపెట్టుకున్న వృద్ధులు

### అర్ధరాత్రి తాండాల్లో పోలీసులకు ఏం పనంటూ కమిషన్ నిలదీత

### జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రజల కోసం పనిచేస్తుంది



రోటిబండ తండాలో గిరిజనులతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్

**దుద్యాల్/వికారాబాద్, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు వచ్చారు. ఫార్మా భూ భాధితులను కలిసి వారి కష్ట నష్టాలను కమీషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. కమీషన్ సభ్యులకు ఫార్మా భూ భాధితులు కన్నీటితో స్వాగతం పలి కారు. ఏ అవ్వను కది లించినా.. ఏ ఆడ పిల్లను కదిలించినా.. కన్నీరే ఒలికింది. మరి కొంత మంది వృద్ధులైతే కమీషన్ సభ్యుల కాళ్లు వదల లేకపోయారు. బోరున విలపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. మా భూములకు, మా ప్రాణాలకు భద్రత ఇవ్వాలంటూ కాళ్ళు మొక్కుతూ కమీషన్ సభ్యులను అర్థించారు. మండలంలోని లగచర్ల గ్రామంలో గత వారం కలెక్టర్, ఇతర అధికారులపై దాడి జరిగిన సంఘటన పాఠకులకు విధితమే. కలెక్టర్ పై దాడి నేపథ్యంలో ఇప్పటికే దాదాపు 30 మందిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. ఇంకొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. దాడి కేసును సుమోటోగా స్వీకరించిన జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్. కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ ఫార్మా బాధిత గ్రామాలైన లగచర్ల, రోటిబండ తండాల్లో సోమవారం పర్యటించారు. తండాలోని గిరిజనులు, యువతులతో దాడి సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమీషన్ సభ్యుడు జాటోత్ హుసేన్ మాట్లాడుతూ..జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రజల కోసం పనిచేస్తుందని, ఇక్కడి గిరిజనుల్లో తమ భూములు పోతున్నాయనే ఆవేదన కనిపిస్తుందని అన్నారు. ఆడబిడ్డల మాటలు తనను తీవ్రంగా కలిచి వేశాయన్నారు. కలెక్టర్ వేరే చోట మీటింగ్ పెట్టి, సెక్యూరిటీ లేకుండా లగచర్ల గ్రామానికి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. గిరిజ ులను కొంతమంది రాజకీయ నాయకులు ఇబ్బంది పెడుతున్నారని, ఇక్కడి రైతుల అరెస్టులు బాధాకరమన్నారు. ఇక్కడి తండాలో కేవలం వృద్ధులు, ఆడవాళ్లు మాత్రమే కనిపిస్తున్నారని, పోలీస్ వాళ్ళు తండాల్లో గ్రామాల్లోకి రాకుంటే మంచిదన్నారు. తమకు కలెక్టర్ ఎవరో తెలవదని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు, కమిషన్ ఉన్నది గిరిజన బిడ్డల కోసమేనని, బలవంతంగా భూములు లాక్కోవడానికి ప్రభుత్వానికి హక్కు లేవన్నారు. కొందరు మీ లంబడోళ్ళ కథ ఏంది..? మీ సంగతి ఏంది.? అని అంటున్నారని బాధితులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. గ్రామాల్లోని వారందరూ పొలాలకు, ఊర్లకు పారిపోయారని, దాదాపు 7, 8 నెలల నుండి గొడవలు జరుగుతున్నాయని తెలిసి కలెక్టర్ నేరుగా ఎలా వస్తారని ప్రశ్నించారు. కలెక్టర్ ఎవరో తమకు తెలియదని, తోపులాట జరిగిన విషయం వాస్తవమేనని, కలెక్టర్‌పై తాము దాడీ చేయలేమని తాండవాసులు తెలిపారన్నారు. కలెక్టర్ సైతం తనపై దాడి జరగలేదని చెప్పినట్లు తెలిపారు. అలాంటప్పుడు పోలీసులు అరెస్టులు ఎందుకు చేస్తున్నారన్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడ భూమి ఎందుకు సేకరిస్తున్నారో చెప్పాలని, ఇండస్ట్రియల్ పార్కు పెడుతున్నారా, ఫార్మా కంపెనీ పెట్టదలుచుకున్నారా లేక రియల్ ఎస్టేట్ చేయాల ుకున్నారా క్లారిటీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. సెక్యూరిటీ లేకుండా రావడం కలెక్టర్ తప్పిదంగా భావిస్తున్నామని, రైతులకు భూములు ఇవ్వడం ఇష్టం లేదని, ప్రభుత్వం భూమి తీసుకోవాలన్న ఇది సరైన విధానం కాదని స్పష్టం చేశారు. ఫార్మా ఇక్కడ కాకుంటే ఇంకో దగ్గర పెట్టుకుంటారని, రాజకీయం చేయడానికి రెండు పార్టీలు గిరిజన బిడ్డలను ఇబ్బంది పెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారమంతా ఇక్కడి లీడర్స్ ని బట్టి నడుస్తుందని, అదేంటో నాకు క్లారిటీ కావాలని, ప్రజాభిప్రాయమే ముఖ్యం అని కమిషన్ సభ్యులు అన్నారు. అభివృద్ధికి కి అడ్డు పడొద్దు ..కానీ ల్యాండ్ పూలింగ్ చేసే విధానం సరికాదు అన్నారు. బ్రదర్స్ అయితే ఇంట్లో పెట్టుకోండి..మీరు వచ్చి మాట్లాడండి ఫస్ట్ అరెస్టులను ఆపండి, లేకుంటే మీ పరువే పోతుందని పరోక్షంగా సిఎంకు హితవు పలికారు. రాత్రి వేళల్లో లైట్లు ఆఫ్ చేసి ఎత్తుకెళ్లడం చాలా తప్పు అని, ఇది చాలా సీరియస్‌గా ఉంటుందని హెచ్చరించారు.

# గ్రూప్-3 పరీక్షకు 50 శాతం మందే హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గ్రూప్3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు పేపర్లకు కలిపి మొత్తంగా 50 శాతం మందే హాజరయ్యారు. ఆదివారం నిర్వహించిన పేపర్1 పరీక్షకు 51.1 శాతం, పేపర్ 2 పరీక్షకు 50.7శాతం హాజరు కాగా, సోమవారం నిర్వహించిన పేపర్ 3కి 50.24 శాతం మంది హాజరైనట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 71.30 శాతం మంది హాజరు కాగా, అత్యల్పంగా వరంగల్ జిల్లాలో 49.93 శాతం మంది హాజరయ్యారు. ఈ గ్రూప్3 నోటిఫికేషన్ ద్వారా 1363 పోస్టులను భర్తీ చేయనున్నారు.

# మందిరం ఆవరణలో గడ్డి తవ్వుతుండగా పేలుడు.. పూజారికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), నవంబరు 18, ప్రభాతవార్త :** మందిరం ఆవరణలో గడ్డి తవ్వుతుండగా పేలుడు సంభవించటంతో ఓ పూజారి తీవ్రగాయాల పాలైన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గాయపడిన పూజారి శంషా బాద్‌లోని సన్‌సైన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లక్ష్మీ గూడలో పేలుడు సంఘటన కలకలం రేపింది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుగుణరామ్ (60) ఆరేళ్ల నుంచి లక్ష్మీగూడలోని శ్రీశ్రయాదేవి మందిరంలో పూజారిగా పని చేస్తున్నారు. పూజారి సోమవారం ఉదయం పదింటికి మందిరానికి ఆనుకుని ఉన్న రహదారి స్థలంలో పారతో గడ్డి తవ్వుతున్నాడు. అదే సమయంలో అక్కడ ఉన్న గుర్తుతెలియని పరికరం భారీ శబ్దంతో పేలటంతో పూజారి తీవ్ర గాయాలపాలయ్యాడు. సమాచారం అందుకున్న డిసిపి సిహెచ్ శ్రీనివాస్,రాజేంద్రనగర్ ఏసిపి టి.శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లు ప్రమాదం జరిగిన ఘటనస్థలాన్ని సందర్శించారు. గాయాల పాలైన పూజారి సుగుణ రామ్‌ను చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని సన్‌సైన్ ఆసుపత్రికి తరలించారు. కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పులను మేం సరిచేస్తున్నాం

### దూరదృష్టితో కులగణన సర్వే చేపట్టాం

### లగచర్ల నిందితుల వివరాలు త్వరలో బయటపెడతాం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎంతో దూరదృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన సర్వేను చేపట్టిందనీ, దీనిని వివాదాస్పదం చేయడం సరికాదన్నారు. సోమవారం తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ విలువైన సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్షపూరితంగా చేయదనీ, ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలని సూచించారు. మనిషిని ఎక్స్‌రే తీసినట్టుగా కుటుంబ సర్వే జరుగుతోందనీ, కుటుంబ సభ్యుల సమగ్ర వివరాలు ప్రభుత్వం తెలుసుకోవడంలో తప్పు ఏముందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేయించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదికను పదేళ్లలో ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగానే చర్యలు ఉంటాయనీ, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించదని స్పష్టం చేశారు. కుటుంబ గణన సర్వే చాలా పారదర్శకంగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో మొత్తం కోటి 16 లక్షల 14 వేల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశామనీ, ఇప్పటికీ దాదాపు సగం శాతం కుల గణన పూర్తయిందని వెల్లడించారు. ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయిన అనంతరం వాటి వివరాల ప్రకారం ప్రభుత్వ పథకాలను వర్తింప జేస్తామన్నారు. ఏ కుటుంబానికి ఏ అవసరం ఉంటుందని ఈ సర్వే ద్వారా తేలనుందని రాష్ట్రంలో చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికే రోల్ మోడల్ కానుందని తెలిపారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డితో పాటు తమ కుటుంబ వివరాలను సైతం కులగణనలో ఇప్పటికే నమోదు చేసుకు న్నామన్నారు.

# ప్రియాంక ర్యాలీలో బిజెపి జెండాలు

**ముంబయి, నవంబరు 18:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రి యాంక గాంధీ వాద్రా ఆర్ఎస్ఎస్ కం చుకోట నాగ్‌పూర్‌లో రోడ్‌షో నిర్వహిం చారు. ఈసందర్భంగా ఒక భవనంపైనుంచి బిజెపి మద్దతుదారులు ఆపార్టీ జెండాలను ఊపి నినాదాలుచేసారు. ఇదిచూసిన కాంగ్రెస్‌మద్దతుదారులు కూడా తమ పార్టీతరపున నినాదాలుచేసారు. అయితేప్రియాంక మాత్రం చిరునవ్వుతో దీనిపై స్పందించారు. బుధవారం జరిగే పోలింగ్‌కు ఆల్‌దిబెస్ట్‌చ ఎప్పారు. మైక్‌తీసుకుని వారినుద్దేశించి ఆమె మాట్లాడారు. బిజెపి మిత్రులారా మీకు ఎన్నికల శుభాకాంక్షలు. కానీ మహావికాస్ అగాఢి గెలుస్తుంది అన్నారు. దీనితో కాంగ్రెస్ కేడర్‌నుంచి పెద్దపెట్టున హర్షాతిరేకాలు పెల్లుబడికాయి. మరోవైపు ప్రియాంక గాంధీ రోడ్‌షో తర్వాత నాగ్‌పూర్ సెంట్రల్ కాంగ్రెస్ అభ్యర్థి బంటీ షెల్కే ఆ బిజెపి మద్దతు దారులమధ్య వాగ్వాదం జరిగింది. అయితే ఈ సమాచారాన్ని బయటకు మాత్రం పొక్కనీయలేదు. బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్‌లో ఉంది. దీనితో ఈనగరాన్ని బిజెపి కంచుకోటగా పరిగణిస్తారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 2014నుంచి వరుసగా నాగ్‌పూర్ లోక్‌సభ స్థానంనుంచి విజయం సాధించారు.

అలాగే ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నాలుగు స్థానాలుప్రస్తుతం బిజెపి చేతిలో ఉన్నాయి.

# సువర్ణ భూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్

### ఎండిపై సిసిఎస్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** సినీనటులతో పాటు సెలబ్రిటీలతో ప్రచారం చేయిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న సువర్ణ భూమి డెవలపర్స్ సంస్థ పై కొందరు విశ్రాం త ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంస్థ ఎండి శ్రీధర్ తమ ను మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బై బ్యాక్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో తమ నుంచి కోటి రూపాయలు అంతకు ఎక్కువ గానే వసూలు చేయడంతోపాటు నిబంధనల ప్రకారం యేడాదిన్నర తరువాత 25 శాతం అధికంగా చెల్లిస్తామని చెప్పినట్లుగా చెల్లింపులు చేయడం లేదని వారు తమ ఫిర్యాదులు తెలిపారు. స్కీం కాల వ్యవధి ముగిసినా తమకు రావాల్సి న డబ్బులు రాకపోగా అసలు కూడా ఎగ్గొట్టే విధంగా పరిస్థితులు కనిపిస్తు న్నాయని బాధితులు తెలిపారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయా లని బాధితులు పోలీసులను కోరారు. కాగా బాధితుల ఫిర్యాదును స్వీక రించిన పోలీసులు దీనిపై సువర్ణ భూమి ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఎండి శ్రీధర్‌తో పాటు ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసేందుకు నిర్ణయించారు. దీనిపై వారి నుంచి జవాబు అందాక తదుపరి చర్యలు తీసుకునే వీలుంది.

# చెరువుల్లో కాలుష్య నియంత్రణకు పిసిబితో హైడ్రా మమేకం

**హైదరాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:** నగరంలోని చెరువులను పరిరక్షించడమే కాదు.. చెరువులు కాలుష్యం అవ్వకుండా హైడ్రా జాగ్రత్తలు తీసుకుం టుంది. ఈ నేపథ్యంలో చెరువులను భౌగోళికంగా కాపా డడమే కాకుండా పర్యావరణ హితంగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగు ణంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పిసిబి)తో కలసి పని చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సోమవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాల యంలో పీసీబీ మెంబర్ సెక్రటరీ జి. రవి,హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమ య్యారు. ఈ సమావేశంలో రెండు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

చెరువుల పరి రక్షణ ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడడం, వరద నీటి కాలువలు, ప్రజా వసరాల కోసం కేటాయించిన స్థలాలు పరిరక్షణ ఇలా హైడ్రా లక్ష్యాలను కమిషనర్ రంగనాథ్ వివరించారు. అలాగే పీసీబీ పని తీరును మెంబర్ సెక్రటరీ జి. రవి వివరించారు. చెరువు ల్లోకి, మురుగు, వరద నీటి కాలువలోకి పారిశ్రా మిక, వ్యర్థాలు, కాలుష్యం రాకుండా తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు. కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు డంప్ చేయ కుండా గట్టి నిఘా పెట్టడా నికి ఇరు విభాగాల సిబ్బం దితో నిఘా పెట్టాలని నిర్ణయించారు. అలాగే చెరువులలో, కాలువల్లో పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయా అనే విషయంపై మీటర్లు పెట్టి ఆ కెమికల్ ఏ కం పెనీది అనే విషయాన్ని తెలుసు కునే వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అలాగే పారిశ్రామిక వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి పీసీబీ నిబంధనలు తూచా తప్పకుండా పాటిం చేలా అవగాహన కల్పించడం.. తదుపరి దశలో కఠిన చర్యలు తీసు కోనున్నారు.

అలాగే స్థానిక నివాసితులు, పర్యావరణ వేత్తలు, విద్యార్థులతో చెరువుల పరిరక్షణ కమిటీలను నియమించడం.. వారి భాగస్వామ్యంతో కాలుష్యానికి చెక్ పెట్టడం చేయనున్నారు. ఇప్ప టికే నమోదైన కేసులు, ఫిర్యాదులు ఆధారంగా లోతుగా విచారించి వారిని కట్టడి చేయడం. పర్యావరణాన్ని కాపాడి.. భవిష్యత్ తరాలకు మెరుగైన జీవనాన్ని అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిశానిర్దేశం మేరకు ఇరు విభాగాలు సమన్వ యంతో కలసి పని చేయాలని నిర్ణయించారు.


సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

# కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్


### ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిన ఘనత ప్రభుత్వానికే దక్కింది: మంత్రి దామోదర రాజనర్సింహ

**కొండాపూర్, నవంబరు 18, ప్రభాతవార్త:** పది సంవత్సరాలుగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేశారని, కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు.. అందుకే కనుమరుగైందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేవిధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. సోమవారం మెదక్ జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేశారన్నారు. బంగారు తెలంగాణ అంటూ తన కుటుంబమే బాగుపడిందన్నారు. కాంగ్రెస్ హయాంలో 70 ఏళ్ల కింద కట్టిన ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని, కానీ కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం కనుమరుగై పోయిందన్నారు. కేసీఆర్ పది సంవత్సరాలలో చేయని పని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 11 నెలల్లోనే 6 గ్యారెంటీలను 60 నుండి 70 శాతం పూర్తి చేశామన్నారు. అదేవిధంగా 54 వేల ఉద్యోగాలు పూర్తి చేశామన్నారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారికి వైద్యం అదేవిధంగా వైఎస్. రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం అమలుకు శ్రీకారం చుట్టారని, దానిని 10 లక్షలకు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, కార్పొరేషన్ చర్మన్ గిరిధర్ రెడ్డి, అత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, నీలం మధు ముదిరాజ్, అనంత కిషన్, కార్యకర్తలు తదితులు పాల్గొన్నారు.

# నేడు వరంగల్‌లో ప్రజాపాలన విజయోత్సవాల సభ

### ఇందిరా మహిళాశక్తి భవనాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం వరంగల్‌లో నిర్వహించే వేదికల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30కు ముఖ్యమంత్రి హన్మకొండ కుడా గ్రౌండ్స్ హెలిపాడ్‌కు చేరుకుంటారు. ముందుగా కాళోజీ కళాక్షేత్రం (ప్రారంభోత్సవం)లో పాల్గొని ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. 3 గంటలకు ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభకు చేరుకుంటారు. 3:20కు అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి.. మహిళా స్వయం సహాయక సంఘాలు, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య సభ్యులతో ముఖాముఖి మాట్లాడుతారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి అక్కడే శంకుస్థాపన చేస్తారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యాంక్ లింకేజీ చెక్కులు, బీమా చెక్కులు పంపిణీ చేస్తారు. అనంతరం వేదికపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు.


సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అయ్యప్పస్వాములు

# విప్లవాత్మక నిర్ణయాలు, ఆదర్శ విధానాలకు నాంది ఇందిరాగాంధీ

### మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** దేశంలో విప్లవాత్మక నిర్ణయాలు, ఆదర్శవంతమైన విధానాలకు ఇందిరాగాంధీ నాంది పలికారని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ మహిళ ప్రధానిగా ఎదిగిన తీరుకు ఆమె ప్రస్థానం నిదర్శ నమని పేర్కొన్నారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంత్రి కొండా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దేశం బ్రిటీష్ పాలనలో ఉన్న సమయంలో చిన్నతనంలోనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు వానర సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి ఇందిర అని శ్లాఘించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఈ దేశ ప్రథమ మహిళా ప్రధానిగా ఆమె సాగించిన రాజకీయ ప్రస్థానం ఆ తరువాత ఎందరికో మహిళలకు ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. నాలుగు పర్యాయాలు దేశ ప్రధానిగా ఇందిర తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాయన్నారు. ఇండియా అంటే ఇందిర ఇందిర అంటే ఇండియా అనేంతగా ఆమె ఖ్యాతి విశ్వవ్యాప్తమైందని తెలిపారు. ఇందిరాగాంధీ ఆశయాల మేరకు మహిళల సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహరహం శ్రమిస్తున్నదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే లక్ష్యంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వేల కోట్ల రుణాలను అందిస్తూ వారి స్వయం సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# నియోజకవర్గంలో పర్యటనకు ఎందుకు అనుమతించరు?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బిజెపి ఎంపి డికె అరుణ


మీడియా మాట్లాడుతున్న బిజెపి ఎంపిలు అరుణ, ఈటల రాజేందర్

**కంది, నవంబరు 18, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలోనే కలెక్టర్లపై దాడులు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో పరిస్థితిని అవగతం చేసుకోవచ్చని భారతీయ జనతా పార్టీ ఎంపి డికె అరుణ ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా లగిచెర్లలో పోలీసులు రైతులను అరెస్టు చేసి కంది జైలులో ఉంచడంతో రైతులను పరామర్శించేందుకు సోమవారం సంగారెడ్డి జిల్లా కందిలోని జైలుకు బిజెపి ఎంపిలు డికె అరుణ, ఈటల రాజేందర్ జిల్లా అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డితో కలిసి జైలులోని రైతులతో ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో డికె అరుణ మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలోని లగిచెర్లలో రైతులను అరెస్టు చేసి జైలుకు పంపితే తను రైతు కుటుంబాలను పరామర్శించేందుకు ఈ నెల 13న లగిచెర్లకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనను అరెస్టు చేయించడం తగునా అని ప్రశ్నించారు. నిజానిజాలు బట్టబయలు అయితాయనే భయం తోనే తనను తన నియోజకవర్గంలో పర్యటిం చేందుకు అనుమతించడం లేదని విమర్శిం చారు. మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాటాడుతూ రైతులు ఫార్మాసిటీకి భూములు వదులుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేసినందుకు సిఎం రైతులను జైలు పాలుచేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందన్నారు. జైలులో ఉన్న రైతుల కుటుంబసభ్యులను కలుసుకుంటామన్నారు.

# అయ్యప్పమాల ధరిస్తే విద్యార్థులకు ప్రవేశం లేదా?

### నాచారం సెయింట్ పీటర్స్ మోడల్ స్కూలు తీరుపై తీవ్రనిరసన

**హైదరాబాద్ (నాచారం), నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాచారంలోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వ్యహరించిన తీరుపై అయ్యప్ప స్వాములు అభ్యంతరం వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా పలువురు బీజేపీ నాయకులు వచ్చి స్కూల్ ముందు నిరసన వ్యక్తం చేసి స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా మాట్లాడారు. స్వామి మాలదరించిన విద్యార్థులను క్లాస్ రూంలోకి అనుమతించక పోవడమేమిటని స్కూల్ ప్రిన్సిపల్‌ను నిలదీశారు. ఈచర్య హిందు సంప్రదాయాలను, భక్తుల హక్కులను కించపరిచేవిందంగా ఉందని అయ్యప్పస్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలు సుకున్న నాచారం ఇన్‌స్పెక్టర్ రుత్విక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకు న్నారు. స్కూల్లోకి విద్యార్థులను అనుమతించాలని శాంతియుతంగా వ్యవహరించాలని స్కూల్ సిబ్బందికి సూచించారు. అటూ బిజేపీ, అయ్యప్ప స్వాములను సముదాయించి స్కూల్ ప్రిన్సిపల్‌ను వివరణ ఇవ్వాలన్నారు. కాగా ఈ స్కూల్లో 4వ తరగతి చదువుతున్న నిహిత్, భావిక్ రెడ్డి, 7వ తరగతి చదువుతున్న సాయిన్నితిక్‌లు ఇటీవల అయ్యప్ప స్వామి మాల దరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వారిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్కూల్ డ్రెస్ వేసుకోవాలని, షూకూడా దరించాలని హుకూం జారీ చేశారు. దీంతో వారి పేరెంట్స్ స్కూల్‌కు వచ్చి మాట్లాడటంతో ప్రిన్సిపల్ ఒప్పుకొని స్కూల్లోకి అనుమతించారు. సోమవారం స్కూల్‌కు వచ్చిన వీరి ముగ్గురి స్వాములను పిలిపించి షూ ఖచ్చితంగా ధరించాలి, లేదంటే మాల తీసి స్కూల్‌కు రావాలని హెచ్చరించి స్కూల్ ఆవరణలో కూర్చోమని క్లాస్‌లోకి అనుమతినివ్వలేదు. దీంతో వారి పేరెంట్స్‌కు ఈ విషయం తెలియడంతో స్కూల్‌కు చేరుకున్నారు. వారికి మద్దతుగా అయ్యప్పస్వాములు, బీజేపీ నాయకులు చేరుకొని స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అదికార ప్రతినిధి గోపాల్ గౌడ్, నాయకులు నవీన్‌గౌడ్, రాజిరెడ్డి, చంద్రమౌలి, గోపి, మంజుల వాణి, ఉదయ్ కిరణ్ రెడ్డి, మహేష్, స్వామి యాదవ్, భైరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్కా ప్రకాష్‌తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘటనను ఖండించిన సెంట్రల్ జిల్లా బిజెపి నేతలు**

ఈ ఘటనను బీజేపీ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తీవ్రంగా ఖండించారు. మరోసారి పునరా వృతం కాకూడదని హెచ్చరించారు. హిందువుల మనోభావాలను కించపరచడం సరికాదన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# మాజీమంత్రి హరీశ్‌రావుపై పోలీసులకు కాంగ్రెస్ నేత ఫిర్యాదు

### గతంలో ఫోన్‌ట్యాంపింగ్ చేసి వేధించాడు..

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 18, ప్రభాతవార్త:** తన ఫోన్‌ను ట్యాంపింగ్ చేయించారని కాంగ్రెస్ నాయకుడు జూబ్లీహిల్స్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేటలో హరీష్‌రావు కేవలం ఫోన్ ట్యాపింగ్ చేయించి కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయించారని సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అకారణంగా తనను వేధింపులకు గురి చేస్తున్నాడన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం తనను బంజారాహిల్స్ పోలీసులు విచారణకు పిలిపించారన్నారు. తాను డీజీపీని కలసి విచారణ చేయాలని కూడా కోరడం జరిగిందన్నారు. గతంలో నాఫోన్‌ను హరీష్‌రావు ట్యాపింగ్ చేయించడమే కాకుండా నీ కుటుంబాన్ని నాశనం చేస్తానని హెచ్చరించాడన్నారు. బీఆర్ఎస్‌లో చేరి హరీష్‌రావుకు సరెండర్ అయితే కేసులు ఉండవని రాధాకిషన్‌రావు బెదిరించాడని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఎవరితో నేనుయఫోన్ మాట్లాడినా వెంటనే వారి ఇంటికి పోలీసు వాహనం వెళ్లేదని, కేవలం బెదిరింపుల ద్వారానే రాజకీయం చేశారని ఆయన విమర్శించారు. తనకు న్యాయం చేయాలని జూబ్లీహిల్స్ ఏసీపీని కలసి విన్నవించానని ఆయన తెలిపాడు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# దేశంలో కులగణనను గడ్కరీ, మోడీ ఆపలేరు

### హిందూ, ముస్లిం పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయం

### మహారాష్ట్ర ప్రచారంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క



**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఎవరు అడ్డుపడినా కుల గణన జరిగి తీరుతుంది, కేంద్ర మంత్రి గడ్కరి, ప్రధాని నరేంద్ర మోడీ ఎవరు ఆపలేరు అని తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క అన్నారు. మహారాష్ట్ర ఛంద్రపూర్ జిల్లా రాజుర లో మంత్రు లు పొన్నం ప్రభాకర్, సీతక్కలు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా దేశానికి దిశను నిర్థేశించబోతుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. కులగణనపై క్యాబినెట్ లో తీర్మానం చేశాం అని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశాం అని చెప్పారు,. ప్లానింగ్ శాఖ ద్వారా కుల గణన విజయవంతంగా నిర్వహిస్తున్నది ఆయన వివరించారు. ఇప్పటికీ 50 శాతానికి పైగా సర్వే పూర్తయింది అని తెలిపారు. ప్రజలే ముందుకు వచ్చి సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకుంటున్నారు ఆయన తెలిపారు. ఎన్యుమరేటర్స్ ను ఇంటికి ఆహ్వానించి టి, బిస్కట్లు పెట్టి వారి వివరాలు స్వచ్ఛందంగా ఇస్తున్నారని పొన్నం అన్నారు. ప్రజలంతా సహకరిస్తుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు ప్రభాకర్ ఆవేదన చెందారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యం చేసే పార్టీ ఆయన స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. దేశ ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు తన త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ దని ఆయన గతమెంతో గొప్పదని వర్ణించుకున్నారు. స్వతంత్ర పోరాటంలో స్వతంత్ర భారతదేశంలో త్యాగాలు చేసింది కాంగ్రెస్ నేతలే అని గుర్తుచేశారు. రాజుర నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది ఆశాభావం వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుస్తోంది. రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి కుల గణన చేపడుతోంది. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు సంక్షేమ ఫలాలు అందిస్తాం. అందుకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందజేస్తుంది. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో నేను ప్రతిపాదిస్తే సభ ఏకగ్రీవంగా కులగణన తీర్మానాన్ని ఆమోదించింది. 1.17 కోట్ల కుటుంబాల వివరాలను 87 వేల ఏన్యుమరేటర్లు సేకరిస్తున్నారు. ఒక్కో ఎన్ని మారేటర్ 150 ఇండ్ల వివరాలను సేకరిస్తున్నారు. కుల గణన చేపట్టే వారిని తన్ని తరిమేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్గారి అహంకారంతో మాట్లా డుతున్నారు. ప్రజలు ఎవరిని తల్లి తరిమేస్తారో మహారాష్ట్ర ఎన్నికల్లో తేలిపోతుంది. మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో కుల గణన మొదలుపెడితే మోడీ ప్రభుత్వం వణికి పోతుం ది. కుల గణన ప్రజలను చీల్చడానికి కాదు. వాటాగా సంక్షేమ ఫలాలు రిజర్వేషన్లు దక్కని వర్గాల కోసమే ఈ సర్వే. రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఈ సర్వే చేస్తున్నాం. కులగణనలతో వనికిపోయిన బిజెపి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. హిందూ ముస్లిం పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయాలు చేస్తుందని మంత్రి సీతక్క ఆరోపించారు.



# పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలలో జాతీయ సమైక్యత, మత సామరస్యం, శాంతి స్థాపనకై కృషిచేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాల్గొనాలని తెలంగాణ మేధావులకు టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇందిరాగాంధీ ఎక్సలెన్సీ అవార్డు 2024ను తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ నారాయణ ముదిరాజ్ ప్రదానం చేశారు. శాలువా, జ్ఞాపిక, పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్య దర్శిగా, పిసిసి కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా సేవలందించారని, సెప్టెం బరు నెల నుంచి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారని డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్ అన్నారు. శాసనమండి సభ్యులుగా ఆయన పేదల కోసం సమర్థవంతగా పనిచేస్తారని అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే తాటిపై నడిపిస్తూ అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జి.సీతారామరాజు, పీసీసీ కార్యదర్శి సెట్విన్ మాజీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బి వెంకటేష్ ముదిరాజ్ పాల్గొని మహేష్‌కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

# రాధాకిషన్‌రావు, భుజంగరావు బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నిందితులు రాధాకిషన్ రావు, భుజంగరావులు దాఖలు చేసి న బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో సోమవారం జరిగిన విచారణ వాయిదా పడింది. తాము సుధీర్ఘ కాలంగా జైల్లో వున్నామని, ఆరోగ్యం కూడా బాగాలేదని, ఆరోగ్య కారణాలతో వెంటనే బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు, భుజంగరావులు వేరు వేరుగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. తమ బెయిల్ పిటిషన్ల రద్దు గడువు ముగియడంతో వీరు మళ్లీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై విచారించిన ధర్మాసనం రాధాకిషన్ రావు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 21న, భుజంగరావు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 28న విచారిస్తామని వెల్లడించింది.

# భూములు కోల్పోయే వారికి నాలుగు రెట్లు పరిహారం

### మహబూబ్‌బాద్ ఎంపి బలరాంనాయక్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** లగచర్ల ఘటనలను బిఆర్ఎస్ అరాచకంగా చూపిస్తున్నదని భూమలు కోల్పోయిన వారికి నాలుగ రెట్లు రెట్టింపు పరిహారం అందిస్తుందని మహబూబ్‌నగర్ ఎంపి బలరామ్ నాయక్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌విలేఖరులతో మాట్లడుతూ గిరిజనుల నుంచి తీసుకునేందుక కేవలం 200 ఎకరాలు మాత్రమే అని ఆయన తెలిపారు. అరెస్టు అయిన ఏడుగురికి అసలు భూమి కూడా లేదని వారు రైతులు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎవరికి ఇబ్బంది లేకుండా లగచర్లలో భూసేకరణ చేస్తున్నారని ఆయన తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ లగచర్ల లంగతనం కప్పిపుచ్చుకునేందుకు కెటిఆర్ ఢిల్లీలో ఎస్సీ ఎస్టీ కమీషన్ ముందుకు పోయిండని ఆయన ఆరోపించారు, ముందస్తు ప్రణాళికతతో రాళ్ళు కర్రలు తెప్పించి అధికారులపై దాడులు చేయించారని ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి నిప్పు ముట్టుకొంటే కాలి పోతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ ఎజెండా కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమే అని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. లంబాడీల ద్రోహి కెటిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. అక్కడ కారిడార్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు ఉద్యోగాలు వస్తాయని భావించి వారికి ఉపాధికల్పించామని అన్నారు. భూములు లేనివారిని కూడా ప్రభుత్వంపై రెచ్చగొట్టేందుకు వినియోగిస్తున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడొద్దు

### యువతకు టిజిఆర్టీసీ ఎండి సజ్జనార్ హితవు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** అరచేతిలో వైకుంఠం చూపించే ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వలలో పడొద్దని టీజీ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ యువతకు హితవు పలికారు. టక్కుటమార మాటలతో అమాయకులను ఆన్‌లైన్ బెట్టింగ్ కూపంలోని లాగుతున్న మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ ఎంతో మందిని జూదానికి వ్యసనపరులుగా మారుస్తున్న వాళ్లంతా సంఘ విద్రోహక శక్తులేననీ, మాయమాటల్లో పడకండి బంగారు జీవి తాలను నాశనం చేసుకోకండి అని పేర్కొన్నారు.

# హౌసింగ్, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్థాయీ సంఘం సమావేశంలో చామల, మాగుంట

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో సోమవారం జరిగిన హౌజింగ్, పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజయ్యారు. పార్లమెంట్‌కు చెందిన హౌజింగ్ పట్టణ స్థాయిసంఘం చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. దక్షిణభారత దేశంలో పట్టణాలలో మౌలిక వసతుల కల్పనకు కేంద్రంకు ఆయా రాష్ట్రాల నుంచి వస్తున్న ఆదాయానికి అనుగుణంగా నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పట్టణ వ్యవహారాల అధికారులు, హౌసింగ్ అధికారులు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# అంతర్రాష్ట్ర ఘరానా మోసగాడు అరెస్ట్

### తెలుగు రాష్ట్రాల్లో రెండు వందలకుపైగా కేసులు

### పంజగుట్ట ఎసిపి మోహన్‌కుమార్

**హైదరాబాద్ (పంజగుట్ట), నవంబరు 18, ప్రభాతవార్త:** అంతర్రాష్ట్ర ఘరానా మోసగాడిని అరెస్ట్ చేసినట్లు పంజగుట్ట ఎసిపి మోహన్‌కుమార్ వెల్లడించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఎసిపి తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతికి చెందిన బాలాజీనాయుడు అనే ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ జల్సాలు, ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడ్డాడు. మోసానికి పాల్పడిన నిందితుడు కొన్నేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో అరెస్టయి జైలుకెళ్లి వచ్చాడు. అలాగే హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లోనూ మోసాలకు పాల్పడ్డాడని అన్నారు. ఓఎల్‌ఎక్స్ ఫ్లాట్‌ఫాంను ఉపయోగించుకుని ప్రత్యేక తరహా మోసాలకు తెరలేపాడు. ఇలాంటి సంఘటనలు మధురానగర్, పంజగుట్ట పోలీసు స్టేషన్‌ల పరిధిలో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో పంజగుట్ట పోలీసులు వలపన్ని నిందితుడు ఇదే తరహా మోసానికి ఎర్రమంజిల్‌లో ప్రయత్నిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అరెస్ట్‌చేసి అతని వద్ద నుండి రెండు సెల్‌ఫోన్‌లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. నేషనల్ సైబర్ పోర్టల్‌లో ఇతనిపై 135 కేసులున్నాయని ఏసీపీ వివరించారు. నగరంలో తాము గుర్తించినవి 19 వరకు కేసులు ఉన్నాయన్నారు.

# రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ప్రభుత్వరంగ బ్యాంకుల వృద్ధిలో కీలకపాత్రధారులను విస్మరించటం దుర్మార్గం

### అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు



మహాధర్నాలో నినాదాలు చేస్తున్న అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు తదితరులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), నవంబరు 18, ప్రభాతవార్త:** రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్. రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైజేషన్స్ పిలుపు మేరకు తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేలాదిమంది రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులతో మహాధర్నా నిర్వహించారు. మహాధర్నాను యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు రిటైరీస్ ఆర్గనైజే షన్స్ జాతీయ అధ్యక్షుడు ఎస్.ఎం.దేశ్‌పాండే ప్రా రంభించగా బి.ఎస్. రాం బాబు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల వృద్ధిలో కీలక పాత్ర పోషించిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరించటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. పెన్షన్‌ను మూడు దశాబ్దాలుగా నవీ కరణ చేయకపోవటం దారుణ మన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తక్షణమే స్పందించి బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ నవీకరణ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారు చేసే పోరాటాలకు ఏఐబీఈఏ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్.ఎం. దేశ్‌పాండే మాట్లాడుతూ గత ముప్పై యేళ్లుగా పెన్షన్ నవీకరణ జరగకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఏ.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.ఎన్.రావు, ఆర్.లక్ష్మణ్‌రావు, ఎన్.ఎస్. ఎన్.రెడ్డి, ఏఐబిఆర్ఎఫ్ కార్యదర్శులు వారణాసి, వి.కృష్ణమూర్తి, టి.బి.ఆర్.ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వి.నారాయణరావు, నేతలు జే.జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

# విక్టోరియా కెజార్ హెల్విగ్‌కు విశ్వసుందరి కిరీటం

ప్రపంచ సుందరీమణులను వెనక్కి నెట్టి.. 125 మంది పోటీదారులను దాటి మిస్ యూనివర్స్ కిరీటాన్ని అందుకుంది విక్టోరియా కెజార్ హెల్విగ్. మెక్సికోలో జరిగిన పోటీల్లో తన దేశానికి తొలి అందాల కిరీటాన్ని తీసుకొచ్చింది 21 ఏళ్ల అమ్మాయి. "విశ్వసుందరి వేదిక సహానుభూతి (ఎంపతి)కి చిరునామాగా ఉండాలి. ప్రపంచం ఎదుర్కొంటోన్న సవాళ్లను మార్చడానికి ప్రయత్నించాలి. మనుషులు, జంతువులు... ఎవరికైనా గొంతుక లేని వారి స్వరాన్ని వినిపించ గలగాలి అని సమాధానమిచ్చి అటు న్యాయనిర్ణేతల మనసుని... ఇటు కిరీటాన్ని గెలుచుకుంది విక్టోరియా. ఈమెది మోడల్ డెన్, ప్రొఫెషనల్ , ఇంకా బ్యూటీ ఆంత్రప్రెన్యూర్ కూడా , 'హ్యూమన్ బార్బీ' అని ముద్దుగా పిలుచుకుంటారు. తెల్లని జుట్టుతో రూపురేఖలు అచ్చు బార్బీని పోలి ఉండటమే అందుకు కారణం. ఈ సెప్టెంబరులో మెక్సికోలో జరిగిన తుదిపోటీలోనూ గెలిచి తన దేశానికి తొలి 'మిస్ యూనివర్స్' కిరీటాన్ని 'మిస్ యూనివర్స్ డెన్మార్క్‌'గా నిలిచి 'మిస్ యూనివర్స్' పోటీలకు అర్హత సాధించింది. తెచ్చి పెట్టింది. ◻




# శభాష్ అనిపించుకున్న ఐపిఎస్..


సింధూశర్మ

కేవలం ఈ ఏడాదిలోనే 4547 కేసులు. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట. సెల్‌ఫోన్ రికవరీలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం. ఇవి కాదు, మరెన్నో కామారెడ్డిలో సాధ్యమయ్యేలా చేస్తున్నారు, సింధూశర్మ. శాంతిభద్రతల పరిరక్షణలో శభాష్ అనిపించుకుంటోన్న ఈ ఐపిఎస్ అధికార విజయ ప్రస్థానం తెలుసుకుందాం..

బాన్సు వాడని ఓ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించారు. కేసు నమోదు చేయకుండా కొందరు పెద్దమనుషులు విద్యార్థిని తల్లిదండ్రులకు పరిహారం ఇప్పించాలనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ ఉపాధ్యాయుడితోపాటు మధ్యవర్తిత్వంపై వచ్చినందు మందిపైనా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఓ వైద్యాధికారి మహిళా వైద్యుల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఆ నేరుగా ఎస్పీకి మహిళా ఫిర్యాదు చేస్తే... వారికి అండగా నిలవడమే కాదు, ప్రత్యేకంగా ఓ ఎస్ఐకి ఈ కేసు అప్పగించారు. అధికారిపై చర్యలు తీసుకునేలా చేశారు.

ఇలా ఒకటా రెండా ఎన్నో కేసులు కేవలం ఈ ఏడాదిలోనే 4547 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి రికార్డు నెలకొల్పారు సింధు. రోజూ టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, సిబ్బంది. అప్రమత్తం చేయడం... నెలవారీగా సమీక్షా సమావేశాల ద్వారా వారి పనితీరు అంచనా వేయడం వంటివెన్నో చేస్తున్నారు. దీంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నిర్దేశిత కోర్టుల్లో శిక్షలు ఖరారవుతున్నాయి. స్థానికంగా ప్రజలను బాధితులను గురిచేస్తున్న వడ్డీ వ్యాపారుల నుంచి అక్రమంగా తాకట్టు పెట్టుకున్న పట్టాపుస్తకాలు, ఆధార్ కార్డులు, నగలు వగైరా తిరిగి ఇప్పించారు. ఇక్కడి గిరిజనుల్లో కొందరు గంజాయి సాగు తెలిసిన... ఎక్సైజ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అడవుల, గిరిజన తండాల్లో తనిఖీలు జరిగాయి. గంజాయి సాగును నిర్మూలించారు. వరుస దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి వ్యాపార దుకాణాలు, ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ చేసి, వాటికి అనుసంధానం చేశారు. దీనితో నేరాల సంఖ్య తగ్గింది. చరవాణుల రికవరీలో జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలవడానికి సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికోసం జిల్లా ప్రత్యేక కథాగాన్ని ఏర్పాటు చేశారు. ఇవే కాదు... ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి స్కూలు పిల్లలను సొనర్లను చేశారు. వారితో జరుగుతోపాటు వారిలో చైతన్యం తెప్పించారు. అమ్మాయి తోటి తల్లుల పరిస్థితి అర్థం చేసుకొని మహిళా సిబ్బంది కోసం వెల్ఫేర్ సెంటర్లకు ఏర్పాటు చేశారు.

**కుటుంబ నేపథ్యం..** సింధూ శర్మది ఖమ్మం సత్యనారాయణపురం. తండ్రి ఉమామహేశ్వర శర్మ మల్కాజిగిరి డీసీపీగా పదవీ విరమణ చేశారు. గుంటూరు జిల్లా పల్లపాడు గ్రామానికి చెందిన తల్లి శాంత విశ్రాంత లెక్చరర్. భర్త శశాంక ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం తెలంగాణ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్స్ కమిషనర్. విద్యార్థినిగా ఉన్నప్పుడు అంతా ఇంజినీరింగ్, మెడిసిన్ అంటుంటే ఆమె మనసు మాత్రం లా వైపు మళ్లింది. దీనితో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసించారు. 2012లో సివిల్స్ రాసి ఐఆర్ఎస్ సాధించారు. 2014లో రెండోసారి ప్రయత్నించి 273వ ర్యాంకుతో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. దీనికోసం ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. సొంతంగానే సిద్ధమయ్యారు. ఏదైనా సాధించాలంటే ఆసక్తి మాత్రమే చాలదు... తగిన కార్యచరణ కావాలంటారామె. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్నాక స్వీయపరీక్షల ద్వారా తనని తాను అంచనా వేసుకునేవారు. తదనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకున్నారు. ఇప్పటికీ ఇదే ఉపయోగిస్తున్నా అంటారు సింధు. అందుకే సమీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. కేసులు నమోదు చేయడానికే పరిమితం కాకుండా తక్షణమే చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. ఉదాహరణకు ఉపాధ్యాయ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించిన కేసుని గంటల వ్యవధిలోనే పరిష్కరించారు. కాబట్టే ప్రజలూ ధైర్యంగా ఫిర్యాదుకు ముందుకొస్తున్నారు.ఇవే కాదు, ఎన్నో సార్లు సమయస్ఫూర్తితో స్పందించి ప్రజలు, ప్రశంసలూ అందుకున్నారు.◻

# కరివేప్యాక్!

కూరల్లో కరివేపాకు కనిపించ గానే.. పక్కన పడేస్తుంటారు. కానీ, నిపుణులు చెబుతు న్నారు. చేస్తాయని చర్మాన్ని మెరిసేలా చేయడంలోనూ సాయపడతాయి. కరివేపాకులో ఉండే ఔషధ గుణాలు.. చర్మానికి తేమను అంది స్తాయి కూడా! అనేక ఔషధ గుణాలున్న కరివేపాకు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్ పెడుతుంది. ఆయుర్వేదంలోనూ విరివిగా ఉపయోగపడుతుంది. అయితే.. అందాన్ని మెరుగుపరచడం లోనూ కరివేపాకు ముందుంటుంది. కరివేపాకు ఫేస్ ప్యాక్.. మచ్చలేని, కాంతిమంత మైన చర్మాన్ని అందిస్తుంది. కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు, యాంటీ మైక్రో బయల్ వంటి గుణాలు పుష్కలం. ఇవి చర్మ ఆరోగ్యా నికి ఎంతో మేలు



కొన్ని కరివేపాకు లను నీటిలో వేసి ఉడక బెట్టాలి. చల్లా రాక.. మిక్సీలో వేసి పేస్ట్‌లా గ్రైండ్ చేసు కోవాలి. ఈ పేస్ట్‌కు తేనె కలిపి.. ముఖం, మెడ, చేతులకు ప్యాక్‌లా రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. వారంలో రెండుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే.. ముఖం ప్రకాశవంతంగా తయారవుతుంది. కరివేపాకు పేస్ట్‌లో రెండుమూడు నిమ్మరసం చుక్కలు వేసి.. ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. ఆరిన తర్వాత ముఖాన్ని కడిగేసుకుంటే.. చర్మం కాంతిమంతంగా మారుతుంది. కరివేపాకు పేస్ట్‌కు, కొద్దిగా పాలు కలిపి ముఖానికి ప్యాక్ వేసుకున్నా.. మచ్చలు, ముడతలు తగ్గుతాయి. ◻

# పిల్లల్లో మలబద్ధకం తగ్గాలంటే..

పిల్లల్లో శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. ఎంతసేపూ కదలకుండా ఒకే చోట కూర్చోవడం, గంటల తరబడి గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల స్థూలకాయం వంటి సమస్యలే కాదు. మలబద్ధకం కూడా వచ్చే ప్రమాదం ఉందంటు న్నారు నిపుణులు. ప్రస్తుతం చాలామంది చిన్నారుల్లో తలెత్తే ఈ సమస్యకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలేంటో తెలుసుకుందాం.. పిల్లల్లో మలబద్ధకం సమస్య రావడానికి కొన్ని కారణాలుంటున్నాయి నిపుణులు

◆ శారీరక శ్రమ లేకపోవడం/ ఆటలాడకపోవడం/ పరగడు పునే తినిపించాలి. ◆.ఇంగువను పేస్ట్‌గా



ఎక్కువసేపు కదలకుండా ఒకే చోటు కూర్చోవడం.. ◆.నీళ్లు సరిగ్గా తాగకపోవడం, ద్రవ పదార్థాలు తీసుకోకపోవడం. ◆ జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం ◆ రాత్రిపూట ఆలస్యంగా తినడం. అర్ధరాత్రి వరకు మేల్కొనడం. ◆ నిద్రలేమి. 6.జీవక్రియల పనితీరు మందగించడం.

**ఈ చిట్కాలతో మేలు..** ◆.ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు పిల్లలతో తాగించాలి. రుచి కోసం టీస్పూన్ తేనె, నిమ్మరసం కూడా కలిపి అందించవచ్చు.

◆ రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడుపునే తినిపించాలి.

◆. రాత్రినీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను

తయారు చేసుకుని పిల్లల బొడ్డు చుట్టూ నప్పడంతో రాయాలి. దీనివల్ల వారిలో అజీర్తి సమస్యలేవైనా ఉంటే దూరమవుతాయి!

◆.పచ్చి ఆహార పదార్థాలను పిల్లలు జీర్ణం చేసుకోలేరు. కాబట్టి వారికి ఉడకబెట్టిన, వండిన ఆహార పదార్థాలను అందించాలి. ◆ పిల్లలకు అందించే ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, నూనెల మోతాదును బాగా తగ్గించాలి. ◆ .పిల్లలతో వివిధ రకాల వ్యాయామాలు చేయడంతో పాటు ఆటలాడేలా వారిని ప్రోత్స హించాలి. నడక, పరుగు, జాగింగ్.. వంటివి మంచివే ◆ .అయితే ఈ చిట్కాలు పాటిస్తున్న పిల్లల్లో మలబద్ధకం సమస్య తగ్గుముఖం పట్టకపోతే.. పిల్లల వైద్య నిపుణులను సంప్రదించి వారికి తగిన చికిత్స అందించడం మంచిది. ◻


# 'ఎగ్' అందానికీ, శిల్పాలకు ..

అందంగా, ఆకర్షణీయంగా కనిపించడానికి అమ్మాయిలు రకరకాల క్రీములు ఎన్నో వాడుతుంటారు. కానీ, మేనికి అందాన్ని తేవడంలో సహజ పదార్థాలకు మించినవి లేవనడం అతిశయోక్తి లేదు. అలాంటి వాటిలో కోడిగుడ్డు కూడా ఒకటి.చర్మం, శిరోజాల సంరక్షణకు భలేగా పనిచేస్తుంది. గుడ్డులోని తెల్లసొనలో కాస్తంత మొక్కజొన్నపిండి, చిటికెడు పంచదార కలిపి, మెత్తని పేస్టులా తయారుచేసి ముఖానికి రాసుకుంటే సరి. ముఖంపై పెదవి మీద ఉండే అవాంఛిత రోమాలు తొలగిపోతాయి. చర్మం బిగుతుగా తయారై, నల్లమచ్చలనీ తొలగిస్తుంది. దీన్లో ఉండే విటమిన్లు, మల్టీ విటమిన్లు చర్మానికి





తేమ నందించి మృదువుగా ఉండేలా చేస్తాయి. కళకు అనర్హం అన్నట్టుగా కోడిగుడ్డు పెంకులతో అనేక కళాఖండాలు తయారు చేస్తున్నారు. మొజాయిక్ ఆర్ట్‌లో రకరకాల జంతువులు, పక్షులు, మొక్కల్లాంటి అందమైన చిత్రాలు, అద్భుతమైన శిల్పాలుగానూ మారుస్తున్నారు. ఇక సూక్ష్మంగా, సున్నితంగా చేసే ఎగ్ కార్వింగ్లనూ సృజనాత్మకంగా తీర్చిదిద్దు తారు కళాకారు లు. ఏది ఏమైనా గుడ్డు అందానికి అందం ఇవ్వడంతో పాటు, ఆర్ట్ రూపంలో ఆకర్షణీయ రూపాల్లోకీ మారు తోంది. ◻




# పోషకాలను అందించే నీళ్లు..

ఉదయాన్నే ఓ గ్లాసు గోరు వెచ్చని నీళ్లు తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే, వట్టి నీళ్లు కాకుండా అందులో పండ్లు, మూలికలు, కూరగాయలు లాంటివి వేసిన ఇన్ఫ్యూజ్డ్ నీటిని తాగడం అలా కొంత మంది అమ్మాయిలకు అలవాటు. ఇవి ఆరోగ్యానికి మంచివే అయినా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటు న్నారు. నిపుణులు.

**మెరిపించే మునగ..** మెరిసే చర్మం కోరుకోని ఆడవాళ్లు ఎవరు? అందుకే, మునగాకుని నీళ్లలో వేసుకుని తాగుతుంటారు. ఇందులో ఉండే విటమిన్ ఎ, సి, ఈ, కాల్షియం, పొటాషియం లు

**జ్ఞాపకశక్తి పెంచే నెయ్యి..** గోరువెచ్చని నీళ్లలో ఓ టీస్పూన్ నెయ్యి వేసుకుని పరగడుపున తీసుకుంటే మెటబాలిజం మెరుగుపడు తుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. హార్మోన్ల క్రమం తప్పకుండా ఉంటాయి. పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తాయి. వయసు పైబడుతోన్న మహిళల్లో ఎముకల సాంద్రత తగ్గిపోతుంటుంది. కాబట్టి నెయ్యిని రోజూ తీసుకోవడం వల్ల ఎముకలు బల పడతాయి. గుండె ఆరోగ్యం, జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరుగుతాయి. అయితే, రోజుకి ఒకటి లేదా రెండు టీస్పూన్ల కంటే ఎక్కువగా తీసుకోవద్దు అంటున్నారు న్యూట్రిషనిస్టులు, నెయ్యిని అధికంగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. అది కూడా ఖాళీ కడుపుతో తీసుకునేట ప్పుడు శరీరం ఎలా ప్రతి స్పందించా గమ నించుకుని కొన సాగు తుంది.




చేసే మేలేంతో, మునగ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలోనూ, గర్భధారణ సమయంలో వచ్చే భావోద్వేగాలను అదుపులో ఉంచడంలోనూ దీని పాత్ర కీలకం. తల్లుల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. అందుకే, దీన్ని 'పోషకాల గని' అంటారు. అయితే, మునగ నీళ్ల వల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక మొత్తంలో తీసుకుంటే విరేచనాలు, కడుపునొప్పి, వికారం లాంటివి వస్తాయంటున్నారు నిపుణులు.

**బ్యాక్టీరియాను అరికట్టే ఉప్పు...** కొంతమంది గోరువెచ్చని నీటిలో కాస్తంత ఉప్పు వేసుకుని తాగుతారు. దీనివల్ల శరీరానికి ఎలక్ట్రోలైట్లు అందాయి నరాల పనితీరు మెరుగుపడుతుంది. ఆ నీటితో పుక్కిలిస్తే, నోట్లో ఉంటే చెడు వాతావరణం నశించి, నోటి ఆరోగ్యమూ బాగుంటుంది. అయితే, రోజుకి 5గ్రాముల (టీస్పూన్) కంటే అధికంగా ఉప్పు తినొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. మోతాదు ఎక్కువైతే వాంతులు, అధిక రక్తపోటు.. లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వీటన్నింటి వల్ల ప్రయోజనాలు, జాగ్రత్తలూ తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ◻

# అల్లం-వెల్లుల్లి పేస్ట్ పాడవకుండా!

మనం రోజూ చేసుకొనే కూరలు, మాంసాహార వంటకాల్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయనిదే వాటి తయారీ పూర్తి కాదు. వంటకాలకు రుచిని అందించడంలో దీని తర్వాత ఏదైనా అని చెప్పొచ్చు. అలాగని రోజూ దీన్ని తయారుచేసుకోవడం పెద్ద పని. అందుకే ఎక్కువ మొత్తంలో తయారుచేసుకొని నిల్వ చేసుకుంటారు చాలామంది. అయితే ఈ కోవిక ఇది పాడైపోకుండా ఎక్కువ రోజులు ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే అంటున్నారు. నిపుణులు.

● తేమ తగిలితే ఏ పదార్థమైనా త్వరగా పాడైపోతుంది. అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా అంతే! అందుకే దీని తయారీలో వాడే అల్లం ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని శుభ్రం చేసినా.. పొడిగా తుడిచాకే మిక్సీ పట్టుకోవాలి. ఎందుకంటే ఇది ఎక్కువ కాలం మన్నుతుంది.



● అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారుచేసుకున్నాక.. ఈ మిశ్రమానికి ఒకటిన్నర టేబుల్ స్పూన్ పొద్దుతిరుగుడు/పల్లీ/ఆలివ్ నూనె, టీస్పూన్ ఉప్పు కలిపి, గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకోవాలి. ఇవి సహజసిద్ధమైన ప్రిజర్వేటివ్ పనిచేసి.. అల్లం వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ కాలం నిల్వ ఉండేలా చేస్తుంది.

● అల్లంవెల్లుల్లి పేస్ట్ గాలి చొరబడని జిప్లాక్ బ్యాగ్లో వేసి రిఫ్రిజిరేటర్లో భద్రపరిచినా ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది. అయితే దీనికి ఎలాంటి రంధ్రాలు, లీకేజీలు చూసుకోవడం ముఖ్యం.

● .కొన్నిసార్లు అల్లం వెల్లుల్లి పేస్ట్ పైభాగంలో పసుపు లేదా ఆకుపచ్చ రంగులోకి మారడం గమనిస్తాం. ఇలా మారడం కూడా అది పాడవుతుందనడానికి ఓ సంకేతమే అంటున్నారు నిపుణులు. ఇలా జరగకుండా ఈ పేస్ట్‌లో టీస్పూన్ నిమ్మరసం వేసి.. గాలి చొరబడని డబ్బాలో వేసి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.

● క్లింగ్ ఫిల్మ్, పార్చ్‌మెంట్ పేపర్.. వీటికి బయటి వాతావరణంలోని తేమ, జిడ్డుదనాన్ని ఆపే లక్షణాలుంటాయి. అందుకే అల్లం వెల్లుల్లి పేస్ట్ గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకొని.. ఆ గ్లాస్ జార్ను క్లింగ్ ఫిల్మ్/పార్చ్‌మెంట్ పేపర్‌తో మూసేయాలి. ఇది ఈ పేస్ట్ ఎక్కువ కాలం తాజాగా ఉండేందుకు సహాయపడుతుంది. మార్కెట్లో మనం కొనే చాలాపార్లూ క్లింగ్ ఫిల్మ్/మెంట్ పేపర్‌తో సీల్ చేసి రావడం మనం చూస్తుంటాం. ఆయా పదార్థాలు ఎక్కువ కాలం తాజాగా ఉండడానికి ఇలా ప్యాక్ చేస్తుంటారు!

● అల్లం వెల్లుల్లి పేస్ట్ చిన్న చిన్న ముద్దల్లా చేసుకోవాలి. వీటిని ఫాయిల్ పేపర్/బస్మ్యూట్ ట్రేలో పెట్టి కొన్ని గంటల పాటు ఫ్రీజర్‌లో ఉంచాలి. దీనితో ఈ బాల్స్ గడ్డకట్టుకుపోతాయి. ఇప్పుడు వీటిని గాలి చొరబడని జిప్లాక్ బ్యాగ్లో వేసి.. ఫ్రిజ్లో పెట్టుకోవాలి. ఇలా ఫ్రీజ్ అయిన ఈ బాల్స్ రెం కనీసం మూడు నెలల పాటు నిల్వ ఉంటాయి! కావాలనుకున్నప్పుడు ఒక బాల్ తీసుకొని నేరుగా వంటకాల్లో వేసుకుంటే సరిపోతుంది.

● అల్లం వెల్లుల్లి పేస్ట్ భద్రపరచుకునేలా గాలి చొరబడని గ్లాస్ జార్లో నింపుతాం. ఇప్పుడు ఈ పేస్ట్ పైభాగంలో మునిగేలా వెనిగర్ పోయాలి. ఆ పై మూత గట్టిగా బిగించి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఇలా నిల్వ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ కొన్ని నెలల పాటు తాజాగా ఉంటుంది.

● నిల్వ చేయాలనుకున్న అల్లం వెల్లుల్లి పేస్ట్ బేకింగ్ షీట్లపై పరిచి.. 50 సెంటీగ్రేడ్ ఉండే ఉష్ణోగ్రత వద్ద కాసేపు అవెన్‌లో పెట్టాలి. దీనివల్ల అందులో ఉండే తేమ ఆవిరైపోతుంది. ఇప్పుడు దీన్ని గాలి చొరబడని సీసాలో వేసి పేస్ట్ పెట్టుకోవాలి. ఇలా డీహైడ్రేట్ చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ◻

# కార్తికంలో దానం

మనం ఏ పురాణాన్ని చదివినా మానవతా దృక్పథాలు కనబడతాయి. కార్తీక పురాణములో ఒక కథ ఉంది. కార్తీక మాసంలో ఏ దానాలు ముఖ్యమో, ఎవరికి దానాలు ఇవ్వాలో చెప్పమని జనకుడు వశిష్ఠమహర్షిని అడిగాడు.. అన్ని దానాలు మంచివేఅయినా దీపదానం అతిముఖ్యమని శివాలయమునగాని, విశేషంగా దీపదానం చేయటం, దీపాన్ని వెలిగించటం మంచిదని వశిష్ఠ మహర్షి చెప్పె. భక్తితో శివాలయమున కార్తికమాసమంతా దీపారాధన చేసి, ఆ రాజు భార్య గర్భవతి అయి ఒక కుమారుని కన్నది మనకు కార్తీక పురాణములో కనబడే కథ.

అన్ని దానాలు మంచివే. శివాలయం, వైష్ణవాలయం రెండు పుణ్య స్థలాలే. భేదం లేదు. యజ్ఞయాగాదులు చేసే సంతానం కలుగలేదు.సంతానం కొరకు తపిస్తే, సరైన మార్గదర్శి వచ్చాడు. ఏవిషయం లోనైనా తపన (తపస్సు) ముఖ్యం, అది ఉంటేనే ఉద్దేశం నెరవేరుతుంది..దానము చేస్తే శివుడు ప్రతి స్పందిస్తాడు. కోరిన వరాన్ని ఇస్తాడు. చేసే ఆ దానం నిర్లక్ష్యంతో చేయరాదు, భక్తి శ్రద్ధలతో చేయాలి విద్యుచ్ఛక్తి లేని ఆ రోజుల్లో ఊరికి కేంద్రమైన ఆలయం ప్రతి సాయంత్రం దీప కాంతులను దశ దిశల వ్యాపింప చేయాలన్న సద్భావంతో ఆలయంలో దీపాలను వెలిగించాలి అని చెప్పి ఉంటారని అర్థమవుతుంది. అంతేకాదు, ఇంట్లో దీపం కూడా వెలిగించుకోలేని పేదరికంలో ప్రమగ్నుత్తున్న వారికి ఉపకారం చేసే దృష్టితో దీప దానం చేయండి, ఇతర దానాలు చేయండి, మీకు మంచి కలుగుతుంది అని ధనవంతులకు వాతావ చెప్పినట్టు తెలుస్తుంది మనం నీతిని గ్రహించి, నేటి పరిస్థితుల్లో ఎవరికి ఏది అవసరమో దాన్ని దానం చేయాలి ఋషుల ఆశయం నెరవేరుతుంది ◻

ఉదాహరణకు ఒక కథ చెబుతాడు. పూర్వము పాంచాల దేశమును పాలిస్తున్న రాజు సంతానములేక ఎన్నెన్నో యజ్ఞ యాగాదులను చేశారు. అయినా సంతానం కలుగలేదు. ఆయన విసుగు చెంది గోదావరి తీరాన తపస్సుకు కూర్చున్నాడు. పిప్పలాదుడను మునిపుంగవుడొచ్చి ఎందుకు తపస్సు చేస్తున్నావని అడిగాడు. సంతానము కొరకు అని రాజు చెప్పాడు. ఆ ముని రాజుతో, "ఓయీ! కార్తిక మాసమున శివ సన్నిధిని శివదేవుని ప్రతికొరకు దీపదానము చేస్తే నీ కోరిక తీరుతుంది. అని చెప్పాడు.అత్యంత



ఆధ్యాత్మికం

- రాచమడుగు శ్రీనివాసులు

# సీతాఫలంతో ఎన్నో లాభాలు..

ఏ రుతువులో లభించే పండ్లను ఆయా రుతువుల్లో తప్పకుండా తినాలన్న విషయం తెలిసిందే వివిధ కాలాల వల్ల చాలామంది ఈ సూత్రాన్ని అంతగా పాటించరు. అక్టోబరు, కార్తీక మాసాల్లో సమృద్ధిగా లభించే సీతాఫలం, ఆకుపచ్చగా, తియ్యగా ఉండే ఈ అమృత ఫలం శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది. సీతాఫలంలో క్యాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండేందుకు దోహదపడతాయి. ఇందులో విటమిన్ బీ6 కూడా ఎక్కువగా ఉంటుంది.



మధుమేహం, ఉన్నవాళ్లు కూడా సీతాఫలాన్ని మోతాదులో తినొచ్చు. దానివల్ల ఎక్కువగా ఉండే పదార్థ మధుమేహం వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. సీతాఫలం ఎంతో ఆరోగ్యనిస్తుంది. వాతాన్ని నివారిస్తుంది. కండ్లు, గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని అరికడుతుంది. అల్సర్లు, ఎసిడిటీని నివారిస్తుంది. చర్మానికి నునుపుదనాన్ని ఇస్తుంది. మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. ఊబకాయం, క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది.పండ్లను భోజనం తర్వాత కానీ, భోజనంతోపాటు కానీ తినకూడదని పోషకాహార నిపుణుల సూచన. ఉదయం 11, సాయంత్రం 4 గంటల సమయంలో తినాలట, ఒకసారి ఒక రకం పండును తింటే మంచి రసం తీయడం కంటే పండు తింటేనే ఎక్కువ ప్రయోజనం. సీతాఫలాన్ని పండుగానే కాకుండా బాసుంది ఫ్లోర్, ఐస్‌క్రీం, హల్వా, కేకుల్లో కూడా వాడుకోవచ్చు. ◻



# లోపించిన వ్యూహం

## మిడిలార్డర్, పేస్ బౌలింగ్‌లో ఫెయిల్యూర్

### భారత్ జట్టును వెంటాడుతున్న సమస్యలు

**ఢిల్లీ:** భారత్ జట్టులో సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా వ్యూహాత్మంగా వ్యవహరించాల్సి న సమయంలో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవడంలో వెనుకబడిపోతోంది. ఫలితంగా తరచూఅపజయాలను ఎదుర్కొంటోంది. టీమిండియా దక్షిణాఫ్రికాతో 3-1తో టీ20 సిరీస్ గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ జట్టులో ఎక్కువ మంది యువఆటగాళ్లు ఉన్నారు. అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు భారతన వీరిని ఉపయోగించుకుంది. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఇందులో అద్భుత ప్రదర్శన చేసింది. అయితే సిరీస్ గెలిచిన తర్వాతకూడా కొన్ని సమస్యలు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మిడిలార్డర్ తో పాటు, పేస్ బౌలింగ్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. మిడిలార్డర్ విషయంలో భారత్ జట్టు మరింత రాణించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాలో భారత్ గెలిచిన మూడు మ్యాచ్‌ల్లోనూ టాప్ ఆర్డర్ ప్రదర్శనే నిర్ణయాత్మకమైంది. తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ చేయగా, మూడో మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీతో హీరోగా నిలిచాడు. నాలుగో మ్యాచ్‌లో సంజు, తిలక్ ఇద్దరూ సెంచరీతో రాణించారు. బ్యాటింగ్‌తో భారత్ విజయాల్లో టాప్ ఆర్డర్ ఆటగాళ్లు నిర్ణయాత్మకంగా నిలిచారు. అయితే భారతన మిడిలార్డర్ ప్రదర్శన నిరాశపరిచింది. బ్యాటింగ్‌లో రింకూ సింగ్, హార్థిక్ పాండ్యా ఆశించిన మేర రానించలేకపోతున్నారు. ఈ స్థితిలో మిడిలార్డర్ ఆట తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా సిరీస్ గెలిచినప్పుడు బౌలింగ్‌లో ప్రధానంగా స్పిన్నర్ల బలం ఉంది. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. పేస్ లైన్‌లో అర్షదీప్ సింగ్ ఉన్నా కానీ భారత్ జట్టుకు తొలిసారి ఎంపికయిన విజయకుమార్, వైశాఖ్, యశ్‌దయాళ్‌లకు ఆడే అవాకాశం దక్కలేదు. ఖరత్ తదుపరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తో జరగనుంది. ఇందులో భారత్ సీనియర్ ఆటగాళ్లు తిరిగి రానున్నారు. అప్పుడు భారత్ యువ పేసర్లను దూరం పెట్టాల్సి ఉంటుంది. ఇక మిడిలార్డర్‌లో రింకూ సింగ్‌పై టీమిండియా నమ్మకంతో ఉంది. కానీ దక్షిణాఫ్రికాలో మాత్రం మెరవలేకపోయాడు. తిలక్ వర్మ రెండు సెంచరీల ఫామ్‌తో భారత్ రింకూను ఈ ఆటగాడితో భర్తీ చేయవచ్చు. రింకూ సింగ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌తో పాటు, స్పిన్నర్లుగా ఉపయోగపడుతున్నారు. అయితే ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, భారత్ తిలక్ వర్మకు మద్దతు నిచ్చి రింకూ సింగ్‌ను జట్టును తొలగించే అవకాశం ఉంది.

## సిఎం ట్రోఫీ ఇండియా ఛాంపియన్‌గా శివాని, రోహన్



**ఢిల్లీ:** సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా రుత్విక, రోహన్ ద్వయం నిలిచింది. ఈ టోర్నమెంట్ డబుల్‌న విభాగంలో తెలంగాణ అమ్మాయా గద్దె రుత్విక శివాని, రోహన్ కపూర్ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో శివాని-రోహన్ జంట అదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో 21-16,, 19-21, 21-12తో టాప్ సీడ్ అమృత ప్రముదేశ్-అశిత్ సూర్య ద్వయంపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీ దక్కడం విశేషం. మహిళల సింగిల్స్ టైటిల్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ కైవసం చేసుకుంది. గత వారం హైదరాబాద్ వేదికగా జరిగిన ఎన్ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలోనూ ఈ ఐదు విభాగాలోలన భారత్ ఆటగాళ్లకు విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు లభించాయి. తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గా నిలిచిన శివాని, రోహన్ జంట, ఇప్పుడు సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్ టైటిల్‌ను దక్కించుకోవడం గమనార్హం.



# జపాన్‌పై 3-0తో జయభేరి

## ఎదురు లేని భారత్ హాకీ అమ్మాయిల టీమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ లీగ్‌లో ఎదురు లేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. బీహార్‌లో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3-0తో జపాన్‌పై ఘన విజయం సాదించింది. భారత్‌తరఫున నవనీత్‌కౌర్ 37వ నిముషం, దీపిక కుమారి 47వ నిముషం, 48వ నిముషంలో గోల్స్ నమోదు చేశారు. ఈ పోరులో తొలి క్వార్టర్ నుంచే భారత్ స్ట్రయికర్లు తమ దాడులకు పదును పెట్టడంతో 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించాయి. 8వ నిముషంలో దీపిక తొలి ప్రయత్నాన్ని ప్రత్యర్థి గోల్‌కీపర్ యూ కుడో చాకచక్యంగా అడ్డుకుంది. మిడ్‌ఫీల్డర్లు కెవేటన్ సలీమా టెటీ, నేహా, షర్మలా దేవి రెండో క్వార్టర్‌లో చక్కని సమన్వయంతో ఫార్వర్డ్ లైన్‌కు గోల్స్ అవకాశాలు సృష్టించారు.. కానీ జపాన్ రక్షణ పంక్తి అడ్డుకోగలిగింది. దీంతో దీపికి రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో భారత్ ఖాతా తెరచింది. వైస్‌కెప్టెన్ నవ్‌నీత్ కౌర్ రివర్స్ షాట్ కొట్టి ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆఖరి క్వార్టర్ మొదలవగానే దీపికి చెలరేగింది. ప్రత్యర్థి రక్షణ శ్రేణిని ఛేదించుకుని గోల్ పోస్టు లక్ష్యంగా దాడులు చేసింది. ఈ క్రమంలో వరుస పెనాల్టీ కార్నర్లను దీపిక గోల్స్‌గా మలిచి భారత్‌ను గెలిచే స్థితిలో నిలిపింది. చివరి వరకూ ఇదే ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్ ప్రత్యర్థికి మాత్రం ఒక్క గోల్ కొట్టకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో దీపిక దూకుడుకు ప్రత్యర్థి డిఫెండర్లు చేతులెత్తేస్తున్నారు. ఈ టోర్నీలోనే ఆమెది అసాధారణ ప్రదర్శనగా నిలిచింది. నాకౌట్‌కు ముందే దీపిక 10 గోల్స్ సాధించగా, అందులో 4 ఫీల్డ్ గోల్స్, 5 పెనాల్టీ కార్నర్ గోల్స్ ఉన్నాయ. మరొకటి పెనాల్టీ స్ట్రోక్‌తో చేసింది. ఇక ఆడిన మూడు గెలిచిన భారత్ 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలువగా, పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, రజత పతక విజేత చైనా 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# పాక్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవిచూపింది. టీ20లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో 3-0తో ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ అజుమ్ 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, హసీబుల్లా ఖాన్ 24 పరుగులు, షాహిన్ అఫ్రిది 16 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. ఆరోన్ హార్డీ 3 వికెట్లతో పాకిస్థాన్ నడ్డి విరచగా, ఆడమ్ జంపా 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్ 2 వికెట్లు, జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఇల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 3 వికెట్లు కోల్పోయి కేవలం 11.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. మార్కస్ స్టోయినిస్ 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 61 పరుగులు చేసి పాక్ బౌలర్లను చీల్చిచెండాడు. జోష్ ఇంగ్లీస్ 24 బంతుల్లో 27 పరుగులు, జేక్ ఫ్రెజర్ 11 బంతుల్లో 18 పరుగులు, టీమ్ డేవిడ్ 3 బంతుల్లో 7 పరుగులు, మాథ్యూ షార్ట్ 4 బంతుల్లో 2 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, జహాన్‌దాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచ్‌ల్లో కూడా గెలుపొంది సిరీస్‌ను దక్కించుకోగా, సోమవారం నాటి నామినల్ మ్యాచ్‌లో సైతం పాకిస్థాన్‌ను చిత్తు చిత్తు చేసి పూర్తి ఆధిక్యాన్ని సంపాదించింది.





## రెండో వన్డేలో శ్రీలంక విక్టరీ

### 3 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి





**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆధిత్య శ్రీలంక సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 45.1 ఓవర్లలో 209 పరుగులకే ఆలౌట్ అయింది. మార్క్ చాప్‌మన్ 81 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 76 పరుగులు, మిచెల్ హే 62 బంతుల్లో 4 ఫోర్లుతో 49 పరుగులు చేసి రాణించారు. లంకక బౌలర్లలో వాండర్సే, తీక్షణ చెరో 3 వికెట్లు తీయగా, అసిత ఫెర్నాండో 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 210 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు లంకేయులు తీవ్రంగా శ్రమించారు. చివరకు 46 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండీస్ 102 బంతుల్లో 6 ఫోర్లు చేసి 74 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేయగా, మిగిలిన వారిలో ఓపెనర్ నిసాంక 28 రుగులు, అవిష్క ఫెర్నాండో 5 పరుగులు, అలసంక 13 పరుగులు, సమరవిక్రమ 8 పరుగులు, కమిందు 0 పరుగులతో విఫమవడంతో లంక 163 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. 83 బంతుల్లో 47 పరుగులు చేయాల్సి ఉండగా, కుశాల్, మహీశ్ తీక్షణ 44 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27 పరుగులు చేయగా, అభేద్యమైన 8వ వికెట్‌కు అవసరమైన 47 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. బ్రాస్‌వెల్ 4 వికెట్లు, సాంట్నర్, ఫిలిప్స్, స్మిత్ తలా ఒక వికెట్ తీశారు. ఈ నెల 19వ తేదీన ఇదే వేదికపై ఆఖరి వన్డే జరగనుంది. కాగా 2012 తర్వాత న్యూజిలాండ్‌పై శ్రీలంక వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.

# ఇంకెంతకాలం ఈక్విటీ నష్టాలు?

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీనష్టాలను చూస్తున్నాయి. గడచిన వారం రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకులకు లోనయ్యాయి.ఈ క్రమంలో వరుస నష్టాలు దేశీయస్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్లను కుదేలు చేశాయి. ఇప్పుడు చాలా మందిలో ఉన్న అనుమానాలు ఏంటంటే ఇంకెన్నాళ్లు ఈ పతనం కొనసాగుతుంది అనేదే. ఈ యేడాది ప్రారంభం నుంచి సెప్టెంబర్ వరకు మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 20శాతం వరకు భారీ ర్యాలీని చూశాయి. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడుదడుకులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్లు ఇటీవలి కాలంలో 10 శాతం మేర కరెక్షన్ చూశాయి. వాస్తవానికి రెండవ త్రైమాసికంలో కార్పొరేట్‌కంపెనీల ఫలితాలు మార్కెట్లను ఇంప్రెస్ చేయలేకపోయాయి. ఇదే క్రమంలో భారతదేశం నుంచి పక్కనే ఉన్న చైనా మార్కెట్లకు విదేశీసంస్థాగత ఇన్వెస్టర్లు తమ డబ్బును తరలించటంతో మార్కెట్లుపతనాన్ని చూస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ట్రంప్ విక్టరీతో డాలర్ సైతం భారీగా బలపడటం మార్కెట్లలో సెంటిమెంట్లను పూర్తిగామార్చేశాయి. గతనెల చివర్లో అంటే సెప్టెంబర్ 29న బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ తన గరిష్ఠస్థాయి నుంచి ఇప్పటివరకు దాదాపు 10 శాతం అంటే 8,553.44 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో మరో సూచి నిఫ్టీ సైతం 10శాతానికిపైగా కరెక్షన్ చూసింది. ఈ క్రమంలో కొందరు మార్కెట్‌నిపుణులు మాత్రం ఓవర్ వాల్యుయే షన్లే దీనికి కారణంగా చెబుతున్నారు. 2024లో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ల నుంచి 2,413 మిలియన్ డాలర్లను వెనక్కితీసుకోగా, తైవాన్‌మార్కెట్ల నుంచి 14,122 మిలియన్ డాలర్లు, థాయ్‌లాండ్ మార్కెట్లనుంచి 3,606 మిలియన్ డాలర్లు వెనక్కి తీసుకున్నారు. అయితే కొరియన్ మార్కెట్లో 5,965 మిలియన్ డాలర్లు, ఇండోనేషియాలో 2,025 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. ప్రస్తుతం విదేశీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల మొత్తం పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో ఏకంగా 12యేళ్ల కనిష్ఠానికి దిగజారాయి. రానున్న కొద్ది రోజుల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెలలో మొదటి 15 రోజుల కాలంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏకంగా రూ.22,420 కోట్ల మేర అమ్మకాలు చేపట్టారు. అదే గత నెలలో వీరి అమ్మకాలు రూ.94,017 కోట్లుగా ఉన్నాయి.



# హోండా కార్లపై డిస్కౌంట్ జాతర

**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం హోండాకార్స్ అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి కార్లపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.1.26 లక్షల వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఎస్ ట్రిమ్ రూ.96,000 తగ్గింపుతో లభిస్తుండగా, అమేజ్ రూ. 86,000 తగ్గింపును అందిస్తున్నారు. హోండా సిటీకు సంబంధించిన జెడ్ఎక్స్ ట్రిమ్ రూ.1.07లక్షల తగ్గింపుతో లభిస్తుంది. అయితే ప్రీమియం సెడాన్ యొక్క ఇతర ట్రిమ్‌లు రూ.92,000 వరకు ప్రయోజనాలను అందిస్తాయి. సిటీ ఈ హెచ్‌ఈవీ కూడా రూ.65,000 వరకు ఇయర్ ఎండ్ తగ్గింపుతో అందుబాటులో ఉంది. భారత దేశంలో హోండాకు సంబంధించిన ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తి అయిన ఎలివేట్ ఎస్‌యూవీ జెడ్ఎక్స్ ట్రిమ్‌పై రూ.86,000 తగ్గింపును అందిస్తుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీకు సంబంధించిన ఎస్‌వీ, వీ, జెడ్ ట్రిమ్స్‌పై రూ.76,000 వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ భారతదేశంలో రూ.7.19 లక్షల నుంచి రూ.9.95 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హోండా సిటీ రూ.11.82 లక్షల నుండి రూ.16.35 లక్షల (ఎక్స్ షోరూమ్), సిటీ ఈహెచ్‌వీ రూ.19 లక్షల నుండి రూ. 20.55లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులోఉన్నాయి. హోండా ఎలివేట్ ధరలు రూ.11.69 లక్షల నుంచి ప్రారంభమై రూ.16.43 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉన్నాయి. హోండా అమేజ్‌ను భారతదేశంలో పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. బ్రాండ్ ఇటీవలే సబ్ కాంపాక్ట్ సెడాన్‌కు సంబంధించిన కొత్తవెర్షన్ డిజైన్‌స్కెచ్‌లను షేర్ చేసింది. కొత్త అకార్డ్, సివిక్, సిటీవంటి బిగ్ సెడాన్ల హోండా లైనప్‌లను కొత్తఅమేజ్ డిజైన్ తలపించేలా ఉంది. 2024 అమేజ్ ఇంటీరియర్ కూడా సవరించేఅవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కొత్త లేఅవుట్ ఉంటుంది. హోండాఅమేజ్ లేటెస్‌వెర్షన్ కొన్ని నెలల్లోనే భారత దేశంలో లాంచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



# చైనాలో 5.9% తగ్గిన ఇళ్ల ధరలు



**చైనా, నవంబరు 18:** చైనాలో కొత్త ఇళ్ల ధరలు భారీగా తగ్గుతున్నాయి. గతేడాది అక్టోబరు నెలతో పోలిస్తే ఈ సారి గృహాల ధరలు 5.9 శాతం పడిపోయాయి. అంతకుముందు సెప్టెంబరులో ఇది 5.8 శాతం పడిపోయింది. వరుసగా గత 16 నెలల నుంచి కొత్త ఇళ్లధరలు తగ్గుతుండడం విశేషం. 2015 అక్టోబరు నెలతో పోలిస్తే యేడాది ప్రాతిపదికన గత తొమ్మిదేళ్లుగా వీటి ధరలు భారీగా తగ్గిపోతున్నాయి. అయితే చైనా ప్రభుత్వం వీటి ధరలను స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఒక నివేదిక ప్రకారం, చైనాలోని ప్రధాన నగరాలతోపాటు టైర్2, టైర్3 పట్టణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా తగ్గిపోయింది. దాంతో కొత్త ఇళ్ల ధరలు క్షీణిస్తున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో ఇది మారనుంది. రానున్న రోజుల్లో గృహాల ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని 75.9శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇటీవల చేసిన సర్వేలో 70 నగరాల్లో కేవలం మూడింటిలో మాత్రమే అక్టోబరు నెలలో గృహాల ధరలు పెరిగాయి. చైనాలోనే అతిపెద్ద కంపెనీగా పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థ ఎవర్‌గ్రాండ్ గ్రూప్ 2021లో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దాని ప్రభావం చైనాపై బలంగానే ఉంది. ఆ సంక్షోభం తర్వాత చైనా ప్రాపర్టీ సెక్టార్‌కు మద్దతుగా కొన్ని విధానాలు ప్రవేశపెట్టింది. ఈ విధానాల ప్రభావం త్వరలోచూడబోతున్నామని ప్రభుత్వం తెలిపింది. రానున్నరోజుల్లో ప్రాపర్టీ మార్కెట్ స్థిరీకరించబడుతుందని ధీమావ్యక్తం చేసింది.


# ఓపెన్‌ఎఐతో పోటీకి సరికొత్త ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా.. చైనాతో పోటీ పడేందుకు కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ఓపెన్‌ఎఐ పిలుపునిచ్చింది. దీనికోసం యూఎస్ దాని మిత్రదేశాలు కలిసి పనిచేయాలని కోరింది. వాషింగ్టన్‌లో జరిగిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన ఓపెన్ ఎఐ కొత్త పాలసీ బ్లూప్రింట్‌లో ఈప్రతిపాదన. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్‌లో అమెరికా తన అధిక్యాన్ని ఎలా కొనసాగించాలో ఓపెన్‌ఎఐ వివరించింది. ఇదే జరిగితే ఎస్ మిత్ర దేశాలు లేదా యూదులు గ్లోబల్ నెట్ వర్క్ కూడా పెరుగు తుంది. చైనానుంచి మనదేశాన్ని, మిత్ర దేశాలను రక్షించుకోవడానికి ఎఐ అవశ్యకతను కూడా ఓపెన్‌ఎఐ ఫ్లోర్. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి ఎఐఒ అద్భుతమైన అవకాశం అని, ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఎఐను అందించడం, ఇంకా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడం కూడా ఎఐ ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. ఎఐను అభివృద్ధి చేయడానికి అవసరమైన చిప్పవర్, డేటా సెంటర్ల సరఫరాను విస్తరించేందుకు ఓపెన్‌ఏఐఐ గతంలో కూడా ప్రయత్నించింది.దీనికోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సామ్ ఆల్ట్మన్ యూఎస్ అధికారులతో సమావేశమైప్రణాళికను రూపొందించారు. ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎఐను అభివృద్ధి చేయడానికి సుముఖతచూపిస్తున్నారు.




# ఐపిఒకు సిఐఇఎల్ హెచ్‌ఆర్


**ముంబై, నవంబరు 18:** సిఐఇఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ కంపెనీ ఐపీవోకు వస్తోంది. వాస్తవానికి ఇదొక హ్యూమన్ రిసోర్సెస్ కంపెనీ. ఈ ఇండస్ట్రీ నుంచి వస్తున్న రెండవ ఐపీవో కావటం దీని ప్రత్యేకత. దీనికి ముందు తొలుత హెచ్‌ఆర్ సొల్యూషన్ సంస్థ టీమ్‌లీజ్ సర్వీసెస్ మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా మార్కెట్ల నుంచి రూ.450 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీమ్ లీజ్ కంపెనీ కేవలం రిక్రూట్మెంట్ సేవలను మాత్రమే అందిస్తుంది. అందుబాటులో ఉన్న ఐపీవో ఫైలింగ్స్ సమాచారం ప్రకారం కంపెనీ మొత్తం రూ.450 కోట్లను సమీకరించాలని చూస్తుండగా, ఇందులో దాదాపు రూ.350 కోట్లకు ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని తెలుస్తోంది. మిగిలిన భాగం ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐపీవోకి ముందు కంపెనీ తొలిసారిగా తన వార్షిక ఆదాయం రూ.1000కోట్ల మార్కును దాటడం గమనార్హం. అలాగే దాదాపు నెల కిందట కంపెనీ ముంబైకి చెందిన థామస్ ఎసెస్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కొనుగోలు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 3సంస్థలను కొనుగోలుచేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. పాండియరాజన్ కరుప్పసామి, హేమలత రాజన్, ఆదిత్య నారాయణ్ మిశ్రా, సంతోష్ కుమార్ నాయర్, దొరైస్వామి రాజీవ్ కృష్ణన్ కంపెనీ ప్రమోటర్లుగా ఉన్నారు. వాస్తవానికి 2015లో స్థాపించబడిన సిఐఇఎల్ కంపెనీ చెన్నై కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. కేవలం 9 ఏళ్ల కాలంలోనే కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి తన ఐపీవోను ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశ వ్యాప్తంగా 43 నగరాల్లో 92 కార్యాలయాలు ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వివిధ రంగాల్లోని 3,958 కంపెనీలకు సేవలను అందించింది. కంపెనీ ఆదాయంలో 52 శాతం ప్రస్తుతం టాప్20 మంది కస్టమర్ల నుంచి పొందుతోంది. కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1.12 కోట్లు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.4.14 కోట్ల రుణ చెల్లింపులను కలిగి ఉంది. తన అనుబంధ సంస్థల్లో మిగిలిన వాటాను కొనుగోలు చేయడానికి కంపెనీ 2527 ఆర్థిక సంవత్సరంలో మరో రూ.22 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇక్రా పేర్కొంది.




# వాణిజ్యం

## ఎన్‌పిఎస్ స్కీమ్ కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 18:** కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగమైన వారందరికీ అలర్ట్. ఎన్‌పీఎస్ పథకానికి సంబంధించి కేంద్రం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (ఎన్‌పీఎస్ అమలు)రూల్స్ 2021 పరిధిలోని రూల్ 10 కచ్చితంగా పాటించాలని సెంట్రల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ విభాగం. ఈ ఆదేశాల ప్రకారం నేషనల్ పెన్షన్ సిస్టమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా పాత పెన్షన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందాలంటే సూచించిన పనులను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఉద్యోగి రెండు ఫామ్స్ సబ్మిట్‌చేయాల్సి ఉంటుందని డీఓపీపీడబ్ల్యూ స్పష్టం చేసింది. వాటి గురించి తెలుసుకుందాం. ఈ మేరకు అక్టోబర్ 25, 2024 రోజునే ఆఫీస్ మెమోరండం జారీ చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021లోని రూల్10 ప్రకారం, ఎన్‌పీఎస్ పథకంలోకి వచ్చే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరే సమయంలోనే తమకు పెన్షన్ ఏ విధంగా రావాలనేదానిపై ఆప్షన్ ఎంచుకోవాలి. ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ ఎక్స్‌ట్రార్డినరీ పెన్షన్ రూల్స్‌కింద పెన్షన్ అందుకునేందుకు ఫామ్1 సబ్మిట్ చేయాలి. విధుల్లో చేరేసమయంలోనే ఫామ్1 సబ్మిట్ చేయడం ద్వారా సర్వీసులో ఉండగ మరణించినా, రిటైర్మెంట్ సమయంలో రావాల్సినబెనిఫిట్స్, పెన్షన్ వస్తుందనిపేర్కొంది. మరోవైపు, కొత్తగా ఉద్యోగంలో చేరిన వారైనా లేదా ఇప్పటికే చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారైనా నేషనల్‌పెన్షన్‌సిస్టమ్‌లో ఉన్నట్లయితే వారు సైతం ఫామ్ 1 సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ విధుల్లో చేసేటప్పుడు పెన్షన్ బెనిఫిట్స్ ఆప్షన్ ఎంచుకునేందుకు ఈ ఫామ్ 1 అవకాశం కల్పిస్తుంది.ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలు సైతం వేరే ఫామ్‌ద్వారా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అందుకు వారు ఫామ్2ను ఎంచుకోవాలి. ఫామ్1తో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో ఫామ్ 2 హెడ్ ఆఫీసులో అందించాల్సి ఉంటుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.